

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 244 పేజీలు: 10+4 వెల: 6.50



ఒకదేశం, ఒకే ఎన్నికకు కేంద్రం కసరత్తు 5

ముందు హైడ్రా ఆఫీసు కూల్చండి: కెటిఆర్ 6


## కర్ణాటక సిఎం సిద్దరామయ్యపై ఇడి కేసు



**మనీలాండరింగ్ అభియోగాలతో ఇసిఐఆర్ దాఖలు** 5

## మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే

**భారతీయ చలన చిత్రరంగంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక**

**కెరీర్ ప్రారంభంలో 1976లోనే జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం..**

బాలీవుడ్‌లో 'బెంగాల్ టైగర్'గా గుర్తింపు

ఏడు పదుల వయసులోనూ నటుడిగా అలరిస్తున్న మిథున్

**ముంబయి, సెప్టెంబర్ 30:** సినీరంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డు ఈ యేడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. దాదా సాహెబ్ ఫాల్కే >>2



# ఉద్యోగాల భర్తీ ఇక నిరంతర ప్రక్రియ



సోమవారం సచివాలయంలో డిఎస్సీ-2024 ఫలితాలను విడుదల చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ, పొంగులేటి తదితరులు

### 10 నెలల్లో భారీగా నియామకాలు: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్30:** నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఉద్యోగాల మేళా కొనసాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రభుత్వం ప్రక్షాళన చేసిందని పేర్కొన్నారు. అప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షల ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నీ తొలగించి. ఫలితాల విడుదల చేయటంతో పాటు ఎంపికైన >>2

**పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**

**టీచర్ అంటే ఉద్యోగం కాదు భావోద్వేగం**

### డిఎస్సీ -2024 ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్

**9న ఎల్బీస్టేడియంలో నియామక పత్రాలు అందజేత**

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ-2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సోమవారం విడుదల చేశారు. 1:3 నిష్పత్తి ప్రకారం సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత ఎంపికైన అభ్యర్థులకి ఈ నెల 9న ఎల్‌బీ స్టేడియంలో నియామక పత్రాలను అందజేయనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఉద్యోగం కాదని.. భావోద్వేగమన్నారు. నిరుద్యోగమనేది తెలంగాణ ఉద్యమంలో కీలకంగాఉందని, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమం సాగిందన్నారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం గత పదేళ్లల్లో >>7



# తహశీల్దార్ చెప్తే హైకోర్టు, చార్మినార్ కూల్చేస్తారా?

### హైడ్రా చర్యలపై హైకోర్టు సీరియస్

నిబంధనలు పాటించకుంటే 99 జీవోపై స్టే ఇస్తాం

**వర్చువల్‌గా రంగనాథ్.. నేరుగా అమీన్‌పూర్ తహశీల్దార్ హాజరు**

పొలిటికల్ బాస్‌ల సంతృప్తి కోసం పనిచేయకండి

శని, ఆదివారాల్లోనే ఎందుకు కూల్చేస్తున్నారు?

**విచారణ 15కు వాయిదా, కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా చర్యలు ఇదేవిధంగా ఉంటే స్టే ఇవ్వాల్సి వస్తుందని ఘాటుగా హెచ్చరించింది. సెలువురోజుల్లో కూల్చివేతలు ఏంటంటూ నిలదీసింది. పొలిటికల్ బాస్‌ల మెప్పు కోసం యత్నిస్తూ..అధికారులు చట్ట వ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికి వెళ్తారు జాగ్రత్త అంటూ మందలించింది. కోర్టుల స్టేలను కూడా పట్టించుకోకుండా కూల్చివేతలు చేపడితే, ధిక్కరణ కింద సుమోటోగా తీసుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈమేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా హైడ్రాపై >>2



## జపాన్ పర్యటనలో డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 30:** వారం రోజుల అమెరికా పర్యటన తర్వాత రాష్ట్ర డిప్యూటీ సిఎం,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మూడురోజుల పర్యటనకు జపాన్ చేరుకున్నారు.సోమవారం మధ్యాహ్నం హానిడా విమానాశ్రయంలో భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు అజయ్ సేథి,మధుసూ దన్, అమన్ అకాశ్ ఆయనకు స్వాగతం పలికారు. ఆయనతో పాటు రాష్ట్ర బృందంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి డి.రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. పర్యావరణహిత పరిశ్రములు, అత్యాధునిక మైనింగ్ సంబంధిత >>2

# కల్తీ నెయ్యికి ఆధారాలున్నాయా?

**తిరుమల లడ్డు వివాదంపై ఘాటుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు**

**సిట్‌ను నియమించిన తర్వాత మళ్లీ మీడియాముందు ప్రకటనలా?**

### నెయ్యి కల్తీ అయిందని ఎలా తెలిసింది?

**దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి: సుప్రీం కోర్టు**



**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీనెయ్యియని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్టు నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన



చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారిలడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధార్మసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ భీ ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.

# దసరాకు 6 వేల ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**నేటి నుంచి 15దాకా అమలు**



**ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరుకు సర్వీసులు**

**కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు**

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా 6 వేల ప్రత్యేక బస్సులను నడపాలని తెలంగాణ ఆర్టీసీ నిర్ణయించింది. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఆరాంఘర్, సంతోష్‌నగర్, కేపీహెచ్‌బి తదితర ప్రాంతాల నుంచి స్పెషల్ సర్వీసులను అందుబాటులో ఉంచనుంది. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసింది. దసరా పండుగకు ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షేత్రస్థాయి అధికారులతో తెలంగాణ ఆర్టీసీ వీసీ సజ్జన్నర్ వర్చువల్‌గా సమావేశమయ్యారు. గత దసరాతో పోలిస్తే ఈసారి మహాలక్ష్మి పథకం అమలు వల్ల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందనీ, గతంలో మాదిరిగానే ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఉద్యోగులు చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. రద్దీనిబట్టి ఆయా ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని సూచించారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసిందనీ, ఈ పండులకు 6వేల ప్రత్యేకబస్సులను నడిపేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించామనీ, అక్టోబర్ 1 >>2

## సాహితి గ్రూప్ ఎండి లక్ష్మీ నారాయణకు 14 రోజుల రిమాండు

**హైదరాబాద్, సెప్టెంబరు, 30, ప్రభాతవార్త:** ప్రీ లాంచ్ పేరిట వేలాది మంది అమాయకులను నిండా ముంచి రెండు వేల కోట్ల రూపాయలకు పైగా దోపిడికి పాల్పడ్డ సాహితి గ్రూప్ ఎండి బూదాటి లక్ష్మి నారాయణకు నాంపల్లిలోని ఈడీ కోర్టు సోమవారం నాడు 14 వారాల రిమాండు విధించింది. ఆదివారం నాడు లక్ష్మి నారాయణను ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. రియల్ ఎస్టేట్ పేరుతో, ప్రీ లాంచ్ మోసం ద్వారా తక్కువ ధరకు ఎక్కువ విడిది గల అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తాన ని నమ్మించి వేలాది మందిని లక్ష్మి నారాయణ మోసం చేయడంతో అతనిపై మూడేళ్ల క్రితం హైదరాబాద్ సిసిఎస్‌లో కేసు నమోదు కాగా ఈ కేసులో అతన్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ కేసులో లక్ష్మి నారాయణతో పాటు సాహితి గ్రూప్‌కు చెందిన డైరక్టర్లు కూడా అప్పట్లో అరెస్టయ్యారు. ఈ కేసులో సిసిఎస్ పోలీసులు సా హితి గ్రూప్‌కు చెందిన కొన్ని ఆస్తులను గుర్తించి వాటిని జప్తు చేసింది. సిసిఎస్ పోలీసులు నమోదు చేసిన కేసులో లక్ష్మి నారాయణ బెయిలుపై వున్నాడు. కాగా సాహితి గ్రూప్ ఎండిగా వున్న >>2



# సొంత గూడులేని గురుకులాలు!

### వెయ్యిలో 700 పైగా అద్దె వసతిలోనే..

స్కూళ్లకు వేర్వేరు నియమనిబంధనలు

బాత్రూంలు లేక గంటలకొద్దీ ఎదురుచూపులు

**తిండి, నిద్ర, చదువు అన్నీ ఒకే చోట**

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురుకులాల సంఖ్య గత మూడేళ్లల్లో బాగా పెరిగింది. గురుకులాలు అంటే.. రెసిడెన్షియల్ స్కూల్స్. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉండాల్సిన వసతులు లేకపోవడంతో.. పేరుకు గురుకులాలుగా కొనసాగుతున్న వాటిలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో.. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు రెసిడెన్షియల్ స్కూల్‌లో సీటు దొరకాలంటే ఎంతో కష్టపడాల్సి వచ్చేది.. సీటు వచ్చిందంటే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగం వస్తుందనే నమ్మకం ఉండేది. కానీ ఇప్పుడు కష్టపడి గురుకుల పరీక్ష రాసి సీటు సంపాదించుకుంటే.. వాటిలో కనీస సౌకర్యాలు లేకుండా.. గురుకులాలు కూడా సంక్షేమ హాస్టల్స్‌లాగా మారి పోయాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న గురుకులాల్లో 70 శాతం స్కూల్స్ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్లో విద్యార్థులకి సరిపడా క్లాస్‌రూమ్స్, బాత్‌రూమ్స్ లేకపోగా.. డార్మెటరీ కూడా లేకుండా కొనసాగుతున్న గురుకులాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌లుగా కొనసాగుతున్నాయి. అయితే ఒక్కో సొసైటీగా ఒక్కోరకంగా నియమనిబంధనలు కొనసాగిస్తున్నారు. గురుకులాల్లో ఒక్కో గురుకులం ఒక్కో రకంగా టైమింగ్స్‌ను కొనసాగిస్తున్నాయి. అలాగే సర్వీస్ నిబంధనలు సైతంఒక్కో గురుకులానికి ఒక్కో రకంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకి ఒకే నిబంధనలు కొనసాగుతున్నట్టుగా గురుకులాలకి కొనసాగడం లేదు. ఒకే డైరక్టరేట్ లేదు. ఒక్కో గురుకులం ఒక్కో సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న నేపథ్యంలో.. ఐదు గురుకులాలు వేర్వేరుగా కొనసాగుతున్నాయి. సమస్యలు సైతం అలాగే వేర్వేరుగా ఉంటున్నాయి. దేశంలో1970సంవత్సరం నుంచే ప్రభుత్వ >>2

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్30:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రాత్రి 8.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆస్వస్థతకు గురవడంతో ఆయనను పరామర్శించనున్నారు. మంగళవారం పార్టీ అధిష్టాన నేతలతో సమావేశం కానున్నారు. పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీలో టిపిసిసి కార్యవర్గంపైనా చర్చించనున్నారు. రాష్ట్రంలో పరిస్థితులపై అధిష్ఠానంతో సిఎం రేవంత్ చర్చించనున్నారు. హైడ్రా,మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వెనుక తీసుకోవడం వెనుక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశం ఉంది. అధిష్ఠాన పెద్దలను కలిసిన అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి తిరిగి మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.



కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా గుల్‌మర్గ్‌లో సోమవారం ఎన్నికల సామాగ్రితో పోలింగ్ సిబ్బంది

# మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే

>> అవార్డుకు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. వచ్చే నెల అంటే అక్టోబర్ 8న జరిగే 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకొంటారు. మిథున్ చక్రవర్తి 1976లో సినీప్రస్థానం ప్రారంభించారు. నటుడిగా, నిర్మాతగా సేవలందించారు. డిస్కో డాన్సర్ చిత్రం ద్వారా విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఇప్పటికే పలు అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. ఇక సినీ రంగంలో ఆయన సేవలను గుర్తించిన కేంద్రం ఈ ఏడాది జనవరిలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కూడా అందచేసింది. ఇప్పుడు దాదా సాహెబ్‌తో సత్కరించనుంది. సోదరుడి మరణంతో తన ఆలోచనలు మార్చుకుని డిస్కో డాన్సర్‌గా అవతారమెత్తిన ఆయన బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అనే కీర్తి గడించాడు. ఏడుపదుల వయసులో నటుడిగా అలరిస్తున్నారు. సినీరంగానికి ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్రం తాజాగా ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. బసంతకుమార్ చక్రవర్తి, శాంతిరాణి దంపతులకు 1950 జూన్ 16న మిథున్ చక్రవర్తి జన్మించారు. ఆయన అసలుపేరు గౌరంగా చక్రవర్తి. బిఎస్సీ కెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేశారు. సమాజంలో పెత్తందారి వ్యవస్థతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఆయన రగిలిపోయారు. స్వేచ్ఛ అందించేందుకు ఉద్యమబాట పట్టారు. ఉద్యమకారుడిగా ఒక వెలుగు వెలిగారు. అదే సమయంలోసోదరుడు మరణించడంతో ఆయన మనసు చలించిపోయింది. ఏం చేయాలో పాలుపోక ఉద్యమ బాట వీడి, ముంబయి వెళ్లి కొత్త జీవితాన్ని ఆరంభించారు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి, చివరకు ఒక క్లబ్‌లో డ్యాన్సర్‌గా చేరారు. అక్కడిని వచ్చే సినీ ప్రముఖులు ఆయన డ్యాన్స్ చూసి మెచ్చుకున్నారు. అలాంటి సమయంలో 1976లో బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ మృగయాలో నటుడిగా తొలి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలోనే యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నారు. మృగయాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మిథున్ తొలి ప్రయత్నంలోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నాడు. ముంబయి రోజులను గుర్తు చేసుకుంటూ ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో 'ఫుట్ పాత్ నుంచి ఈ స్థాయికి వచ్చా. ముంబయి వచ్చినప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. పబ్లిక్ పార్కులు, హాస్టల్స్ ఆవరణల్లో పడుకునేవాడిని. కష్టాలు తట్టుకోలేక చనిపోవాలనిపించింది. కాకపోతే ధైర్యంగా నిలబడ్డా. అన్నింటినీ ఎదుర్కొన్నా అని మిథున్ తెలిపారు. 1982లో విడుదలైన షాకిన్, అశాంతి వంటి చిత్రాలు ఆయనకు స్టార్ స్టేటస్ అందించాయి. అదే ఏడాదిలో విడుదలైన డిస్కో డ్యాన్సర్ ఆయనకు ప్రపంచదేశాల్లో గుర్తింపు తెచ్చిపెట్టింది.ఐయామ్ ఎ డిస్కో డాన్సర్ అంటూ ఆయన స్టెప్పులకు సినీ ప్రియులు ఉర్రూతలూగారు. ఆ తర్వాత ఆయన వెనక్కి తిరిగిచూసుకోలేదు. హీరోగా వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. హీరో అనే మాటకు ఆయన అర్థం మార్చేశారు. బలిష్టమైన శరీరం, బ్రేక్ డ్యాన్సులు ఆశ్చర్యపరిచే ఫైట్లతో ప్రేక్షకులతో ఔరా అనిపించుకున్నారు. అప్పట్లోనే ఆయనకు సిక్స్‌ప్యాక్‌బాడీ ఉండేది. 1989లో ఒకే ఏడాదిలోఅత్యధిక సినిమాలు విడుదలైన హీరోగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సొంతం చేసుకున్నారు. బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అని కీర్తి పొందారు. తర్వాత ఆయన హీరోగానే కాకుండా విలన్, సహాయ నటుడు పాత్రలు పోషించారు. అగ్నిపథ్‌లో సహాయ నటుడిగా నటించిన ఆయనకు ఫిలింఫేర్ అవార్డు దక్కింది. హిందీలోనే కాక, బెంగాలీ, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లో నటించిన మిథున్ మూడుజాతీయ అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అందుకున్నారు. దాదాపు 370 చిత్రాల్లో నటించిన ఆయన రోజులు నాలుగు షిఫ్టుల్లో పనిచేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఫ్యాన్స్ నా నుంచి డాన్స్‌లు ఫైట్స్ కోరుకునేవారు. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన అభిమానులకు నా ధన్యవాదాలు అని చెప్పారు. అవకాశాలు రావడం పూర్తిగా ఆగిపోకముందే ఆయనే సినిమాలకు దూరంగా వెళ్లారు. ఊటిలో ప్రకృతి ఒడిలో ప్రశాంత జీవనం గడిపుతూనే మోనార్క్ గ్రూప్ పేరుతో హోటల్ బిజినెస్‌లోకి అడుగుపెట్టారు. నటుడు, వ్యాపారవేత్త, నిర్మాతగా బిజీగా ఉన్నప్పటికీ ప్రజల కోసం పాటుపడాలని మిథున్ భావించారు. రాజకీయాలు అందుకు ఉపయోగపడతాయని నమ్మారు. తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2014లో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2016లో ఆ పదవికి రాజీనామా చేసి, 2021లో బిజెపిలో చేరారు.

## వారం - వర్జ్యం

తేది : 01-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.9.40
పుబ్బ ఉ.9.15
వర్జ్యం సా.5.23-7.12
దు.ఉ.8.30-9.18
2) రా.10.53-11.41
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధన,వస్తు లాభాలు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహనసౌఖ్యం.

**సింహం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ, పారిశ్రామిక కళారంగాలలోని వారికి కొంత అనుకూలం.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్వల్పధనలాభం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సొంత గూడులేని గురుకులాలు!

>> రెసిడెన్షియల్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ జిల్లా సంస్థాన్‌నారాయణపూర్ మండలంలోని సర్వేల్‌లో 1971 నవంబరు 23 ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించారు. 44 ఎకరాల్లో సర్వేల్‌లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించారు. సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివిన వారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌తోపాటు గ్రూప్-1 అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా కూడా ఎన్నికయ్యారు. ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న విశ్రాంత ఐపీఎస్ అధికారి మహేందర్ రెడ్డి సర్వేల్ స్కూల్‌లో చదివారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులాలు సర్వేల్ తరహాలో సొంత భవనాలు.. పూర్తి కనీస సౌకర్యాలతో కొనసాగడం లేదు. దీంతో విద్యార్థులు పేరుకు గురుకులాల్లో చదువుతున్నప్పటికీ.. వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1971లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. ఆ తరువాత బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రెసిడెన్షియల్ స్కూల్స్‌ను గురుకులాల పేరుతో కొనసాగిస్తూ అధిక సంఖ్యలో గురుకులాలకి అనుమతులు ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో వెయ్యికిపైగా గురుకులాలు కొనసాగుతున్నాయి. వాటిలో 700కి పైగా గురుకులాలు సొంత భవనాలు లేవు. రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కలిపి సుమారు 5.60 లక్షల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వాటిలో సుమారు 30వేల మందికిపైగా బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న గురుకుల స్కూల్స్‌లో బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగే బీసీ గురుకులాలు ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాకముందు.. 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 19 బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రమే ఉండేవి. 2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీసీ గురుకులాల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 2016-17 విద్యా సంవత్సరంలో కొత్తగా 4 స్కూల్స్, ఒక డిగ్రీ కాలేజీని మంజూరు చేశారు. 2017-18 విద్యా సంవత్సరంలో 119 స్కూల్స్, 2019-20 విద్యా సంవత్సరంలో 119 స్కూల్స్ ప్రారంభించారు. 2022-23 విద్యా సంవత్సరంలో 33 స్కూల్స్, 13 డిగ్రీ కాలేజీలు, రెండు అగ్రికల్చర్ కాలేజీలు ప్రారంభించగా.. 2023-24 విద్యా సంవత్సరం రాష్ట్రంలో 294 బీసీ గురుకుల స్కూల్స్ కొనసాగుతున్నాయి. వాటిలో 148 బాలురవి కాగా .. 146 బాలికల స్కూల్స్ .. ఒకటి ఫిషర్‌మెన్(మత్స్యకారుల) పిల్లల కోసం ఏర్పాటు చేయబడింది. రాష్ట్రంలోని 294 బీసీ గురుకుల స్కూల్స్‌లో 2023-24 విద్యా సంవత్సరంలో 1,36,480 సీట్లు అందుబాటులో ఉండగా.. 2024-25 విద్యా సంవత్సరంలో 1,39,440 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో సుమారు 267 ఎస్సీ గురుకులాలు ఉన్నాయి. ఎస్టీ గురుకులాలు సుమారు 85 ఉన్నాయి. మైనారిటీ గురుకులాలు 204 ఉన్నాయి. 39 ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి.

# దసరాకు 6 వేల ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

>> నుంచి 15వ తేదీ వరకు ఈప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల్లోని పలు ప్రాంతాలకు ఈబస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 12న దసరా పండుగ ఉన్నందున 9,10,11 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటే అవకాశం ఉందనీ, ఈ రోజుల్లో ఎన్‌హెచ్‌ఎం అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సులకు టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక లేన్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బి, సంతోష్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సౌకర్యాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ దసరాకు కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో కాలుష్యరహిత కొత్త ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను వినియోగించుకోవాలన్నారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించిన ముందస్తు రిజర్వేషన్‌తో పాటు పూర్తి సమాచారాన్ని సంస్థ అధికారిక వెబ్‌సైట్ టిజిఎస్‌ఆర్‌టిసిబస్.ఇన్‌లో తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా సజ్జన్నర్ వెల్లడించారు.

# జపాన్ పర్యటనలో డి.సిఎం భట్టి

>> టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాల పరిశీలన కోసం ఈ బృందం జపాన్‌లోని పలు ప్రముఖ పరిశ్రమలను సందర్శించడంతో పాటు వివిధ దిగ్గజ కంపెనీలతో సమావేశాలు నిర్వహించనున్నది. అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ పరిశ్రమలకు తోడ్పాటు,వివిధ పరిశ్రమల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర డిప్యూటీ ఈ దేశ ప్రముఖ కంపెనీల,పారిశ్రామికవేత్తలతో చర్చించనున్నారు. సోమవారంనాడు భారత రాయబారి సిబి జార్జి ఆధ్వర్యంలో అధికారుల బృందం డిప్యూటీ సిఎంకు జపాన్ దేశంలో గల పరిశ్రమలు,తెలంగాణలో పెట్టుబడులకు,భాగస్వామ్య పరిశ్రమలకు గల అవకాశాలపై సంక్షిప్తంగా వివరించారు. డిప్యూటీ సిఎం గౌరవార్థం భారత రాయబారి కార్యాలయ ఏర్పాటు చేసిన ఇందులో భట్టి విక్రమార్క ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 1వ తేదీ ఉదయం పెట్టుబడులతో వచ్చే కంపెనీలతో రౌండ్ టేబుల్ సమావేశం,వివిధ పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశాలు, అదే రోజు సాయంత్రం యమాంషి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ సందర్శనలో డిప్యూటీ సిఎం పాల్గొంటారు. 2వ తేదీన తోషిబా,కవాసాకి,యాక్లహామ పరిశ్రమలను సందర్శిస్తారు. అదే రోజు రాత్రి ఒకాస చేరుకోని 3వ తేదీన పానాసోనిక్ హెడ్ క్వార్టర్స్ సందర్శిస్తారు. అనంతరం నాలుగో తేదీ=న రాష్ట్ర బృందం హైదరాబాద్‌కు చేరుకోనుంది.



బీహార్‌లోని సూపార్ జిల్లాలో సోమవారం వరద బాధితులను తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

# కూల్చేస్తారా?

>> కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వర్చులల్‌గా హాజరైన కమిషనర్ రంగనాథ్‌ను, నేరుగా హాజరైన అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఉద్దేశించి పలుఅంశాలను ప్రస్తావించింది. శని, ఆదివారాల్లో కూల్చివేతలు హైకోర్టు తీర్పుకు వ్యతిరేకమని తెలియదా అని రంగనాథ్‌ను ఉద్దేశించి ప్రశ్నించగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకే చర్యలు తీసుకున్నామని చెప్పడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మార్వో చెబితే చార్మినార్, హైకోర్టును కూల్చేస్తారా అని ప్రశ్నించింది. అలాగే గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా ? అనిప్రశ్నించింది. "రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్ళొద్దు. ఇళ్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా ? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ?" అని అడిగింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది.

"మూసీపై కూడా 20లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతా వాటిని పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టిపెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణ సమయం ఎంత పడుతుందో తెలుసు కదా ? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవో 99పై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వశాఖల సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తుంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసన తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయొచ్చు. హైడ్రా ఏర్పాటు అభినందనీయం..కానీ పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తి కరం. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తెలుస్తారు.? అని హైకోర్టు ప్రశ్నించింది. అనంతరం విచారణ అక్టోబరు 15కు వాయిదా వేసి అప్పటివరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైడ్రాకమిషనర్, అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఆదేశించి కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది.

## మూసీ ఇరువైపులా జరుగుతున్న సర్వేకు .. హైడ్రాకు సంబంధం లేదు: రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** ప్రస్తుతం హైరదాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు ,మూసీ ప్రాజెక్టులో భాగంగా జరుగుతన్న సర్వే అగ్గిరాజేస్తుంది. ఈక్రమంలోనే మూసి పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజల్లో నెలకొన్ని ఆందోళనలకు హైడ్రా కమిషనర్ ఏమీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. మూసీ ఇరువైపులా జరుగుతున్న సర్వేలకు ..హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ..హైడ్రా అధికారులు తరలించడం లేదని రంగనాథ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా మూసి పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇండ్లపై హైడ్రా ఎలాంటి మార్కింగ్ చేయట్లేదని తెలిపారు. మూసి సుందరీకరణ అనేది ప్రత్యేక ప్రాజెక్టు అని ..ఈప్రాజెక్ట్‌ను మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతుందని స్పష్టం చేశారు.

## 14 రోజుల రిమాండు

>> లక్ష్మీ నారాయణ అక్రమంగా సంపాదించిన డబ్బులతో మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించిన ఈడీ అధికారులు దీనిపై ఆధారాలు సేకరించి ఆదివారం అరెస్టు చేశారు. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి తరలించి విచారించి మనీలాండరింగ్‌కు సంబంధించిన కోణంలో సమాచారం సేకరించారు. సోమవారం ఉదయం లక్ష్మీ నారాయణను వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి అనంతరం ఈడీ కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండు విధించారు. దీని తరువాత అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# 10 నెలల్లో భారీగా నియామకాలు: సిఎం

>> అభ్యర్థులకు నియామక పత్రాలను అందించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం సోమవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేసింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామాకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అనుసరిస్తోందని, దీంతో అటు నిరుద్యోగులకు ఉద్యోగ భీమాతో పాటు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు,ఖాళీలన్నింటిలోనూ పారదర్శకంగా ఉండే విధానాన్ని అమలు చేస్తుందన్నారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టిజిటి,పిజిటి,జూనియర్ లెక్చరర్లు,డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి... తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8,304 మందికి నియామక పత్రాలను అందించిందన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో ఒకేసారి డిఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే... తమ ప్రజా ప్రభుత్వం కేవలం 10 నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డిఎస్సీ-2024 నిర్వహించిందని, జూలైలో పరీక్షలు నిర్వహించి రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు దసరా లోపు నియామపత్రాలను అందిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**టీజీపిఎస్‌సి ద్వారా 26 నోటిఫికేషన్లు**

టిజిపిఎస్సీ ద్వారా 26 వివిధ నోటిఫికేషన్ల ద్వారా దాదాపు 17,341 ఉద్యోగ నియామకాలు వివిధ దశలో ఉన్నాయని, వీటిలో ఇప్పటికే కొందరికి నియామక పత్రాలు అందించామన్నారు. ఇటీవలే ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు తాము నియామక పత్రాలు అందించామన్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన గ్రూప్4 ఫలితాలను టిజిపిఎస్సీ వెల్లడించిందన్నారు. 8180 పోస్టుల నియామకాలకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంక్షేమ శాఖలోని 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల పోస్టులు,53 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలు వెలువడ్డాయన్నారు. గతంలో పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసిందన్నారు. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చామని, జూన్ 9న గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు 3,02,172 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైతే నెల రోజుల్లోపల జూన్7న ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించిందన్నారు. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మెయిన్స్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. షెడ్యూల్ ప్రకారమే గ్రూప్2,గ్రూప్ 3 పరీక్షలను నిర్వహించనున్నామన్నారు.

**పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు**

పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో 2022లో నిర్వహించిన 16,929 మంది కానిస్టేబుల్ పోస్టుల ఫలితాలను కూడా గత ప్రభుత్వం వెల్లడించలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలను కూడా అందించామన్నారు.

**మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు**

మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు 2022 డిసెంబర్‌లో నిర్వహించిన 7094 మంది స్టాఫ్ నర్స్ ఉద్యోగాల ఫలితాలు కూడా అప్పుడు పెండింగ్‌లో పడ్డాయన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఫలితాలను విడుదల చేయడంతో పాటు ఉద్యోగ నియామక పత్రాలను కూడా అందజేశామన్నారు. గడిచిన 15 రోజుల్లోనే మెడికల్ అండ్ హెల్త్ బోర్డు 3,967 పోస్టుల నియమకానికి వరుసగా మూడు భారీ నోటిఫికేషన్లను జారీ చేసిందని వివరించారు. సెప్టెంబర్ 11న 1284 ల్యాబ్ టెక్నిషియన్,సెప్టెంబర్ 18న 2,050 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్‌నర్స్) పోస్టులు,సెప్టెంబర్ 24న 633 ఫార్మసిస్ట్(గ్రేడ్2) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషమన్నారు.


**THE GOVERNMENT OF BODOLAND**
Results of 30/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 090012
2nd Prize Rs.7000/- 52382
3rd Prize Rs.3500/-
06533 11831 13105 17683 17741
23475 37480 38278 55635 71314
4th Prize Rs.200/-
1647 1779 1850 3078 3436
5568 6389 8325 8919 9514
5th Prize Rs.100/-
3307 3596 3819 4080 4343
5009 6573 7042 8258 9484
6th Prize Rs.50/-
0072 2398 4065 5376 7078 8818
0163 2713 4133 5430 7156 8828
0576 2728 4199 5445 7219 8947
1020 2899 4342 5466 7373 9080
1135 2996 4407 5553 7610 9182
1182 3050 4450 5690 7693 9263
1251 3116 4480 5786 7767 9386
1264 3125 4591 6160 7829 9391
1274 3207 4620 6377 7886 9396
1325 3342 4659 6414 7954 9423
1513 3456 4769 6550 8001 9512
1518 3506 4979 6599 8027 9578
1555 3692 5012 6637 8199 9620
1851 3715 5072 6735 8481 9857
1911 3761 5095 6769 8512 9890
2141 3797 5176 6869 8608
2187 4017 5374 7060 8732

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 050851
2nd Prize Rs.7000/- 29618
3rd Prize Rs.3500/-
20498 26591 34717 46214 53177
72196 72393 73934 76570 79698
4th Prize Rs.200/-
1242 1354 1543 4136 4647
5153 5268 6996 8880 9488
5th Prize Rs.100/-
2780 3303 3818 5182 5393
6286 6477 6665 8672 9422
6th Prize Rs.50/-
0037 1650 4160 6021 7468 9120
0069 1731 4503 6024 7531 9125
0472 1809 4728 6062 7550 9130
0493 1900 5025 6146 7581 9151
0571 1921 5082 6378 7697 9175
0719 2186 5254 6653 7735 9283
1033 2319 5298 6672 7849 9417
1048 2438 5332 6845 7901 9424
1076 2466 5340 6855 7916 9485
1255 2689 5364 6858 7961 9521
1394 3248 5444 7010 8213 9574
1464 3382 5521 7049 8329 9778
1477 3456 5604 7060 8391 9837
1495 3742 5619 7084 8610 9881
1507 3836 5841 7107 8844 9997
1515 3979 5925 7252 8906
1588 4128 5945 7253 9106

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 553138
2nd Prize Rs.7000/- 41128
3rd Prize Rs.3500/-
40815 45977 52260 57020 58149
59210 69410 74840 79666 88663
4th Prize Rs.200/-
1436 2394 2647 3017 4307
8163 9033 9142 9156 9999
5th Prize Rs.100/-
1771 2748 3424 4657 6239
6984 7382 9037 9247 9931
6th Prize Rs.50/-
0048 1673 3085 4734 5965 7891
0244 1679 3155 4941 6074 7910
0255 1713 3381 4979 6149 7937
0274 1817 3440 4997 6178 7964
0361 1922 3552 5071 6206 7974
0394 1933 3569 5125 6308 8010
0408 1966 3608 5208 6414 8087
0541 2144 3648 5317 6610 8098
0599 2208 3860 5488 6688 8310
0939 2250 4117 5524 6695 8401
0944 2255 4293 5553 7283 8671
1098 2361 4298 5641 7506 8799
1432 2533 4374 5654 7612 9112
1575 2841 4462 5809 7655 9700
1581 2877 4564 5841 7671 9827
1589 2948 4624 5855 7836
1627 3006 4645 5857 7882

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 923797
2nd Prize Rs.7000/- 76380
3rd Prize Rs.3500/-
04049 08967 22410 35935 50697
55239 56904 64754 67205 96536
4th Prize Rs.200/-
0396 1626 1860 2243 2663
4705 4826 6710 8991 9285
5th Prize Rs.100/-
1050 1707 2688 3770 4198
4810 6756 8971 9081 9766
6th Prize Rs.50/-
0025 1357 3063 5034 6954 8445
0270 1496 3202 5093 7000 8531
0282 1662 3208 5241 7129 8602
0341 1710 3281 5248 7239 8684
0440 1722 3329 5295 7291 8743
0483 1731 3410 5445 7335 8784
0496 1772 3419 5456 7380 8925
0695 1998 3527 5599 7462 9113
0847 2071 3805 5877 7509 9343
0877 2315 3988 5965 7585 9387
1011 2469 4275 6025 7835 9503
1082 2480 4297 6192 7869 9531
1174 2623 4359 6388 7899 9533
1247 2870 4429 6490 7999 9904
1257 2895 4575 6525 8010 9942
1321 2961 4681 6537 8149
1340 2998 4936 6760 8381

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 378512
2nd Prize Rs.7000/- 04256
3rd Prize Rs.3500/-
06281 07620 12209 45105 55741
65812 70915 73300 74222 89821
4th Prize Rs.200/-
0019 0102 1543 2943 3130
5078 5153 5552 8802 9796
5th Prize Rs.100/-
0788 1162 2022 3274 3409
4372 7546 7583 9207 9368
6th Prize Rs.50/-
0046 1420 2845 4195 6006 8089
0117 1422 3118 4246 6131 8235
0236 1424 3203 4379 6274 8347
0406 1438 3239 4492 6368 8401
0415 1533 3414 4544 6388 8459
0479 1610 3450 4796 6766 8471
0537 1636 3479 5042 6778 8550
0663 1954 3667 5268 6890 8771
0785 1972 3728 5305 6963 8871
0828 2016 3770 5309 7045 8914
0862 2137 3828 5587 7209 8994
1000 2321 3882 5648 7233 9197
1193 2439 3937 5700 7513 9277
1210 2504 3944 5759 7644 9733
1271 2551 3998 5818 7675 9938
1322 2564 4020 5843 8027
1354 2732 4029 5957 8066

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 748505
2nd Prize Rs.7000/- 19696
3rd Prize Rs.3500/-
22282 23041 30724 32078 73385
80110 86886 88391 90445 95245
4th Prize Rs.200/-
0397 1389 2799 3955 4046
4571 4969 7247 7525 9080
5th Prize Rs.100/-
2354 2903 3845 4379 4778
5316 5462 5630 6176 9470
6th Prize Rs.50/-
0074 1606 3200 5359 6987 7999
0185 1698 3214 5360 7006 8158
0340 2054 3319 5379 7043 8285
0352 2194 3378 5610 7292 8407
0479 2232 3571 5641 7293 8456
0639 2255 3740 5705 7370 8527
0668 2334 4259 5730 7557 8629
0722 2337 4488 5817 7586 8704
0729 2371 4495 5973 7675 8937
0842 2479 4551 6297 7678 9228
0949 2516 4741 6364 7700 9241
0994 2692 4756 6413 7798 9271
1336 2699 4894 6661 7802 9555
1379 2741 4967 6671 7822 9591
1472 2800 5102 6754 7888 9760
1507 2957 5176 6832 7956
1573 3040 5226 6841 7981

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 30/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 511669
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
18159 23971 31690 36060 42811
44366 52393 81441 94752 99847
4th Prize Rs.200/-
0017 2144 2474 2844 4163
5398 8140 8425 8621 8965
5th Prize Rs.100/-
1151 2425 2512 3034 5932
6414 6930 8629 9050 9428
6th Prize Rs.50/-
0003 2445 3903 5947 7374 8785
0072 2476 4141 6053 7468 9025
0167 2502 4199 6081 7668 9084
0221 2610 4231 6148 7805 9178
0357 2708 4312 6174 7945 9219
0467 2839 4837 6294 7950 9265
0482 2851 4859 6362 8072 9296
0633 2864 4984 6396 8135 9731
0786 2902 5187 6409 8196 9734
1158 2930 5214 6546 8235 9846
1274 2937 5361 6612 8289 9867
1345 2971 5559 6668 8334 9890
1696 3060 5613 6851 8380 9902
2142 3145 5787 6943 8442 9950
2153 3172 5845 7001 8488 9968
2307 3573 5873 7210 8557
2318 3873 5916 7266 8708

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 897516
2nd Prize Rs.7000/- 36999
3rd Prize Rs.3500/-
21928 24759 26326 37316 38920
53040 54265 55916 58120 91378
4th Prize Rs.200/-
1740 2172 2313 2861 3401
3662 5689 7968 8126 9993
5th Prize Rs.100/-
1065 2442 5803 5972 6278
6396 6519 7805 9395 9432
6th Prize Rs.50/-
0218 1631 3106 4889 7051 8862
0226 1978 3110 4946 7078 8925
0269 2000 3172 5068 7117 8990
0324 2106 3239 5085 7130 9021
0337 2239 3304 5138 7146 9066
0342 2247 3484 5483 7159 9268
0378 2262 3715 5617 7238 9369
0525 2270 3768 5697 7613 9371
0606 2324 3796 5946 7789 9424
0897 2484 3929 6085 7916 9433
0908 2512 3943 6202 7943 9541
1159 2701 4282 6363 8215 9788
1311 2749 4557 6402 8234 9828
1390 2823 4684 6563 8269 9848
1434 2847 4780 6767 8387 9980
1439 2895 4836 7001 8580
1565 3034 4871 7047 8644

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 739130
2nd Prize Rs.7000/- 03729
3rd Prize Rs.3500/-
06349 15647 24417 25494 39617
49496 52240 61149 75505 91591
4th Prize Rs.200/-
1479 2096 3208 4134 6579
8576 9150 9247 9327 9778
5th Prize Rs.100/-
0483 0868 1908 3017 3600
3712 4965 5126 8946 9139
6th Prize Rs.50/-
0103 1896 3583 4287 5731 7842
0124 1948 3630 4307 6076 7891
0209 1956 3641 4360 6248 7905
0224 1960 3646 4429 6257 8368
0242 2004 3689 4563 6289 8389
0288 2102 3735 4654 6495 8725
0651 2158 3741 4783 6609 8789
0703 2202 3795 4883 6669 9149
0877 2416 3865 4993 6677 9184
0899 2649 3971 5005 6803 9531
1166 2792 3974 5076 6806 9678
1375 2866 3990 5159 6855 9732
1398 2912 4100 5220 6958 9773
1491 3077 4146 5299 7109 9889
1554 3119 4150 5330 7418 9915
1604 3306 4152 5513 7422
1765 3473 4270 5593 7551

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 462157
2nd Prize Rs.7000/- 35646
3rd Prize Rs.3500/-
02482 21001 23523 31477 32091
44200 46231 51707 76619 78179
4th Prize Rs.200/-
2113 2251 2346 3288 4133
4388 5271 7197 9207 9843
5th Prize Rs.100/-
0663 1685 4845 5574 5755
6730 7884 8974 9024 9954
6th Prize Rs.50/-
0052 1654 3424 5822 6637 8112
0063 1686 3461 5846 6718 8202
0393 1802 3568 5882 6762 8301
0401 1973 3579 5933 6765 8673
0410 1990 3661 5944 6790 8844
0461 2174 3715 5975 6828 8943
0727 2231 3875 6001 6855 9026
0737 2313 3984 6005 7020 9029
0915 2332 4109 6009 7178 9070
0935 2420 4151 6054 7348 9177
1041 2435 4160 6059 7360 9462
1068 2461 4307 6137 7430 9525
1109 2499 4698 6176 7684 9723
1218 2544 5132 6369 7697 9933
1233 2632 5380 6581 7945 9984
1289 2929 5630 6593 8000
1474 3198 5769 6607 8090

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 262842
2nd Prize Rs.7000/- 84741
3rd Prize Rs.3500/-
16136 27486 38106 38809 49946
51615 62294 73863 84191 95757
4th Prize Rs.200/-
0170 0782 0853 1466 2861
4408 5462 6606 7663 8607
5th Prize Rs.100/-
1504 2726 2848 3234 3576
5918 6182 6451 8876 8879
6th Prize Rs.50/-
0018 2130 3704 4688 6691 8706
0050 2245 3717 4709 6874 8730
0245 2334 3771 4873 7087 8830
0331 2505 3822 4897 7135 8864
0521 2599 3855 4959 7309 8870
0600 2898 3876 5142 7340 8969
0644 2906 3885 5205 7404 9104
0847 2969 3969 5425 7472 9109
1170 3004 4014 5490 7581 9197
1209 3035 4048 5522 7768 9245
1344 3232 4188 5614 7834 9488
1519 3364 4287 6112 7882 9574
1588 3428 4345 6346 8013 9662
1774 3483 4353 6421 8205 9788
1852 3488 4365 6432 8358 9924
1961 3489 4381 6653 8401
2107 3661 4413 6688 8463

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 859668
2nd Prize Rs.7000/- 15286
3rd Prize Rs.3500/-
15679 26155 26535 37545 48652
61475 72643 83194 83787 94612
4th Prize Rs.200/-
0318 3053 4143 4165 5291
6901 7058 7388 7714 8658
5th Prize Rs.100/-
4898 5545 6009 6560 6729
6906 7154 7642 9839 9938
6th Prize Rs.50/-
0309 2505 3769 5111 6876 8283
0356 2602 3992 5122 6937 8423
0371 2702 4108 5434 6981 8506
0374 2744 4134 5677 7011 8829
0573 2745 4182 5793 7152 8833
0585 2872 4274 5829 7173 8900
0811 2947 4401 6133 7349 8931
0973 2960 4472 6243 7423 9120
0992 2962 4478 6255 7453 9437
1046 3164 4572 6333 7495 9544
1053 3209 4816 6357 7751 9643
1166 3352 4894 6433 7787 9758
1497 3383 4912 6465 8101 9761
1573 3507 4950 6578 8174 9944
1618 3598 5024 6619 8224 9950
1722 3616 5057 6714 8234
1747 3690 5099 6806 8260

# సజీవనదిగా మూసీని మార్చే భగీరథ యత్నం

మల్లన్నసాగర్ నుంచి 15 టిఎంసిల నీరు మూసీలోకి

కలుషితాలతో ప్రమాదకరంగా మారిన 25 లక్షల ప్రజల జీవితాలు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మూసీ నదిని స్వచ్ఛమైన సజీవనదిగా మార్చే భగీరథ యత్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తుంటే బిఆర్ఎస్, బిజెపి దశకంఠులు శనిలా దాపురించి చిల్లరమల్లర రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సిఎల్‌పిలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మూసీ నదిలో జింక్, లెడ్ ఆర్సెనిక్ వంటి ప్రమాదకరమైన రసాయన వ్యర్థపదార్థాలు కలుస్తున్నాయని దీనితో పండించిన పంటలలో వాటి అవశేషాలు కూడా ఉంటున్నాయని వాటిని తిన్న మన శరీరంలో కూడా ప్రమాదకరమైన రసాయనాలు పేరుకుపోయి క్యాన్సర్, కాలేయవ్యాధులు, కీడ్నీ వ్యాధులు పెరిగిపోతున్నాయని అన్నారు. మూసి పరివాహక ప్రాంతంలోని జంతువులు, మనుషులపై వృక్షసంపదపై కూడా కలుషిత నీటి ప్రభావం పెరిగిందని ఇక్కడ పెరిగిన ఈ నది పరివాహక ప్రాంతం పండిన ఫాడర్ వల్ల పాలు కూడా కలుషితమైనాని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు వరిధాన్యం ఏదీ కూడా రసాయనిక అవశేషాలు లేకుండాలేదని మొత్తంగా హైదరాబాద్‌నల్లగొండ జిల్లాల కుచెందిన 25లక్షల మంది జీవితాలలో మూసి ప్రక్షాళన ముడిపడి ఉందని దీనిని ఎవరు అడ్డకున్నా మంచిదికాదని అన్నారు. మూసి నదిగర్భంలో బఫర్‌జోన్‌లో ఉన్నవారికి ఇది చాలా ప్రమాదం కలిగిస్తుందని ఆయన అన్నారు. అందుకే వారిని మూసి నుంచి దూరంగా తీసుకెళ్ళి ఆరోగ్యకరమైన వాతావర్ణంలో ఉంచాలని ప్రభుత్వం ప్రయత్నంచేస్తుంటే బిఆర్ఎస్ నేతలకు ఈ పని నచ్చక జీర్ణించుకోవడంలేదని అన్నారు. మూసిని ప్రక్షాళ చేయడానిక మల్లన్నసాగర్ నుంచి 15టిఎంసిల నీటిని తీసుకొస్తామని ఆయన తెలిపారు. మలక్‌పేట, దిల్‌సుక్‌నగర్ ఏరియాలో దోమలు పెరిగిమలేరియా డెంగ్యూ రావడానికి ఇదే కారణమని అన్నారు. కెటిఆర్ అమెరికా నుంచి దిగి జానువాడ ఫాం హౌజ్‌కు వెళ్ళుతారని ఆయన ఇటలీనుంచి నీళ్ళు తెప్పించుకొని తాగుతాడని మనం హిమాయత్‌సాగర్, గండిపేట మూసీ నీళ్ళు తాగాల్సినవాళ్ళమని అవి స్వచ్ఛం గా తయారుచేయడానికి మనం ఒక్కతాటిపై ఉండాలని ప్రతిపక్షాల కుట్రలో భాగస్వాములు కావొద్దన్నారు.

# ఢిల్లీ సిఎం అతిశీకి కోర్టులో ఊరట



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్య మంత్రి ఆతిశీకి సోమవారం సుప్రీంకోర్టు ఊరట ఇచ్చింది. ఢిల్లీ ఓటర్ల జాబితా నుంచి చాలామంది పేర్లను తొలగించినట్లు వీరిపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా కేసు నమోదైంది. 2018లో ఆప్ నేతలు మీడియాతో మాట్లాడుతూ, బిజెపి వివిధ వర్గాలకు చెందిన 30 లక్షల మంది ఓటర్లను జాబితానుంచి తొలగిం చినట్లు ఆరోపించారు. ఈ విషయంపై బిజెపి పార్టీ నేత రాజీవ్ బబ్బర్ ఫిర్యాదు చేశారు. ఆప్ నేతల వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ట్రయల్ కోర్టు 2019లో ఆతిశీ, కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. ఆప్ నేతలు సెషన్స్ కోర్టుకు వెళ్లినా, ఏ ఫలితం దక్కలేదు. హైకోర్టుకు వెళ్లినా చుక్కెదు రయింది. ఇది ప్రజాస్వామ్యమని, ప్రజలకు నిజాలు తెలుసుకోవటానికి పూర్తి హక్కు ఉందని, అసత్య ప్రచారాలకు అనుమతించకూడదని వేసిన పరువునష్టం కేసును కోర్టు కొట్టేసింది. ఆప్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణపై సుప్రీంకోర్టు స్టేవిధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై మీ స్పందన ఏమిటని ఢిల్లీ పోలీసులను, రాజీవ్‌ను కోర్టు ప్రశ్నించింది.

# దసరాలోపు ఉమ్మడి మెదక్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీ

మంత్రి కొండా సురేఖ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** దసరాలోపు ఉమ్మడి మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈమేరకు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా మంత్రి సురేఖ చేసిన కృషి సత్ఫలితాన్నిచ్చింది. సోమవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి కొండా సురేఖ మెదక్ జిల్లాకు చెందిన మంత్రి దామోదర నరసింహ్మాతో కలిసి సీఎం రేవంత్ రెడ్డితో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమీకరణాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనం తరం సీఎం రేవంత్ రెడ్డి నామినేటెడ్ పోస్టుల భర్తీపై స్పష్టత ఇచ్చారు. దసరా పండుగ లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ పూర్తి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సురేఖకు తెలిపారు.

# జమిలి ఎన్నికల నిర్వహణకు బిజెపి ప్రభుత్వం కుట్ర

చట్టవిరుద్ధంగా ఆర్డినెన్స్ ద్వారా పార్లమెంట్ రద్దుచేసే యోచన

సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ



**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేప కుట్ర చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాస్తూ చట్టవిరుద్ధంగా ఆర్డినెన్స్ ద్వారా పార్లమెంట్‌ను రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. వన్ నేషన్.. వన్ రేషన్.. వన్ ఓట్. వన్ ఎలక్షన్ పేరుతో ప్రధాని మోడీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తీసుకుటున్న నిర్ణయాలకి వ్యతిరేకంగా సీపీఐ దేశవ్యావప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్టు నారాయణ తెలిపారు. హైదరాబాద్‌లోని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూం భవన్‌లో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్‌తో కలిసి నారాయణ సోమవారం మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితిష్ కుమార్ లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎక్స్‌ప్రెస్ నిర్మాణాలకు సీపీఐ అభ్యంతరం చెప్పడం లేదని.. అయితే అవి అందరికీ ఉపయోగపడే విధంగా నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నారాయణ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందేనని.. అదే విధంగా మూసీ ప్రక్షాళన సైతం చేయాల్సిందేనని నారాయణ తెలిపారు. రాష్ట్రన ప్రభుత్వం పేదలకి ముందుగా పునరావాసం కల్పించిన తరువాతే వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించాలని నారాయణ సూచించారు.


**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**

hmda

4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్

బహిరంగ ప్రకటన

ప్రణాళిక విభాగం

ఫైల్ నం.062590/LT/SKP/FLT/U6/HMDA/16042024

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు 170/P, 172, 180/P, 181, 182, 183, 184, 185, 186, 187, 188, 189, 190, 191, 193, 195, 196, 197, 198, 199, 200, 201, 202, 203, 204, 205, 206, 207, 209, 210, 211, 224, 225/P, 227/P, 228, 229, 230, 231, 232, 236/Pలో బహిరంగ ప్లాట్స్‌తో డ్రాఫ్ట్ లేఅవుట్ యొక్క అనుమతికి M/s. లీగ్ ఇన్‌ఫ్రాటెక్ LLP మరియు ఇతరులు శ్రీ ముత్యాలపాటి రమేష్ కరుటూరి ప్రతినిధిగా 114025.43 చ.మీటర్లు విస్తీర్ణానికి దరఖాస్తు డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతికి దరఖాస్తు పెట్టుకొన్నారు. మరియు అది ఫైల్ నం.046006/SKP/LT/U6/HMDA/27052021, తేది: 26.10.2021 ప్రకారం ఈ కార్యాలయంచే ఆమోదింపబడింది.

M/s. లీగ్ ఇన్‌ఫ్రాటెక్ LLP మరియు ఇతరులు శ్రీ ముత్యాలపాటి రమేష్ కరుటూరి ప్రాతినిధ్యంతో 16.04.2024 తేదీ దరఖాస్తు ప్రకారం సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు 170/P, 172, 180/P, 181, 182, 183, 184, 185, 186, 187, 188, 189, 190, 191, 193, 195, 196, 197, 198, 199, 200, 201, 202, 203, 204, 205, 206, 207, 209, 210, 211, 224, 225/P, 227/P, 228, 229, 230, 231, 232, 236/Pలోని బహిరంగ ప్లాట్స్‌తో జారీ చేయబడిన 114025.43 చ.మీ. విస్తీర్ణాన్ని 113806.87 చ.మీ.లకు విస్తీర్ణానికి తగ్గిస్తూ రివైజ్‌డు-కం-ఫైనల్ లేఅవుట్ అనుమతి కొరకు దరఖాస్తు పెట్టుకొన్నారు.

అందువలన సదరు రివైజ్‌డు ఫైనల్ లేఅవుట్ యొక్క ప్లాట్ యజమానులు, కొనుగోలుదారులు/ఎగ్రిమెంట్ హోల్డర్లు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు 170/P, 172, 180/P, 181, 182, 183, 184, 185, 186, 187, 188, 189, 190, 191, 193, 195, 196, 197, 198, 199, 200, 201, 202, 203, 204, 205, 206, 207, 209, 210, 211, 224, 225/P, 227/P, 228, 229, 230, 231, 232, 236/Pలో ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి (15) రోజులలోపుగా ఏవైనా వారి అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా ఈ కార్యాలయానికి దాఖలు చేయవచ్చును. నిర్దేశిత వ్యవధిలో ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు అందక పోయినట్లయితే సర్వే నం.లలో 170/P, 172, 180/P, 181, 182, 183, 184, 185, 186, 187, 188, 189, 190, 191, 193, 195, 196, 197, 198, 199, 200, 201, 202, 203, 204, 205, 206, 207, 209, 210, 211, 224, 225/P, 227/P, 228, 229, 230, 231, 232, 236/P సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద ఉన్న 113806.87 చ.మీటర్ల విస్తీర్ణం ఈ కార్యాలయం వద్ద అందుబాటులో ఉన్న పత్రాల మెటీరియల్‌పై ఆధారపడి పరిగణింపబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, డైరెక్టర్, ప్లానింగ్-II, HMDA

DIPR.No.4774-PP/CL/Advt/1/2024-25, తేది: 30.09.2024



**ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్**

అన్సారి నగర్, న్యూఢిల్లీ-110029

ప్రకటన నం.ICMR/Sc-C & D (నాన్-మెడికల్)/IPR/3/2024-Pers

**సైంటిఫిక్ స్థానాలకు నియామక ప్రకటన**

న్యూఢిల్లీ, ICMR హెడ్ క్వార్టర్స్, ఇంటెలెక్చుయల్ ప్రోపర్టీ రైట్స్ (IPR) యూనిట్, వద్ద ప్రత్యక్ష నియామకం క్రింద రెగ్యులర్ ప్రాతిపదికపై చేర్చుకొనే ఉద్యోగ నియామకానికి కౌన్సిల్ అధీనంలో అఖిల భారత స్థాయిలో బదిలీ బాధ్యతతో, ICMR ఉద్యోగులకు సమకూర్చే సాధారణ అలవన్స్‌లు మరియు పే మేట్రిక్స్ (రూ.78,800-రూ.2,09,200) (7వ CPC స్కేల్) యొక్క లెవెల్ 12లో, సైంటిస్ట్-D (నాన్-మెడికల్) యొక్క ఒక (01) ఖాళీ మరియు పే మేట్రిక్స్ (రూ.67,700-2,08,700) యొక్క లెవెల్ 11లో, సైంటిస్ట్-C (నాన్-మెడికల్) యొక్క ఒక (01) ఖాళీ, భర్తీ నిమిత్తం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క ఆరోగ్య పరిశోధనా విభాగం అధీనంలోని స్వతంత్ర సంస్థ, ఆన్‌లైన్ దరఖాస్తు(లు) ఆహ్వానిస్తోంది.

మొదట సదరు ఖాళీలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 16.09.2024న ICMR వెబ్‌సైట్‌పై అందుబాటులో ఉన్న 5వ సెప్టెంబర్ 2024 గల తేదీ సవరింపులో చూపిన ప్రకారం అత్యవసర అర్హతలో మార్పుతో 30.09.2024 వరకు పొడిగించడమైనది. అధీకృత అధికారి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీని ఇప్పుడు తదుపరి 15వ అక్టోబర్ 2024 సా.5.30 గం. వరకు పొడిగించడానికి నిర్ణయించడమైనది.

సవివర ప్రకటన & సవరణ కొరకు దయచేసి ICMR వెబ్‌సైట్ **www.icmr.gov.in** లేదా **https://recruit.icmr.org.in** వీక్షించండి.

CBC 17152/11/0024/2425


# రాష్ట్ర ఖజానాకు రూ. 57,772 కోట్ల ఆదాయం

కేంద్ర గ్రాంటుగా రూ.2,447 కోట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు, 30, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్‌లో రూ.2,21,242 కోట్ల రెవెన్యూ అంచనా వేయగా, 5 నెలలకు గాను 28 శాతం మేర రూ.61,618 కోట్లు ఖజానాకు జమ అయ్యాయి. అగస్టు నెలాఖరు వరకూ రూ. 15,521 కోట్ల రెవెన్యూ లోటు, రూ.29,449 కోట్ల ఆర్థిక లోటుగా ఉంది. మరోపక్క ఆదాయం గణనీయంగా వృద్ధి నమోదైంది. అగస్టు నెలలో అత్యధికంగా పన్నుల ఆదాయం 13,146 కోట్ల రూపాయల మేర ఖజానాకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే అత్యధికంగా నిలిచింది. ఈ మేరకు దీనికి సంబంధించి ప్రభుత్వానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆదాయ, వ్యయ వివరాలను సమర్పించారు. పన్నుల ఆదాయం కింద ఖజానాకు జూన్‌లో 12,190 కోట్ల రూపాయలు, జూలైలో 9,965 కోట్ల రూపాయలు చేరాయి. ఇక ఈ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి అగస్టు వరకూ 5 నెలల కాలానికి 57,772 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. ఇది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే 35 శాతం ఎక్కువ. ?ఇందులో జీఎస్టీ ద్వారా రూ.20,500 కోట్లు, అమ్మకం పన్ను ద్వారా రూ.13,487 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుండి రూ.6,390 కోట్లు, మద్యం ద్వారా రూ.7,806 కోట్లు, పన్నుల రూపంలో కేంద్రం నుండి రూ.6,220 కోట్లు రాగా, ఇతర పన్నుల ద్వారా రూ.3,316 కోట్లు, సమకూరాయి. అలాగే కేంద్రం గ్రాంటుల రూపంలో ఇంత వరకూ రూ.2,447 కోట్లు వచ్చాయి. ఈ ఐదు నెలలో ప్రభుత్వం రూ.29,499 కోట్ల రుణాలు సేకరించగా, బడ్జెట్ అంచనాల్లో ఇది 60 శాతంగా ఉంది. కాగా అగస్టు నెలాఖరు వరకూ రూ.85,467 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకు రూ.18,152 కోట్లు, అప్పులు, వాటి వడ్డీ చెల్లింపులకు రూ.10,497 కోట్లు, సబ్సిడీలకు రూ.5,398 కోట్లు వ్యయం చేసింది.

# ట్రోలింగ్ చేస్తే సహించం

కెటిఆర్‌ను హెచ్చరించిన మంత్రి కొండా సురేఖ

నీ చెల్లిపై మేం ట్రోల్ చేశామా? అంటూ భావోద్వేగానికి గురైన మంత్రి

కెటిఆర్ క్షమాపణ చెప్పకపోతే తగిన చర్యలుంటాయని హెచ్చరిక




**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఖబద్దార్ కెటిఆర్..!! ఖబద్దార్ కెసిఆర్ ఇక నాపై సోషల్ మీడియాలో పోస్టులుపెట్టి ట్రోల్ చేస్తే ఊరుకునేది లేదంటూనే భావోద్వేగానికి గురై కంట తడిపెట్టు కుంటూనే అటవీ పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ నీకు ఓ చెల్లి ఉంది కదా... ఆమె జైలుకు వెళ్లినప్పుడు మేం ఇలాగా ట్రోల్ చేశామా? అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై ఫైర్ అయ్యారు. మహిళలంటే కెటిఆర్‌కు చులకన అని బిఆర్ఎస్ పార్టీ లోని ఉన్నపుడు తనను ఇలాగే అగౌరవపరిస్తే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని తెలిపారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్‌పై సైబర్ క్రైం అధికా రులకు ఫిర్యాదు చేశామని ఇకపై ట్రోలింగ్ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మెదక్‌లో రఘునందన్ మాలను మెడలో వేసిన సంఘటన అంశాలను ఆమె వివరిస్తూ నేను ఇన్‌చార్జి మినిస్టర్‌గా మెదక్ జిల్లాకు వెళ్లాను, ఎంపి రఘునందన్ చేనేత సమస్యలు చెప్పి గౌరవంగా చేనేత మాల నా మెడలో వేశాడు. ఆ మాల వేసేప్పుడు దాన్ని పరీక్షగా చూశాను.. చేనేత వృత్తుల వారికి సంబంధించిన గౌరవప్రదమైన నూలు అది అని ఆమె భావోద్వేగానికి గురై కంటడిపెట్టు కున్నారు. పద్మశాలి కుటుంబంలో పుట్టిన ఆడపడుచుగా ఆవేదనకు గురువతున్నాని ఆమె అన్నారు. అధికారం కోల్పోవడంతో దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. చెప్పకోలేని విధంగా ట్రోల్ చేస్తున్నారని ఆవేదన చెందారు. బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు మాను కోవాలని హెచ్చరించారు. కెటిఆర్ క్షమాపణ చెప్పకపోతే బట్టలిప్పించి ఉరికిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# ఎవ్వరూ అధైర్య పడొద్దు

మూసీ బాధితులకు అండగా ఉంటాం

పరీవాహక ప్రాంతాల్లో మాజీ మంత్రులు కెటిఆర్, సబితాఇంద్రారెడ్డి పర్యటన

**హైదరాబాద్ (అత్తాపూర్) సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఎవ్వరూ అధైర్య పడ్డోదని అందరూ ధైర్యంగా ఉండాలని మూసీ బాధితులకు అన్ని విధాలుగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీమంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. సోమవారం



రాజేంద్రనగర్ పరిధిలోని మూసీ పరీవాహక ప్రాంతాలు అత్తాపూర్, హైదర్‌గూడ, కిషన్‌బాగ్‌లలో బీఆర్ఎస్ యువనేత కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధితులను మాజీ మంత్రులు కేటిఆర్, సబితాఇంద్రారెడ్డి పరా మర్శించి భరోసా కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. బాధి తులకు తమ పార్టీ కొండంత అండగా ఉంటుం దని భరోసా కల్పించారు. ఎవ్వరూ కూడా భయ పడోద్దని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటా మని అందరూ ధైర్యంగా ఉండాలని సుప్రీంకోర్టుకు పోవాల్సి వచ్చిన ప్రతి రూపాయి మీకోసం ఖర్చు చేస్తామని అన్నారు. అందరూ సంఘిటితంగా ఉండి పోరాడాలని కేంద్ర ప్రభుత్వం పైనే బీఆర్ఎస్ ప్రభుత్వం పోరాటం చేసి రైతు చట్టాలను వెనక్కి తీసుకునే విధంగా చేశామని వీళ్ల ఎంతని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైరాన్ని పెంపొందించుకోని ముందుకు సాగాలని సూచించారు. కొందరూ వచ్చి ముసి పరీవాహక ప్రాంతాల్లో ఉంటే మునిగిపోతామని పిచ్చి మాటలు చెబుతారని అలాంటివి ఎవి పట్టించు కోవద్దని అన్నారు. మూసీ బాధితుల కోసం ఎంత వరకైనా వెళ్తామని బాధితులను అదుకోవడమే తమ లక్ష్యమని మీరు ఎప్పుడు పిలిచిన వెంటనే వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పటోళ్ల కార్తీ రెడ్డి, బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia

మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండరు ప్రకటన నం. 62 నుండి 63_DRM_W_HYB తేది: 27.09.2024** PUB/0962

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ వారు ఈ క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా **22.10.2024** యొక్క 15.00 గం. వరకు బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: 62_DRM_W_HYB పనిపేరు : HYB Div:- గద్వాల్:- 700x15 మీటర్ల యొక్క ఉపరితలం ప్లాట్ ఫారం సిసి వేయడం చే ప్లాట్ ఫారం ఉపరితలం యొక్క అభివృద్ధి. **సుమారు విలువ :** (రూ) 60487399. **బయానా :** (రూ) 452400.

టెండర్ నం.: 63_DRM_W_HYB పనిపేరు : A) HYB Div:- మగనూర్ - ప్లాట్ ఫారం మొత్తం కవర్ చేసే ఎనిమిది హైమాస్ట్ లైట్లు మరియు అప్రోచ్ రోడ్ (BT) మరియు ప్లాట్‌ఫం ఉపరితలంపై BT ఏర్పాటు. B) HYB Div-KSN-DKC సెక్షన్-మగ్నూర్ రైల్వే స్టేషన్ వద్ద ప్రతిపాదిత గుడ్స్ షెడ్స్‌తో కనెక్షన్‌లో ప్రస్తుత బ్రిడ్జి నం.39 మరియు 40 యొక్క ప్రతిపాదిత విస్తరణ. **సుమారు విలువ :** (రూ) 64142305. **బయానా :** (రూ) 470700.

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** దర్శించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, హైదరాబాద్.

**టి-నోటీసు నం. 09-Mech-PAINT-TPTY-24-25 తేది: 28.09.2024** PUB/0970

భారత రాష్ట్రపతి రఫున చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజీ మరమ్మతు షాప్, తిరుపతి, దక్షిణ మధ్య రైల్వే వారు పేరొందిన కాంట్రాక్టరుల నుండి క్రింది పని నిమిత్తం IREPS ద్వారా బహిరంగ టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం: టెండర్ ప్రకటన నం: 09-మెక్-పెయింట్-TPTY-24-25 తేది: 28.09.2024. పని వివరణ : "S.C. రైల్వే, తిరుపతి, క్యారేజీ రిపేర్ షాప్ వద్ద" ICF, MEMU కోచ్‌లకు "బయట పెయింటింగ్, అంతర్గత పెయింటింగ్, స్క్రీన్ పెయింటింగ్ మరియు లెటరింగ్. **అంచనా విలువ (రూ) :** 24,72,001.08/- (రూపాయలు ఇరవై-నాలుగు లక్షల డెబ్బై-రెండు వేల, మరియు ఒకటి మరియు ఎనిమిది పైసలు మాత్రమే). **బిడ్ సెక్యూరిటీ (రూ):** 49,500/- (నలభై తొమ్మిది వేల అయిదువందలు మాత్రమే). **టెండర్ ఫారం ధర (రూ) :** 0 (దయచేసి క్రింది నోట్:1 రిఫర్ చేయండి). **పూర్తి చేయు కాలం :** పని ప్రారంభ తేదీ నుంచి 04 నెలలు.

గమనిక : GCC2022 యొక్క పార్ట్-I పేరా నం.3 ప్రకారం, టెండర్‌దారులందరికీ ఇ-టెండర్ ఫారాలు ఉచితంగా ఇవ్వబడతాయి. అందువలన టెండర్ డాక్యుమెంట్‌లో టెండర్ డాక్యుమెంట్ ధర పేర్కొనబడలేదు.

క్ర.సం. 01 వివరణ : టెండర్ బాక్స్ యొక్క ముగింపు సమయం : 11.00గం. తేది: 14.10.2024.

చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ CRS, తిరుపతి.

**టెండర్ నం. GTL-EM-24-2024-25 తేది: 30.09.2024** PUB/0971

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు ఈ క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం: GTL-EM-24-2024-25 పనిపేరు: గుంతకల్ డివిజన్- ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు : 1) శాంతినగర్ వద్ద 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం గల RCC ట్యాంక్ (ii) V. V. నగర్ క్లబ్ DSC షెడ్, ట్విన్ లాన్ వద్ద ఒక్కొక్కటి 1.00 లక్షల లీటర్ సామర్థ్యం వున్న GRP ట్యాంక్ - 4నం.లు. (iii) ADEN /SW/GTL లో రైల్వే ఆసుపత్రి వద్ద 2.00 లక్షల లీటర్ సామర్థ్యం సబ్-డివిజన్-విద్యుత్ ఏర్పాట్లు. 2(1) స్టేషన్‌లో 2.25 లక్ష సామర్థ్యం వున్న RCC ట్యాంక్ -కృష్ణా ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు. ii) నల్వార్-50000 లీటర్ GRP ట్యాంక్ మరియు iii) రాయచూర్-2.25 లక్షల లీటర్ సామర్థ్యంతో స్టేషన్‌లో RCC ట్యాంక్ మరియు 50000 లీటర్ సామర్థ్యం వున్న GRP ట్యాంక్ ADEN/RC క్రింద GLR దగ్గర. సబ్ డివిజన్-విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు విలువ (రూ) :** 5324080.56. **బయానా (రూ) :** 106500.

ముగింపు తేదీ, సమయం : 23-10-2024 15.00గం. వద్ద.

టెండర్ బిడ్డింగ్ కొరకు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క ఏ సవరణ అయినా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడతాయి.

గమనిక : ఇ-టెండర్‌లో బిడ్/పాల్గొనడానికి టెండర్‌దారుడు చెల్లుబాటు కలిగిన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) తప్పక కలిగి వుండవలెను

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ నిర్వహణ, గుంతకల్.

A1236

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



MINISTRY OF SOCIAL JUSTICE & EMPOWERMENT GOVERNMENT OF INDIA

ALIMCO



"మా సీనియర్ సిటిజన్లకు సంతోషకరమైన మరియు అవాంతరాలు లేని జీవితాన్ని అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది"

- శ్రీ నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**రాష్ట్రీయ వయోశ్రీ యోజన ద్వారా సాధికారత**

**రాష్ట్రీయ వయోశ్రీ యోజన కింద సీనియర్ సిటిజన్లకు సహాయక పరికరాల పంపిణీ**

సీనియర్ సిటిజన్ల కోసం భారతదేశం అంతటా 51 పంపిణీ శిబిరాలను నిర్వహిస్తోంది

గుర్తించిన 21000 మంది లబ్ధిదారులకు శిబిరంలో సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు

రాష్ట్రీయ వయోశ్రీ యోజన కింద 110550 పరికరాల పంపిణీ

ఘనమైన వీరి సమక్షంలో

**DR. వీరేంద్ర కుమార్**
గౌరవనీయులైన సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రివర్యులు, భారత ప్రభుత్వం

**SH. బి. ఎల్. వర్మ**
గౌరవనీయులైన సామాజిక న్యాయం మరియు సాధికారత సహాయ మంత్రివర్యులు, భారత ప్రభుత్వం

వాస్తవంగా

మంగళవారం, 1వ అక్టోబర్ 2024న ఉ.11:30 గం.లకు

వేదిక

డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, జనపథ్, న్యూఢిల్లీ

51 జిల్లాల గురించి సమాచారం కోసం QR కోడ్‌ని స్కాన్ చేయండి

సీనియర్ సిటిజన్ల కోసం టోల్ ఫ్రీ నేషనల్ హెల్ప్‌లైన్ 14567

మరింత తెలుసుకోవడానికి, https://socialjustice.gov.in/కు లాగిన్ చేయండి

సోషల్ మీడియాలో అనుసరించండి / సామాజిక న్యాయం మరియు సాధికారత విభాగం

cbc38101/13/0018/2425

వార్త

కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పని చేయొద్దు,
అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్

# జ్వరాల వలయంలో ప్రజారోగ్యం

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ఇప్పటికే గత ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నో లక్షల కోట్లు ప్రజారోగ్యంపై వెచ్చించినా,వెచ్చిస్తున్నా లక్ష్యానికి కనుచూపుమేరలోకి కూడా చేరుకోవడం లేదు. అధికార లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా దాదాపు నలభై ఏడు కోట్ల మందికిపైగా మందులు అందుబాటులో లేవు. దేశంలో దిగువ మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. అది యేడాదియేడాదికి పెరిగి కుటుంబాలపై మోయలేని భారం పడుతున్నది. ఈ మందుల్లో కూడా నాసిరకం, నకిలీవి పెరిగి జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకు పైగా రకాల మందులు నమోదై ఉంటే రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రమాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నాసిరకం మందులు కొత్తగా ఇప్పటికిప్పుడు పుట్టుకురాకపోయినా, ఎప్పటినుంచో ఉన్నా ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ ఆనాడే తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. ఈ నాసిరకం మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అటుంచి వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థం కాక మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. అసలు వైద్య,ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. హైదరాబాద్‌తోసహా ఎన్నో నగరాలు జ్వరాల బారినపడిన రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటా దాదాపు నలభై కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికార లెక్కలప్రకారమే ఈ యేడాది దాదాపు రెండులక్షలకుపైగా కేసులు నమోదైనట్లు సమాచారం. రాష్ట్రాలవారీగా చూస్తే కేరళలో అధికకేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా భారీసంఖ్యలోనే ఈ వ్యాధిబారిన పడుతున్నారు. ముందుగా గుర్తించిన వారు సకాలంలో చికిత్స చేయించుకోగలిగితే బయటపడగలుగుతున్నారు. వ్యాధిముదిరిన తర్వాత ప్లేట్‌లెట్స్ పడిపోయి బలహీనత ఆవరించి ప్రాణాలు పోతున్న సంఘటనలు కూడా తరుచుగా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. సకాలంలో వ్యాధిని గుర్తించలేకపోతున్నారు. తెలుసుకునే సరికి ప్రాణాలకు ముప్పువస్తున్నది. వైద్యం విషయంలో కూడా స్పష్టత లేదనిచెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన టీకా, ఔషధం లేకవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక ఈ వ్యాధితో పాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనేది నిర్వివాదాంశం. దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీసవైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు రోజురోజుకు పెరిగిపోతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. అలాంటివారు చిన్నచిన్న ఆపరేషన్లకు కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితులు అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభై ఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలులేవనే విషయం వెలుగు చూసింది. అలా వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో పంతొమ్మిది శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు బయటపడింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒకరు ఉండాలి. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు సమాయత్తం కావాలి.

“


కోరకుండానే పరులను
కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల
స్వభావం.



సిసి కోల్టన్

“

చెడును విస్మరించి మంచిని
సంస్కరించి సంరక్షించుకోవడం
యోగ్యత లక్షణం.



వివేకానంద


# మేలైన తెలంగాణకు ‘గ్యారంటీ’ల దారి!

**ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదను చూసి దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు.! కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు. అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరు అని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



రావులపాటి సీతారాంరావు

ఈ సంవత్సరం డిసెంబర్ నెల వచ్చేసరికి తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం – రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడి ఏడాది కాలం నిండుతుంది. ఈ సంవత్సరంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జయాపజయాలు సమీక్షించుకోవాల్సిన అవసరం ప్రజలకూ, పార్టీలకూ ముఖ్యంగా ప్రభుత్వంలోని వారికి, ప్రతిపక్షాలకు ఏర్పడటంలో విస్మయం చెందాల్సిన అవసరం లేదు! కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో నెగ్గి, భారతీయ రాష్ట్రసమితి (బిఆర్‌ఎస్)ని తొలగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది! తొమ్మిది సంవత్సరాలకు మించిన పదవీకాలం బిఆర్‌ఎస్ పార్టీకి ముగిసినట్లయింది. తెలంగాణ ఏర్పాటు తమ పార్టీ వలనే జరిగిందని కెసిఆర్ చెప్పుకోవటంలో ఎవరూ తప్పుబట్టలేని రోజులవి! నిర్విరామకృషితో ఎత్తుకుపైయెత్తులు వేస్తూ ఎవరూ ఊహించని రీతిలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి జెండాని ఏ పార్టీ అందుకోలేని రీతిలో పైపైన ఎగరేయటం వల్లనే తెలంగాణ రాష్ట్ర పుట్టుక ఏర్పడిందని సామాన్యుడు గూడా నమ్మాడు! తిరుగులేని నాయకుడిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్‌ను కీర్తించే రోజులొచ్చినవని చాలామంది అనుకున్నారు గూడా! కాని రాజకీయాలూ,రోజులూ అనుకున్న రీతిలో నడవకపోవటం, సర్వసాధారణంగా ఏర్పడే అనుభవాలు రాజకీయ నాయకులు గుర్తించకపోవటంవల్లనే వారు ఊహించని విధంగా మార్పులు సంభవిస్తాయి! అలాంటిమార్పే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు. కనుమరుగైన మాట తెలంగాణా ఇచ్చింది సోనియా గాంధీ అన్నది తెరముందుకు కాంగ్రెసు పార్టీ దిగ్విజయంగా తీసుకొని వచ్చి, ఎన్నికలలో తమ జెండాను విజయవంతంగా రెపరెపలాడించటంతో కాంగ్రెసు మరొక్కసారి ప్రభుత్వంలోకి దూసుకొనిరావటం చాలామంది ఊహించని విషయమే! అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెసు పార్టీ గ్యారంటీ అన్నపదాన్ని అద్భుతంగా వినియోగించుకొని తాముయిచ్చే ఎలక్షన్ వాగ్దానాలను‘గ్యారంటీ’ల రూపంలో కూర్చి ప్రజలలోకి వదలటంతో ఆ బాణం పనిచేసి విజయాన్ని కాంగ్రెసుకు వరంగా మార్చింది. బిఆర్‌ఎస్ పార్టీ సామాన్యజనానికి క్రమేపీ పాలనలో అందుబాటులో లేకపోవటం శాపంగామారింది. అభివృద్ధి పథకాలుకొన్ని మొదటి అయిదు సంవత్సరాల పాలనలో కనపడటంతో, మరోమారు ప్రజలు బిఆర్‌ఎస్‌కు పట్టం కట్టారు. కాని వారి ఆశలు అడియాసలవుతున్నాయన్న భావన క్రమేపీ పెరగటంతో అధికారం ఆ పార్టీ నుంచి దూరమయింది. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెసు వాగ్దానాన్ని తెలంగాణ ప్రజలు నమ్మారు. ప్రగతిభవన్ పేరు జ్యోతీరావుపూలే ప్రజాభవన్‌గా మార్చటం, అంతకుమునుపు అందని సౌధంగా భావించిన ఆ భవనం ప్రజలకు తమ కష్టాలు ప్రభుత్వపరంగా చెప్పుకొనేందుకు అందుబాటులోకి రావటం, రేవంత్‌ప్రభుత్వం ఏర్పడిన మొదటి కొన్ని రోజులలోనే సంభవించటంతో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఇనుమడించింది. ఎన్నికలవాగ్దానాలు ఫలిస్తాయి అని,ప్రజల ఇక్కట్లు, కోరికలు ఈప్రభుత్వం తీరుస్తుందన్న నమ్మకం ఈమార్పుతో ప్రజలకు బలంగా ఏర్పడింది. అందుకనే ఈ ప్రభుత్వాన్ని అందరూ తెగ పొగిడారు. మొదట్లో కల్పించిన విశ్వాసం అలాంటిది! హైద్రాబాద్‌లో ఆగస్టు 9నాడు (ఈ సంవత్సరం) సిటిజన్స్ గ్రూప్స్ జరిపిన సమావేశంలో తెలంగాణ ప్రజలఫిర్యాదులను ఏ విధంగా ప్రభుత్వం పరిష్కరిస్తున్నది, ఎలాంటి లోపాలున్నాయి అన్న విషయాలను చర్చించినట్లు మీడియాలో కథనాలు,వ్యాసాలు వచ్చాయి!ప్రజాపాలన వేదిక అనుకున్న విజయాన్ని సాధించ



లేకపోవటం గురించి తెలంగాణ ముఖ్యమంత్రిని తర్వాత కలిసి ఆయన దృష్టికి తీసుకొనిరావటంతో ఈ విషయంలో చూపించిన శ్రద్ధ, ఏవిధంగా తన ఆఫీసులోని ప్రత్యేక టీమ్ విషయంలో పద్ధతిప్రకారం ఫిర్యాదులను మానిటర్‌చేయటంతో పాటు ‘టైమ్‌బౌండ్’ యాక్షన్ ప్లాన్‌రిపోర్టులతోముందుకు సాగుతుందని, సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదని ఆయన చెప్పటంతో సంతృప్తి చెందినట్లు వార్తలు వచ్చాయి! వార్తా ప్రసారాలు బాగా అభివృద్ధిచెందిన ఈ ఆధునిక యుగంలో ప్రజలకు అన్నివిషయాలు –అంటే కొన్ని నిజాలూ, కొన్ని అసత్యాలూ, కొన్ని కావాలని కల్పించిన వార్తలు త్వరితగతిన తెలుస్తున్నాయి! అందుకనే ప్రజాభిప్రాయాలు మన్నించే ప్రభుత్వాలూ, పాలకులూ, ప్రజలు ఏసమస్యలతో బాధపడుతున్నారు,ఎందుకు ప్రభుత్వాలుపరిష్కరించలేకుండా వున్నాయి అన్నఅంశాలలో సాధ్యమైనంత తొందరగా సమాచారాన్ని అందుబాటులో వున్న అనేకమాధ్యమాల ద్వారా ప్రజలకు అందించినప్పుడు నిజానిజాలు తెలుసుకోగలుగుతారు.సందేహాలను నివృత్తి చేసుకుంటారు.రుణమాఫీలాంటి గ్యారంటీలలో పొందుపర్చి ఎన్నికలలో లబ్ధిపొందిన ప్రభుత్వం, లబ్ధిదారులకు,ఆశిస్తున్న వారికి కచ్చితమైన సమాచారాన్ని జిల్లాలవారీగా అవసరమైతే గ్రామాలవారీగా తెలియపరిస్తే, ప్రభుత్వ సాధకబాధకాలు గూడా అర్థంచేసుకోగలరు! మంచి జరుగుతున్నప్పుడు అనవసర అపోహలను సాధ్యమైనంత దూరంగానే వుంచుతారు. రాజకీయాలను తేలిగ్గా అర్థంచేసుకొనే శక్తిని మనదేశంలో ప్రజాస్వామ్యం సామాన్యలకు గూడా ప్రసాదించింది! ఇంతకుమునుపు తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఇతర రాష్ట్రాలలో గూడా పాలకులు ప్రజలను, వారి బాగోగులను, దూరం చేసుకోవటం చేత ఎన్నికలలో మూల్యంచెల్లించారు.తెలంగాణలో హైడ్రా కార్యక్రమాలు గాలి దుమారాన్ని రేపుతున్నాయి. ఇప్పటికే రాజకీయాలు హైడ్రాను చుట్టుముట్టుతున్నాయి. నిజానికి హైడ్రా పేరులోనే (హైద్రాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్,ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ఆ సంస్థ నిర్వహించే విధులను పొందుపర్చారు.అక్రమ కట్టడాల తొలగింపులు, జలపరీవాహక ప్రాంతాలను ఆక్రమించుకొని బఫర్ జోన్‌లలోగూడా పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ కట్టడాలు జనాలకు అందాల్సిన జలాల కోసం,పర్యావరణకు సంబంధించిన అడ్డాలను తొలగించటాన్ని ఎవరూ కాదనరు! కానీ ఈ కార్యక్రమాలు చేపట్టి,అలాంటి వాటిని ఆమోదించి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వాధికారులపై చర్యలుతీసుకుంటున్న దాఖలాలు స్పష్టంగా ప్రజలకు తెలియాలి! బీదలు ఏర్పరుచుకున్న చిన్నచిన్న కట్టడాలను తొలిగించే అవసరం ఏర్పడినప్పుడు వారికి ప్రభుత్వం గృహవసతులు కల్పించక తప్పదు. ఏ విధానమైనా లిటిగేషనుతో కోర్టు పరిధిలోకి వచ్చినప్పుడు ఆలస్యం అనివార్యమవుతుంది. చివరకు మధ్యలోనే చర్యలు ఆపేయాల్సిన పరిస్థితులు గూడా ఎదురుకావచ్చు! ప్రణాళికాబద్ధంగా, ముందుచూపుతో ప్రభుత్వాలు చేసే మంచి పనులు,రాజకీయంగా అడ్డగించినా, ప్రజలకు లాభాలు చేకూరినప్పుడు అలాంటి ప్రయత్నాలు కొన్నాళ్లే సాగుతాయి! ప్రజలు ప్రభావితం కాకుండా చూసే బాధ్యత గూడా ప్రభుత్వానిదే! ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిపదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదనుచూసి దెబ్బతీసే ప్రయత్నంచేస్తారు. కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు.అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.అది సాధ్యపడే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిరూపించుకోగలిగితే తెలంగాణకు ఉజ్వలభవిష్యత్తు ఇచ్చిన నాయకుడిగా ప్రజల జ్ఞాపకాల్లో వుండిపోతారు! ●

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవనరేఖలు.‘ఎండుటాకును చూసి పచ్చుటాకు నవ్వింది’ అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టునుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడేపచ్చుటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదా! అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరిదశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి,మనిషి శరీరం రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. యవ్వన దశలోవారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటితరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తిచేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతితీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘసెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికి ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా యేటా అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుకుంటున్నారు.1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతియేటా అక్టోబరు 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఇప్పుడు 60యేళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60యేళ్లు ఆపైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరుపడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయ్యేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. తన కుమారులను, కుమార్తెలను, మనుమళ్లకు,ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికలను,కొన్ని మార్గదర్శకాలనుప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసంపోషణ,సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్లమేర ఉంటారని అంచనా.వీరిలో సుమారుకోటిన్నర మందికిపైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధికమవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులున్న దేశంగా చైనా మొదటిస్థానంలో ఉంది. ఇక్కడ 60 యేళ్లకుపైబడినవారు 16.7కోట్ల మంది, 80 యేళ్లకు పైబడిన వారు పదిలక్షల మందిఉన్నారు. 80 యేళ్లకుపైబడిన వారి ‘సూపర్ సీనియర్ సిటిజన్స్’ అంటారు. జపాన్‌లో నూటికి 30శాతంమంది 60యేళ్లు పైబడినవారు ఉన్నారు. 2050 నాటికి 64దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయట. అంటే వృద్ధుళ జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మనదేశంలో వృద్ధుల జనాభా 30కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. ‘హెల్పేజ్ ఇండియా’ అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత.వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలేకాదు, ఆర్థిక,సామాజిక సమస్యలు వారిని చుట్టుముడుతాయి. 60యేళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవసారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ●

# మానవతా వాదమే జాషువా తత్త్వం



డాక్టర్ కత్తి పద్మారావు

మహాకవి గుర్రం జాషువా1895 లో జన్మించారు. ఇది 129వ జయంతి. ఆయన పుట్టి ఇప్పటికి129 ఏళ్ళు అవుతున్నా, ప్రజలు ఆయన్ని వేనోళ్ళ కొనియాడుతున్నారు. కారణం ఆయన మహాకవి. నిజానికి 1960–70 దశకాల్లో కవితాపరంగా మహాకవి గుర్రం జాషువాకుమంచి ప్రశస్తివుండేది. జాషువా పద్యాలకు ప్రజల్లోకి చొచ్చుకుపోయే గుణముండేది. జాషువా కిముందు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులు తమ అవధానాల ద్వారా ప్రజల్లోకి పద్యాన్ని తీసుకువెళ్లారు. పద్యాన్ని ఆశువుగా చెప్పటం అలవాటు చేశారు. పద్యం వీధుల్లోకి వచ్చింది.మహాకవి జాషువా తండ్రివీరయ్య యాదవుడు. ఆయన ఆ రోజుల్లో క్రైస్తవమతంతీసుకొన్నాడు. క్రైస్తవ మిషన్‌స్కూల్లోనే చదివాడు. ఆ సందర్భంలో మాదిగ కులానికి చెందిన లింగమాంబను వివాహం చేసుకొన్నాడు. ఈ కులాంతర వివాహాన్ని యాద వులు అంగీకరించలేదు. ఆయన బైబిల్ ట్రైనింగ్ పూర్తిచేసి వినుకొండలో పాస్టర్‌గా చేరాడు. మహాకవి జాషువాకి క్రైస్తవనామం పెట్టడమే గాక, జాషువా తమ్ముడికి కూడా ఇశ్రాయేలు అనే పేరు పెట్టారు. తండ్రి ‘వీరయ్య’ వేదవు నిగా గొల్లసుద్దులను అభ్యసించిన గాన గంధర్వుడు. డా. బి.ఆర్.అంబేద్కర్ 1891లో పుట్టగా జాషువా 1895లో పుట్టాడు. వర్ణాంతుడైన మహాకవి జాషువాకు కుల జాడ్యం లేదు. ఆయన కుల నిర్మూలనావాది. ఈయనకు మత ఛాందసత్వం కూడాలేదు. ఆయన మానవతావాది. ఇకపోతే, భారతదేశమంతటా వ్యాపించి వున్న కొద్ది కులాల్లో యాదవకులం ఒకటి. వేర్వేరు రాష్ట్రాల్లో ఈ కులానికివేర్వేరు పేర్లున్నాయి. ప్రాచీనకాలంలో భారతదేశమంతటా వీరి ముఖ్యవృత్తి గో పాలన. ఈ వృత్తినిబట్టి వారికి “గోలా” అనే పేరు వచ్చింది. ఉత్తర భారతదేశంలో ఇప్పటికీ వీరినిగోలా అనే పేరుతోనే పిలుస్తున్నారు. ఈగోలా పదమే తెలుగులో “గొల్ల” అయింది. ఆంధ్రదేశంలోని అన్ని నగ రాల్లోనూ, పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ కొద్దో గొప్పో యాదవులున్నారు. వీరు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదేమో. ఆంధ్రదేశంలో యాదవులను “గొల్లలు” అని పిలుస్తున్నారు. ఈ పదం “గో పాల” శబ్దం నుంచి వచ్చింది. గోపాల, గోల,గొల్ల అయింది. కళింగాంధ్రలో వీరిని“కోనారి” అని గూడా పిలుస్తున్నారు. ఆంధ్రదేశంలోని యాదవులకు ప్రత్యేకమయిన చరిత్ర, సంస్కరణలున్నాయి. వీరిలో అనేక శాఖలు వాటికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతులున్నాయి. ప్రత్యేకమైన ఇంటి పేర్లు, గోత్రాలు, వృత్తులు కులదేవతలు, ఆ కులదేవతలకు ప్రత్యేకమైన ఆరాధ్య పద్ధతులు,జాతరలు, ఉత్సవాలు, కొలువులు మొదలైనవి ఉన్నాయి. ప్రత్యేకంగా యాదవులకున్నంత కుల విజ్ఞానం మరే కులానికీ లేదు. యాదవులది భారతదేశంలోనే గొప్పజాతి. జానపద కళలను పోషించడంలో ఆరితేరినవారు. గంగిరెద్దు ఆటను నడపడంలో వారు దిట్టలు. యాదవుల సంస్కృతి, మాదిగల జీవన సంస్కృతి రెండూ జాషువాలో ప్రతిఫలించినాయి. తండ్రి వీరయ్య ప్రభావం, తల్లి లింగమాంబ ప్రభావంతో రూపు దిద్దుకున్న ‘గొప్ప శిల్పమే’ గుర్రం జాషువా. నిజానికి యాదవుల వేషభాషలు తెలుగు సంస్కృతికి పెట్టని కోటలు. ఒకసారి వేషభాషణలు చూద్దాం. యాదవులు ధరించేదుస్తుల్లో, అలంకరించుకునే తీరులో విశిష్టత ఉంటుంది. అడవుల్లో గొర్రెలు, మేకలు, పశువులను మేపుకుంటూ చెట్లల్లో పుట్టల్లో తిరిగే యాదవులు సంచారజీవులు. ఒంటినిండా బట్ట కట్టుకొని జీవాలను మేపడం సాధ్యపడదని అనుభవ సారం చేతిలో దుడ్డుకర్ర, గొడ్డలి,బొడ్లో చెకుముకిరాయి, నడుముకు కీలుకత్తి, తిత్తిలో నీళ్లు,భుజాన గొంగడి గొల్లలకు రాత్రింబవళ్లూ వెన్నంటి ఉండేనేస్తాలు.రోజువారీ జీవనానికి ఇవి యాదవులకు స్వయంసమృద్ధినిచ్చే వాస్తవాలు. చేతులకు దండకడియాలు, పొంచి, ముంజేతికడియం, కొనుకపోగు, నెత్తికి రుమాలు, వెండి టాకులు, బుర్రమీసాలు, కాళ్లకు కిర్రుచెప్పులు ఇది యాదవ పురుషుల వేషం. స్త్రీలు కొన్ని ప్రాంతాల్లో కుడిపైట వేయడం, గోచిపెట్టుకోవడం రివాజు. కాళ్లకు పట్టాగొలుసులు, కడియాలు,చెవులకు, నడుముకు బంగారునగలతో అలంకరించుకుంటారు.యాదవుల్లోని ఒక శాఖసదనపు గొల్ల స్త్రీలు రవికలు ధరించరు. కొంగు కప్పుకుంటారు. ఇది ఆదివాసీ గిరిజన సంస్కృతికి నిదర్శనం.నిజానికి భారతదేశ వ్యాప్తంగా ఎక్కువ పరిపాలన చేస్తున్నారంటే వారు శ్రమ జీవులు. దళితులు శ్రమజీవులే. ఆ శ్రమజీవులచైతన్యధారల నుండి ఉద్భవించిన వాడే మహాకవి జాషువా. మహాకవి జాషువా పుట్టింది వినుకొండ దగ్గరలోని చాత్రగడ్డపాడు. చాత్రగడ్డపాడు అడవి, కొండ,నది వున్న ప్రాకృతిక ప్రదేశం, అక్కడ ప్రకృతి సౌందర్యాలు వెల్లివిరుస్తుంటాయి. ప్రకృతి కవికి జీవన సౌందర్యాన్ని అందిస్తుంది. మహాకవి జాషువాలో ప్రకృతి సౌందర్యాలు, ప్రకృతి విన్యాసం, ప్రకృతి అంతరంగం, ప్రభాసిస్తుంటాయి.జాషువా కవిత్వం మొత్తం కూడా నదీ, కొండ, అడవితో విలసిల్లుతూ వుంటుంది. ఆయన ప్రకృతిలో పుట్టి,ప్రకృతిని కృతిగా మరల్చిన గొప్పమహాశిల్పి. ఆయన గొప్ప చిత్రకారుడు,ఆయన ధీరోదాత్తుడు,ధీరశాంతుడు కూడా. ఆయన ధీరలలితుడు కూడా. అందుకనే ఆయన కవిత్వంలో ఒక మహోజ్వల జీవన సౌందర్యం వెల్లివిరుస్తుంటుంది. జాషువా కవిత్వంలో మూలాలు గట్టిగాఉన్నాయి. ఎందుకంటే తల్లిదండ్రులు, కథ,ఊరు నేపథ్యం, సామాజిక స్థితులు చారిత్రాత్మకమైనవి. అందులో నుంచే కవి వచ్చాడు కాబట్టి, కవి విశ్వజనీనమైన కవిత్వం రాయగలిగాడు. కవి వర్ణాంతరుడు. అందువల్లే కులనిర్మూలన చెప్పగలిగాడు. కవి మతాంతరుడు. అందుకే మతాధిపత్యాన్ని నిరసించాడు. కవిసత్యవాక్య పరిపాలకుడు. అందుకే తన కవిత్వంలో సత్యం తొణికిసలాడింది. అందుకనే జాషువా కవి జన్మించిన 128 సంవత్సరాలు దాటుతున్నా ఆయన మన ముందు నవయుగ చక్రవర్తిగా నిలబడి ఉన్నారు. ●

# ప్రజావాక్కు



## క్లీన్ సిటీగా నగరం

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే భావనతో ఇటీవల తెలంగాణాప్రభుత్వం గోడలమీద రాతలను వాల్ పోస్టర్స్‌ను నిషేధించింది. దీన్ని ఉల్లంఘిస్తే ఫైన్ వేస్తామని తెలిపింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అలాగే బ్యానర్ ఫ్లెక్సీలపై కూడా చర్యలుతీసుకోవాలి. గత ప్రభుత్వం బ్యానర్ ఫ్లెక్సీలపై నిషేధం విధించింది. కానీ నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. పండుగల నేపథ్యంలో ఈ బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తాయి. వీటివల్ల కాలుష్యం పెరుగుతుంది. నగరంలో బహిరంగ మూత్రవిసర్జనను గుట్కా పాన్ సిగరెట్ల నిషేధాలపై కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. ఇందుకు ప్రజలు సహకరించాలి. రోడ్లపై చెత్తను వేయకూడదు. వీలైతే మొక్కలను నాటాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## సాంకేతిక లోపాలు సరిచేయాలి

ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి రెండేళ్లక్రితం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఫేషియల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. వాస్తవానికి బయోమెట్రిక్ విధానంతో పోల్చుకుంటే ఈ విధానమే సౌకర్యంగా ఉంది. అయితే దీనిలో తరుచుగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. రెండు,మూడు రోజులకొకసారి ఈయాప్‌ను అప్డేట్ చేయాల్సి వస్తోంది. అప్డేట్ చేసినప్పుడల్లా ఏదో ఒక కొత్త అంశాన్ని దీనిలో ప్రవేశపెడుతున్నారు. అప్డేట్ అయిన సమయంలో కొన్ని ఫోన్లలో హాజరు పడటంలేదు. అదే విధంగా ఉదయం సెలవు పెట్టి, మధ్యాహ్నం బడికి వచ్చే వారి వివరాలు కూడా హాజరు కాని జాబితాలో చూపిస్తున్నారు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## సౌకర్యాలు కల్పించాలి

పొట్టకూటికోసం వలసకార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. రెక్కాడితేకానీ డొక్కాడని ఈ భవన కార్మికులకు ఉపాధి కరువయిందంటేఅతిశయోక్తికాదు. ఏపూటకాపూట శ్రమించి, ఉదరం నింపుకునే వీళ్లకు సౌకర్యాలు చాలా దూరం. అంతేకాకుండా చేసే పనుల్లో దమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యపాలవుతుంటారు. ఎక్కువ పనిదినాలు, సొంతిళ్లతోపాటు రేషన్ హెల్త్, లేబర్ కార్డులు, షూ, చేతిగ్లౌస్‌లు, మాస్కులు అందించి ఆదుకొని వీరి జీవితాల్లో వెలుగు నింపాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## దేవాలయాల్లో రాజకీయాలు వద్దు

తిరుమల లడ్డు అంశంపై సవాళ్లు, ప్రతిసవాళ్లు, ప్రమాణాలు కాదు కావలసింది ప్రజలకు నిజం తెలియాలి. అంతేకాని పవిత్రమైన దేవాలయాల్లో వికృత చేష్టలు చేయడం వల్ల అన్యాయం న్యాయమైపోదు. మనపై వచ్చిన నిందలను న్యాయబద్ధంగా,నిజాయితీనినిరూపించుకోవాలి.ఎదురుదాడికి దిగుతూ ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారుమాట్లాడటం సమస్యను పక్కదోవ పట్టించడమే అవుతుంది. మానవ తప్పిదాల కోసం పుణ్యక్షేత్రాలను వేదికగా చేసుకొని రాజకీయం చేయడం తగదు. మనలో తప్పు లేనప్పుడు రాజకీయం చేయడం ఎందుకు? వాటిని న్యాయస్థానాలు చూసుకుంటాయి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తప్పు చేసినవారిని వదిలిపెట్టడని మనకు చాలాసార్లు రుజువైందని గుర్తుంచుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఉపాధ్యాయ పోస్టులను పెంచాలి

ఉభయ రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాలతోపాటు ప్రైవేటు పిజి కళాశాలల్లో నాన్ ఇంజినీరింగ్ పిజి నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. వీరిలో బిఇడి అర్హతతో ఉపాధ్యాయులుగా ఉద్యోగంరాని వారికి లెక్చరర్ ఉపాధి ఒక్కటే అవకాశం. సదరు ప్రభుత్వ కళాశాలల్లో జూనియర్, సీనియర్ అధ్యాపకుల నియామకాల్లో పోస్టుల సంఖ్య పెంచితే, వారి అర్హత పరీక్ష ద్వారా కొంత ఉపాధి దొరుకుతుంది. స్కాలర్‌గా అవకాశం తక్కువగా ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో చాలా తక్కువ వేతనానికి వీరు పనిచేయడం తప్పడం లేదు.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## ఏమో గుర్రం ఎగరావచ్చు!

హైడ్రా హైదరాబాద్‌లో సంచలనం సృష్టించినా పేదోడికి అన్యాయం జరుగుతుందని పెద్దఎత్తున ఉద్యమాల తుఫాన్ వచ్చేలా ఉంది. ఇదే అదను చూసుకొని ప్రతిపక్షాలు పేదోళ్లతో ఆలయి బలయి చేసుకొని సందర్భాన్ని వజ్రాయుధంగా మలచుకొని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరిచేసే అవకాశాలులేకపోలేదు. బఫర్ జోన్‌లో ఎఫ్‌టిఎల్ బడా బాబులకు అనుమతి ఇచ్చిన ఉన్నతాధికారులపై ఉక్కుపాదం మోపి కఠినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి అమ్మిన వారి నుండి భవనాలు కట్టిన వారినుండి ముక్కుపిండి వసూలు చేసి నిరాశ్రయులైనవారికినష్టపరిహారం ఇప్పించాలి.నిలువడానికి నీడకల్పించాలి.ఆక్రమించుకున్నపెద్దదొరల భవనాలుముందు కూల్చాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'ఒకదేశం ఒకే ఎన్నిక'కు కేంద్రం కసరత్తు



**మొత్తం 18 సవరణలకు కోవింద్ కమిటీ సిఫారసులు**

**పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఒకదేశం ఒకే ఎన్నిక అమలుచేసేందుకుగాను కేంద్రం వచ్చే శీతాకాల సమావేశాల్లో మూడు బిల్లులు ప్రవేశ పెడుతోంది. వీటిలో రెండు బిల్లులు రాజ్యాంగ సవరణకు ఉద్దేశించినవి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు దశలవారీగా ఎన్నికల నిర్వహణస్థానంలో ఏకకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈమేరకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన నివేదికను అందచేసిన సంగతి తెలిసిందే. కోవింద్ కమిటీ ఇప్పటికే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు సూచించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు మొదటి విడత ఆ తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించింది. ఇందుకోసం రాజ్యాంగానికి 15 సవరణలు చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించింది. ఈ 15 సవరణలను రెండు రాజ్యాంగసవరణ బిల్లులు ఆమోదించవేయాల్సి ఉంటుందని కూడా వెల్లడించింది. దీనితో ప్రభుత్వం కోవింద్‌కమిటీ సిఫారసులను 2029 నుంచి అమలుకు తీసుకురావాలని నిర్ణయించింది. దేశంలోని 17 రాష్ట్రాలు అసెంబ్లీల కాల పరిమితి మూడు ఏళ్లకంటే తక్కువ కాలమే ఉంది. మొత్తం మూడు అధికరణాలకు సవరణలు చేయడంతోపాటు మొత్తం 12 కొత్త ఉప క్లాజులు చేర్చాల్సి ఉంటుందని కూడా కోవింద్ కమిటీ సూచించింది. ఈ మూడు చట్టాలు కూడా అసెంబ్లీలు ఉన్న కేంద్రపాలితప్రాంతాలకు సంబంధించినవి. దీనితో కొత్తగా చేర్చాల్సిన ఉప క్లాజులు సవరణలతోపాటు 18కి పెరిగాయి. అయితే వీటిని చట్టసభల్లో ఆమోదించేందుకు మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఇందుకు ప్రభుత్వానికి 362 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతున్నది. ఎన్డీయేకు 292 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ఎక్కువ విపక్ష పార్టీలు, తటస్థంగా ఉన్న పార్టీలు కూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. మిత్రపక్షంగా ఉంటూ వచ్చిన బిజెడి కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. ఇపుడు రాజ్యాంగంలోని 82ఎ అధికరణానికి ఉపక్లాజ్(1) చేర్చడం అంటే నియమిత తేదిని చేర్చాల్సి ఉంటుంది. అలాగే ఉప క్లాజ్(2)ను 32ఎ అధికరణానికి చేర్చి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు నియమనిబంధనలను తెలియజేస్తుంది. 83వ అధికరణం(2)కు కొత్తగా రెండు ఉపక్లాజులు (3)(4)లను చేర్చాలి. లోక్‌సభ కాల పరిమితి, రద్దుకు సంబంధించి వీటిని చేర్చాల్సి ఉంటుంది. ఏకకాలం ఎన్నికలు అన్న పదం చేర్చేందుకుగాను 327వ అధికరణాన్ని సవరించాల్సి ఉంటుంది. అలాగే ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత దేశంలో కనీసం 50శాతం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి కేంద్రానికి తిప్పిపంపాల్సి ఉంటుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూడా 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

ఇక రెండో రాజ్యాంగ సవరణ బిల్లులో ఓటర్ల జాబితాల తయారీ ఎన్నికల సంఘంతో సంప్రదింపులు, రాష్ట్రాల ఎన్నికల కమిషన్లతో సంప్రదింపులకు సంబంధించి చేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలు, పంచాయతీలకు సంబంధించి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు సంబంధించిన సవరణలో 324(ఎ) అధికరణానికి సవరణలుచేపట్టాల్సి ఉంది. ఇక మూడో బిల్లు ఇతర మూడు చట్టాల్లోని అన్న నిబంధనలు సవరించడానికి సంబంధించింది. అసెంబ్లీలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాల్లో వీటిని అమలుచేయాలి. పుదుచ్చేరి, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల అసెంబ్లీల నియమని బంధనలు మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంతం ఢిల్లీచట్టం 1991ని కూడా సవరించాలి. అలాగే కేంద్రపాలిత ప్రాంతాల చట్టం 1963ని, జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2019ని కూడా సవరించాల్సి ఉంటుంది.



## మహారాష్ట్ర 'రాజ్యమాత'గా గోమాత

**ముంబయి,సెప్టెంబరు 30:** మహారాష్ట్ర ప్రభుత్వం ఆవును తమ రాష్ట్ర సంపదగా గుర్తించింది. "రాజ్యమాత గోమాత"గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. వేదాలు, పురాణాల్లో కూడా గోమాత ప్రాశస్త్యాన్ని గుర్తించారని, అందుకే గోమాతను రాజ్యమాతగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయుర్వేదం, పంచగవ్య చికిత్సల్లో కూడా ఆవు పాలను వినియోగిస్తారని సేంద్రియ వ్యవసాయంలో గోమూత్రం, ఆవుపేడను నుసేతం వినియోగిస్తారని, బహుళప్రయోజనకారి అయిన గోమాతను విస్మరించడం భావ్యం కాదని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర వ్యవసాయం, పాడి పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ సర్క్యులర్‌ను జారీచేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో రాబోతున్న తరుణంలో గోమాతను దైవమాతగా భావిస్తూ ఆధ్యాత్మిక భావనలు, శాస్త్రీయ, చరిత్రాత్మక ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని నిర్ణయించినట్లు పశుసంవర్ధకశాఖ వెల్లడించింది. శతాబ్దాలుగా గోమాత భారత సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం అయిందని అందువల్లనే గోమాతను రాజ్యమాతగా పరిగణించినట్లు తెలిపింది. సేంద్రియ వ్యవసాయంలో గోమూత్రం, గోవు పేడలను వినియోగించడం ద్వారా పౌష్టికాహార ఉత్పత్తులను సాధించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నందుననే ఆవును రాజమాతగా గుర్తించినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## సుప్రీం జోక్యంతో దళిత యువకుడికి ఐఐటి సీటు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ప్రతిష్టాత్మకమైన ఐఐటి ధన్‌భాద్‌లో ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో న్యాయం కోరిన విద్యార్థికి సుప్రీంకోర్టు భరోసా ఇచ్చింది. ఒక ప్రతిభ ఉన్న దళిత బాలుడు ఇలా ఆతడు తన చదువు కాలాన్ని వృధా కానీయడం ఉపేక్షించదగినది కాదని, వెంటనే ఆతడికి అడ్మిషన్ ఇవ్వాలని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ ఐఐటి ధన్‌బాద్‌కు ఆదేశాలు జారీచేసారు. ఆతడు చెల్లించాల్సిన ఫీజు కోసం విద్యార్థి తండ్రి ఎస్సీఎస్టీ కమిషన్, జార్ఖండ్; మద్రాస్ న్యాయసేవా అథారిటీ, చివరకు హైకోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదని, చివరకు సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చాడంటే చదువుపట్ల ఆతనికి ఉన్న ఆపేక్ష, శ్రద్ధ, అకుంఠిత పట్టుదల అర్థం అవుతోందని సుప్రీం చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలుచేసారు. ఇలాంటి ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఫీజు చెల్లించేందుకు నాలుగు రోజులే గడువు ఉంది. ఆతని తండ్రి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడు కావడం సాధ్యమైన అన్ని చోట్లా ఫీజు సొమ్ములకోసం తిరగడం కనిపించింది. మూడునెలల తర్వాత ఫీజు గడువు ముగిసిపోయింది. దీనితో ఎస్సీఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించాడు. ఆ తర్వాత జార్ఖండ్, మద్రాస్ హైకోర్టులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. చివరకు సుప్రీంకోర్టు తలుపులు తట్టాడు. ఇలాంటి యువ ప్రతిభావంతుడు వృధాగా పోనీయమని న్యాయపరంగా అన్ని సంస్థలను ఆశ్రయించాడు. పిల్లర్‌నుంచి పైవరకూ అన్ని చోట్లా తిరిగాడని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆతడికి సీటు ఇవ్వాలని ఐఐటి ధన్‌భాద్‌కు సుప్రీం చీఫ్‌జస్టిస్ ఆదేశాలు జారీ చేసారు.

## భారతీయులకు అందుబాటులో మరో 2.5లక్షల వీసా అపాయింట్‌మెంట్లు





**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** అమెరికా వెళ్లాలని అనుకునే భారతీయుకు అగ్రరాజ్యం మరో అవకాశం కల్పించింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతోపాటు విద్యార్థులకు ఇవి దోహదం చేస్తాయని తెలిపింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయ దరఖాస్తుదారులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి దోహదం చేస్తాయని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. అంతేకాకుండా అమెరికా-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైన ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అభిప్రాయపడింది. వరుసగా రెండో యేడాది కూడా పది లక్షలకుపైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను చేపట్టినట్లు యుఎస్ ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం కుటుంబీలు, బిజినెట్, పర్యాటకులపై దృష్టి సారించింది. మరోవైపు గతేడాది మాదిరిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. విద్యార్థి వీసాలు భారీగా జారీ చేయడం వరుసగా నాలుగోసారి కావడం గమనార్హం. అయితే, ఇప్పటివరకు ఎన్ని జారీ చేసిందనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. 2023లో మాత్రం 1.4 లక్షల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు ఇచ్చింది.


## ఇక ఇజ్రాయెల్‌పై సుదీర్ఘయుద్ధమే!

### హెజ్బుల్లా డిప్యూటీ చీఫ్ కమాండెంట్



**బీరూట్, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్ హెజ్బుల్లా మధ్యవైరం మరింత తీవ్రతరం అవుతోంది. భీకర దాడులతో హెజ్‌బొల్లాకు చెందిన కీలక నేతలను ఇజ్రాయిల్ హతమార్చడంతో ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా డిప్యూటి సెక్రటరీ జనరల్ తాత్కాలిక నాయకుడిగా నైమ్ కసేమ్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన తొలిసారి ప్రసంగించారు. ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసారు. భూతలదాడులుప్రారంభించాను కుంటే మేం కూడా సిద్ధమేనని, హెజ్బుఒల్లాలోని కీలక మిలిటరీక మాండర్లను లక్ష్యంగాచేసుకుని దాడులు చేసారు కానీ ఆ దాడులు మా సైనిక సామర్థ్యాలను ప్రభావితంచేయలేకపోయాయని, వారిస్థానంలో కొత్తవారిని భర్తీచేసామని, మాప్రాంతాలను రక్షించుకునేందుకు ఇజ్రాయిల్‌పై పోరాటంకొనసాగిస్తామని సంస్థ సుదీర్ఘయుద్ధానికి సిద్ధం అయిందని నైమ్ కసేమ్ చెప్పారు. హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది. అధిపతి హసన్ నస్రల్లాప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తర్వాత మరో కీలకనేతను కూడా ఐడిఎఫ్ దళాలు హతమార్చాయి. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. దాడులుప్రారంభం అయిన తర్వాత నస్రల్లాతోనే సహా ఆరుగురు కీలక కమాండర్లు మరణించారు. లెబనాన్‌లో వేయికిపైగా మృతిచెందినట్లు తెలుస్తోంది. కాగా మరణించిన నస్రల్లా మృతదేహం స్వాధీనంచేసుకున్నట్లు ప్రకటించింది. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. బాంబుల వర్షం కురిసిన సమయంలో షాక్‌కి గురై ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హెజ్‌బొల్లానుంచి స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ దాడులకారణంగా పదిలక్షలమంది తమ నివాసాలను వీడివెళ్లిపోయారని లెబనాన్ ప్రకటించింది.

## ఇజ్రాయెల్ కాల్పుల్లో సిరియా అధ్యక్షుడి సోదరుడు మృతి



**డమాస్కస్, సెప్టెంబరు 30:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సోదరుడు మహేర్ అల్ అసద్ ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపినట్లు ప్రక టిం చింది. ఇజ్రాయిలీ సైనిక అధికారులు ప్రకటించినా సిరియావైపునుంచి మాత్రం మహేర్ అల్ అసద్ హత్యను ధృవీకరిస్తూ అధికారిక ప్రక టనలు రాలేదు. ఇప్పటికే సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ బావమరిది డమాస్కస్‌లో జరిగిన బాంబు పేలుడులో మరణించారు. జనరల్ అస్సెఫ్ షాకత్ అసద్ అక్క బుష్రాను వివాహమాడారు. కేబినెట్‌లో డిప్యూటి రక్షణ మంత్రిగా కొనసాగుతున్నారు అసద్ అంతర్గత సర్కిల్‌లో ఆస్సెఫ్‌కు అత్యంత ప్రాధాన్యం ఉం టుంది. అలాగే రక్షణమంత్రి దావుద్ రజీహా ను కూడా ఇజ్రాయిల్ దాడుల్లోనే చనిపోయారు. అం తర్గత వ్యవహారాల మంత్రి మహ్మద్ షార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

## టెహ్రాన్‌లో పర్యటించనున్న రష్యా ప్రధాని



**మాస్కో, సెప్టెంబరు 30:** హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ మద్దతున్న ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుబెట్టిన సంగతి విదితమే. ఈ దాడులు కొనసాగుతున్న వేళ.. రష్యా కీలక ప్రకటన చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తమ ప్రధాని మిఖాయిల్ మిషుస్తిన్ పర్యటించనున్నారని తెలిపింది. ఆ దేశ అధ్యక్షుడితో సమావేశం కానున్నారని వెల్లడించింది. ప్రస్తుత ఉద్రిక్తతల వేళ.. ఇప్పటికే ఇరాన్, లెబనాన్ విదేశాంగ మంత్రులతో రష్యా విదేశాంగ మంత్రి చర్చలు జరిపారు. నస్రల్లా మరణాన్ని మరో రాజకీయ హత్యగా అభివర్ణించింది. లెబనాన్‌పై దాడులు ఆపాలని సూచించింది. ఇటు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో రష్యా, ఇరాన్ తమ మైత్రిని పెంపొందించుకుంటున్నాయి. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరచిపోదు. మేము వ్యాపార సంబంధాలు పెంపొందించుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యాపారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా?' అని ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. హెజ్‌బొల్లా అం తమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న ఇజ్రా యెల్.. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలో ఓ నివాస భవనంపై వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. హెజబొల్లా ఉగ్రవాదులు నివాస సముదాయాలోలన తమ ఆయుధాలు, క్షిపణులను దాచి పెట్టారని, వాటిని నిర్వీర్యం ఇప్పటికే ఐడిఎఫ్ ప్రకటించింది. పౌరులు ఆ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించిన సంగతి విదితమే.

## రెజ్లర్లను కలవడానికి ప్రధానికి 5 నిమిషాలు దొరకలేదా?

### మోడీపై ప్రియాంక విమర్శలు



**చండీగఢ్, సెప్టెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మనదేశ స్టార్ రెజ్లర్లు అసలు ఏం చేశారు? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోడీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను బిజెపి ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీ కోసం మోడీ సర్కార్ ఏమీ చేయలేదు. హర్యానా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది అంటూ ప్రియాంకగాంధీ విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హర్యానా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికలుజరగనుండగా ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, బిజెపి తో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ ప్రధాని మోడీపై విమర్శలు కురిపించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల తరువాత హర్యానా లో మార్పు వస్తుంది. కానీ కేంద్రంలో మా ప్రభు త్వం ఏర్పాటయ్యాక పేదల జేబుల్లోకి ఎంత డబ్బు వెళుతోంది. వారి జేబుల నుంచి ఎంత బయటకు వస్తుందన్నది తెలుసుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అంత సులభంగా వదిలిపెట్టను. ప్రస్తుతం హర్యానాలో పోటీకి దిగిన చిన్న పార్టీలు బిజెపి చెందినవే. వారి రిమోట్ కంట్రోల్ కాషాయ పార్టీ చేతిలో ఉంది. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి మధ్యే పోరు కొనసాగుతోంది అంటూ విమర్శలు చేశారు.

## కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు

### మనీలాండరింగ్ అభియోగాలతో ఇసిఐఆర్ దాఖలు



**బెంగళూరు, సెప్టెంబరు 30:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలతో కేసులు నమోదు చేసారు. ముడా భూకుంభకోణంలో పెద్దఎత్తున సొమ్ము చేతులు మారిందని చెపుతూ ఈడీ అధికారులు లోకాయుక్త నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసులునమోదుచేసారు. ఈడీ అధికారులు లోకాయుక్త నివేదిక ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదుచేసారు. సిద్ధరామయ్య, ఆయన భార్య బిఎం పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, భూమిని విక్రయించిన దేవరాజులపై కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈడీ అధికారులు కూడా వీరందరిని విచారించనున్నారు. దేవరాజునుంచి భూమిని కొనుగోలుచేసి సిద్ధరామయ్య భార్యకు బహుమతిగా ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించడాన్ని లోకాయుక్త, ఇతర దర్యాప్తు సంస్థలు తప్పుపట్టాయి. బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు గతవారమే లోకాయుక్త పోలీసులు కేసులునమోదుచేయాలని ఆదేశించడంతో ముడా కుంభకోణానికి ప్రాధాన్యం పెరిగింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూషన్‌చేసేందుకు అనుమతి మంజూరుచేయడం ఆపై హైకోర్టు సమర్థించిన నేపథ్యంలో ఈ ముడా భూకుంభకోణం మరింతగా తెరపైకి వచ్చింది. 14 భూమి ప్లాట్లను అక్రమంగా, చట్టవ్యతిరేకంగా కేటాయింపులు జరిపారని తేల్చారు. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌నమోదయిందంటే ఈడీ అధికారులకు నిందితుడుగా చేర్చినవారిని ప్రశ్నించడం ఆపై వారి ఆస్తులు జప్తుచేసే అధికారాలు కూడాఉన్నాయి. అంతేకాకుండా విచారణలో నిందితులుగా భావిస్తున్నవారిని అరెస్టుచేసే అధికారాలు కూడా ఉన్నాయి. 76 ఏళ్ల సిద్ధరామయ్య ముడా వ్యవహారంతో తనపై కక్షతీర్చుకునే కుట్రలు జరుగుతున్నాయని తానేమి భయపడనని రాజకీయంగా నమోదయిన కేసు అని కొట్టిపారేసారు. కోర్టు తనపై దర్యాప్తుచేయాలని ఆదేశించినా తాను మాత్రం రాజీనామా చేయబోనని వెల్లడించారు.

## స్పీడు తగ్గించమన్నాడని కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన కారు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశరాజధాని ఢిల్లీ రహదారులపై మరో దారుణం జరిగింది. ఒక కారు అతివేగంగాపోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి ఆపై ఈడ్చుకుంటూ వెళ్లింది. తలకు తీవ్ర గాయాలయిన ఆతడు ఆసు పత్రికి తీసుకెళ్లేలోపే మరణించాడు. వేగం తగ్గించమని ఆకారు డ్రైవర్‌కు చెప్పడమే ఆ పోలీస్ తప్పిదం అయింది. ఒళ్లు గగు ర్పొ డిచే ఈ ఘోరం సీసిటివి కెమేరాలో రికార్డు అయింది. సందీప్‌అనే 30 ఏళ్ల కానిస్టే బుల్ మఫ్టీలో నాంగ్లోయి ప్రాంతంలో మోటా రుసైకిల్‌పై గస్తీ నిర్వహిస్తుండగా వెనకనుంచి వ్యాగన్ ఆర్ కారు అతివేగంగా వస్తుండడాన్ని గమనించాడు. నెమ్మదిగా వెళ్లమని సైగచేసి ముందుకు కదిలాడు. కానీ ఆ కారుడ్రైవర్ మరింత వేగంగా పోనిచ్చి మోటారుసైకిల్‌పై ఉన్న సందీప్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లాడు. దానితో ఆతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లేలోపలే ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆకారులోని ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పరారయ్యారు. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు నిందితులకోసం గాలిస్తున్నారు. నిందితులిద్దరిలో ఒకరు అక్రమ మద్యం వ్యాపారం చేస్తుంటాడని సమాచారం. కాగా ఢిల్లీలో రోడ్డుప్రమాదాలపై వాగ్వాదాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. గతనెల ఫరీదాబాద్‌లో తమ కారును తగిలాడనే కోపంతో ఆటోడ్రైవర్‌ను కొందరు వ్యక్తులు కొట్టి చంపారు. జులైలో ఇలాగే రోడ్డుపై గొడవతో ఒక వ్యక్తి మోటారుసైకిల్‌పై ఇద్దరుపిల్లలతోకలిసి వెళుతున్న దంపతులపై కాల్పులుజరిపాడు. బుల్లెట్ తగిలి 30 ఏళ్ల మహిళ చనిపోయింది.



## 29 యేళ్లుగా పరారీలో ఉన్న 65 యేళ్ల మహిళ అరెస్టు

**ముజఫరానగర్(యుపి), సెప్టెంబరు 30:** వరకట్న వేధింపుల కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో ఉన్న 65 ఏళ్ల మహిళను యూపి పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం ఆమె నివసిస్తున్న బరౌత్ పట్టణంలోని ఆమె నివాసంనుంచే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు వారిసా అని పోలీసులు తెలిపారు. గడచిన 29 ఏళ్లుగా పొరుగుననే ఉన్న భాగ్‌పట్ జిల్లాలో పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నట్లు తేలింది. రహీసు భార్య వారిసా 1995లో దాఖలయిన కేసుకు సంబంధించి నిందితురాలిగా ఉన్నారు. 498(ఎ) వరకత్న వేధింపులు, 323(ఉద్దేశ్యపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 504 (అశాంతిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించడం వంటి ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. వరకట్న నిషేధ చట్టం సెక్షన్ మూడు, నాలుగు కింద కూడా ఆమెపై కేసులునమోదుచేసారు. ఆమె భర్తపై చేసిన ఫిర్యాదు ఆధారంగా అభియోగాలునమోదయ్యాయి. ఆతని సోదరుడు, ఇతర అత్తింటివారు తమ కోడలిపై వరకట్న వేధింపులు జరుగుతున్నాయని ఫిర్యాదులుచేసారు. వారిసా తప్పించుకుని తిరుగుతుండటంతో ఆమెకు సంబంధించిన సమాచారం తెలియజేసినవారికి పదివేల రూపాయలు నగదు బహుమతి కూడా అందచేస్తామని ఎస్పీ ప్రజాపత్ తెలిపారు. గాలింపులో భాగంగా ఆమె బరౌత్‌లో నివసిస్తున్నట్లు గుర్తించి ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

## త్రిపురలో తల్లిని సజీవదహనం చేసిన దుర్మార్గులు

**అగర్తలా, సెప్టెంబరు 30:** కనిపెంచి పెద్దచేసిన మాతృమూర్తిని సజీవదహనంచేసిన ప్రబుద్ధుల వైనం వెలుగులోకి వచ్చింది. ఒక తల్లి ఇద్దరు కుమారులు ఆమెను చెట్టుకు కట్టేసి నిప్పంటించి సజీవదహనంచేసారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. త్రిపురలోని చంపక్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో ఈసంఘటన జరిగింది. ఖమర్‌బారిలోనివసించే ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి 62 ఏళ్ల వృద్ధురాలైన తల్లిని చెట్టుకు కట్టేసారు. ఆమెకు నిప్పంటించడంతో సజీవంగా కాలి మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరి సజీవదహనం అయిన తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి పాల్పడిన ఆమె ఇద్దరు కుమారులను అరెస్టు చేసారు. మరోవైపు ఏడాదిన్నర కిందటభర్తను కోల్పోయిన ఆ మహిళ తన ఇద్దరుకుమారులతో కలిసి జీవిస్తున్నదని పోలీసులు తెలిపారు. ఆమె మరో కుమారుడు అగర్తలాలో ఉంటున్నట్లు చెప్పారు. వృద్ధురాలి దారుణహత్యకు కుటుంబ కలహాలు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## 'యా..యా.. ఏమిటి? ఇదేమీ కాఫీ షాప్ కాదు

**న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఆగ్రహం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** సుప్రీంకోర్టులో ఒక న్యాయవాది వాదనలతీరుపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఒక కేసు విచారణలో సిజెఐ న్యాయవాదికి చురకలు వేసారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించేక్రమంలో పదేపదే యా యా అని పలకడంపై సిజెఐ విస్మయం వ్యక్తం చేసారు. యా యా అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు. మీరు కాఫీషాప్‌లో లేరు. కోర్టు రూమ్‌లో ఉన్నారు. పదాలను జాగ్రత్తగా వాడండి 'యా' అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం' అంటూ సిజెఐ చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లుపెట్టారు. ఈ న్యాయవాది 2018లో సుప్రీంకోర్టులో దాఖలైని ఒక రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం ప్రారంభించారు. ఆ పిటిషన్ రాజ్యాంగంలోని 32వ అధికరణంతో ముడిపడి ఉంది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినపుడు వారికి రాజ్యాంగపరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లోప్రతివాదిగా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్‌పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై చీఫ్‌జస్టిస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిస్థాయి వ్యక్తిపేరును పిటిషన్‌లో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఆపేరును తొలగించాలని కోర్టు రిజిస్ట్రీని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. ఈక్రమంలో మరోసారి లాయర్ స్పందిస్తూ గతంలో ఇదే పిటిషన్‌ను నాటిన ఇజెఐ జస్టిస్ రంజన్ గగోయ్ డిస్మిస్ చేసారని, తదుపరి సిజెఐ ఠాకూర్ ధర్మాసనం ఎదుట రివ్యూ పిటిషన్ వేసామని, దాన్ని కూడా డిస్మిస్‌చేసారని ఇపుడు వేసిన పిటిషన్‌లో అందుకే గొగోయ్‌ను ప్రతివాదిగా చేర్చామని చెప్పారు. దాంతో చీఫ్ జస్టిస్ ఈపిటిషన్‌తో రంజన్‌గగోయ్‌కు సంబంధంలేదని ఆయన పేరు తొలగించాలని ఆదేశించారు.

# మూసీ ప్రక్షాళనపై బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయం

## బిసిలు కన్నెర్ర చేస్తే ఆ పార్టీ ఉంటుందా?!

## మహిళలపై గౌరవం లేకుండా సోషల్‌మీడియా ట్రోలింగ్ పైశాచిక ఆనందం

## మంత్రి కొండా సురేఖకు బేషరతుగా కెటిఆర్ క్షమాపణ చెప్పాలి

### టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్ళ నియంత పాలనను చేశారు మల్లన్నసాగర్ నిర్వాసితులను సిఆర్‌పిఎఫ్ జవాన్లతో నిర్బంధించి అర్థరాత్రి వాళ్ళను ఖాళీ చేయించారు ఏ ఒక్క కట్టడం కూడా కూల్చకముందే మూసి ప్రక్షాళనపై దిగజారుడు రాజకీయాలకు తెరలేపారని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ అయ్యా, కొడుకు, బిడ్డ, అల్లుడు దోచుకున్న దోపిడికి పార్లమెంటులో సున్నా సీట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాను బిఆర్ఎస్ బిజెపిలు సోషల్‌సైన్స్ లేకుండా వాడుతున్నాయని విమర్శించారు. మూసి బెడ్‌లో ప్రభుత్వం ఒక్క గుడిసె కూడా తొలగించలేదు. సిరిసిల్ల వీరుడు ఆయన స్నేహితులుఇసుక దందాకు అడ్డు వచ్చినందుకుఎరుకల భూమయ్య అనేవ్యక్తిని లారీతో తొక్కించారని మహేష్ అనే యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిసేనత అతను ఇప్పటికీ బాధపడుతున్నారని, మీరు పదేళ్ళలో చేసిన అరాచకాన్ని గుర్తుచేసుకోవాలని మహేష్ హితవు చెప్పారు. గత పదేళ్ళలో నియంతపాలనతో రాష్ట్ర సంపదను దోచుకున్నారని అందుకే ఎన్నికలలో తగినగుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. నీటికి మానవుడికి విడదీయలేని బంధం ఉంటుంది. హైదరాబాద్ అంటేనే రాక్స్ అండ్ లేక్స్ ఒకప్పుడు3500చెరువులతో కళకళలాడిన హైదరాబాద్ ఇప్పుడుఎలా ఉంది అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కూడా చెరువుకు కబ్జా గురి అయి ఉండొచ్చు పదేండ్లు బిఆర్ఎస్ పాలనలో వనరులు విధ్వంసం చాలా పెరిగింది అని ఆయన అన్నారు. మూసి వరదలు వచ్చినప్పుడు వేలాది మంది చనిపోయారు. వాయినాడ్ వరదలను కళ్ళారా చూశాం హైదరాబాద్‌కుభారీ వర్షం వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. జలప్రళయంతో హైదరాబాద్ కొటుకుపోవాలని బిఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారా అని మహేష్‌కుమార్ ప్రశ్నించారు. మూసి ప్రక్షాళన చేయాలని కెసిఆర్ కూడా అన్నారు కదా అని ఆయన గుర్తుచేశారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో కూడా మూసీ ప్రక్షాళన అంశంపెట్టుకొందని కూడా చెప్పారు. గ్లోబల్‌వార్మింగ్‌పై పిల్లలకు మెదడు ఉంది కానీ బిఆర్ఎస్ నాయకులకు లేదని గుట్టలన్నీ మాయం చేసి రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు దాంట్లో భాగస్వాములని ఆయన అన్నారు. హైడ్రా టార్గెట్ భూబకాసురుల మాత్రమే పేదలు నష్టపోతే నష్టపరిహారం ఇస్తాం అని ఆయనఅన్నారు. మూసీ ప్రక్షాళన జరగక పోతే రంగారెడ్డి నల్లగొండ జిల్లాలకు ప్రమాదం అని ఆయన అన్నారు. ఇతర దేశాల కంపెనీలు పెట్టాలన్నా ఇక్కడ వాతావరణం బాగుండాలని హైదరబాద్ పర్యావరణం పెట్టుబడి దారులు అడుగుతున్నారని మహేష్ కుమార్ అన్నారు. వందలకోట్ల రూపాయలు సోషల్‌మీడియాతో తిమ్మిని బమ్మి చేపిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. హైదరాబాద్ అభివృద్ధిఅంటే జన్వాడా ఫాంహౌజ్‌చుట్టూ ఉన్నఅభివృద్ధా ఓల్డ్‌సిటిని కెసిఆర్‌నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ అభివృద్ధి కెటిఆర్ హరీష్‌రావు కవిత ఫాంహౌజ్ చుట్టు జరిగిన అభివృద్ధి అని ఆయన ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నాయకులు అధికారం పోతే బ్రతుకలేరా అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై సోషల్‌మీడియా తప్పుడు ప్రచారాన్ని తప్పడు పోస్టులను ప్రజలు నమ్మవద్దనిప్రజల శ్రేయస్సుకోసమే కట్టుబడి ఉన్నామని పేదవాడికి అన్యాయం జరగన్వివమనితెలిపారు. బిఆర్ఎస్ సోషల్‌మీడియా పై చర్యలు తీసుకోవాలని క్రైం డిసిపికి లేఖ రాశామని తెలిపారు. సోషల్ రెస్పాన్స్ తో పనిచేయాలని అసత్య ప్రచారాలు చేయడం తమకు చేతకాదని చెప్పారు. సిద్ధిపేటలో జరిగిన కార్యక్రమంలో మహిళ మంత్రి కొండ సురేఖపై చేనేత కార్మికులు తయారుచేసిన హారం వేస్తే దానిపై సిగ్గులేకుండా సభ్యసమాజం తలదించుకునేలా పోస్టులు పెట్టి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మీరుచేసేపని జంతువులు కూడా హర్షించవని ఇంత దిగజారుడు తగదని అన్నారు. కొండ సురేఖపై పోస్టులకు కెటిఆర్ సహ బిఆర్ఎసేతలు స్పందించాలని కోరారు. బిఆర్ఎస్ గత పదేళ్ళుగా ఎంత రుణమాఫిచేసింది మేం అధికారం వచ్చి తొమ్మిదినెలలో ఎంత రుణమాఫీ చేశామని చర్చకు వస్తారా అని ఆయన అన్నారు.




## విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు

### టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** విశ్రాంత ఉద్యోగులకు ఇహెచ్ఎస్ పథకం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో అంది స్తామని టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవన నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా మెలుగుతుంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కెసిఆర్ వలే ఉత్తుత్తి జివోలు విడుదల చేయరని అన్నారు. కాంగ్రెస్ కానీ, ముఖ్యమంత్రి కానీ బాధ్యతతో పరిపాలన చేస్తారని అన్నారు. మీ సహకారం ఎప్పటికి కాంగ్రెస్‌కు ఉండాలని కోరారు. నిజామాబాద్, కామారెడ్డి నిర్మల్, హైరదాబాద్ జిల్లా నుంచి విశ్రాంతి ఉద్యోగులు గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినంధలు తెలిపారు. అంతేకాకుండా రిటైర్డ్ అయిన ఉద్యో గులకు వెంటనే చెల్లింపులు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులు సుదూర ప్రాంతం నుంచి తరలి రావడం సంతోషంగా ఉందని వారికి మహేష్‌కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆనంద్ కన్వెన్షన్‌లో హరీశ్‌రావుకు వాటా

### 'ఎక్స్' వేదికపై ఎంపి అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపణ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** నిప్పలేనిదే పొగరాదు హిమాయత్‌సాగర్ ఎఫ్‌టిఎల్ భూముల్లో నిర్మించిన ఆనంద్ కన్వెన్షన్‌లో హరీశ్ రావుకు వాటా ఉన్నాయని ప్రచారం జరుగుతోందని అని ఎంపి అనిల్‌కుమార్ యాదవ్ "ఎక్స్"వేదికపై ఆరోపణలు చేశారు. మూసీ పర్యటన హైడ్రా సమావేశాల పేరుతో అగ్గిపెట్ట హరీష్‌రావు సబితా ఇంద్రారెడ్డి కార్తీక్‌రెడ్డి రాజకీయ డ్రామాలు ఎందుకో తెలుసా అని ఆయన ప్రశ్నించారు. హిమా యత్‌సాగర్ ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన ఆనంద కన్వెన్షన్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హరీశ్‌రావుకు వాటాలు ఉన్నాయని ట్వీట్ చేశారు. దానికి హరీష్‌రావు స్పంది స్తూ ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాపై బురద చల్లే వికృత రాజకీ యా లకు తెరలేపినట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కౌంటర్ ట్వీట్ చేశారు. మీ ట్వీట్ చూశా గోబెల్ ప్రచారం అంటున్నారే కానీ నేను చేసిన ఆరోపణకు వివరణమాత్రం ఇవ్వలేనది ఇంతకు మీకు దాంట్లో వాటా ఉందా లేదా అని సూటిగా ఎంపి అనీల్‌కుమార్‌యాదవ్ అన్నారు. దాస్తు న్నారు అంటే నిప్పులేనిదే పొగరాదు అనుకోవాలా అని అన్నారు.

## డిఎస్సీ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ అభినందనలు: డిప్యూటీ సిఎం భట్టి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** తెలంగాణ డిఎస్సీ-2024 ఫలితాలు విడుదల చేయడం ఆనందంగా ఉందంటూ సిఎం రేవంత్‌రెడ్డి పెట్టిన పోస్ట్‌పై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన ప్రక్షాళన చేయడమే గాక పారదర్శకంగా పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని తెలిపారు. అలాగే మెగా డిఎస్సీ పలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ట్వీట్ చేశారు. స్వరాష్ట్ర కాంక్షల ప్రజాభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం-ప్రజాపాలన కొనసాగుతాయని భట్టి స్పష్టం చేశారు.

## డిజిటల్ పంటల సర్వేకు వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయనిరాకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే డిజిటల్ క్రాప్ సర్వేకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులు సహాయ నిరాకరణకు సిద్ధమయ్యారు. సర్వే కోసం వ్యవసాయ శాఖ ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించారు. డిజిటల్ క్రాప్ సర్వే చేసేందుకు విస్తరణ అధికారులకు శిక్షణ ఇచ్చింది. సెప్టెంబరు 24 నుండి డిజిటల్ సర్వే నిర్వహించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే ఇప్పటికే తమతో 49 రకాల పనులు చేయిస్తున్నారని వ్యవసాయ విస్తరణాధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అపలే పని వత్తిడితో సతమతమవుతుండగా, ఇప్పుడు క్రాప్ సర్వే బాధ్యతలను కూడా తమకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. అదనంగా స్టాఫ్‌ను నియమిస్తేనే సర్వే చేయగలమని, లేదంటే సాధ్యం కాదని తేల్చిచెబుతున్నారు. ఈ విషయమై ఇటీవల కలెక్టర్లు, డీఏవోలకు విస్తరణాధికారులు వినతిపత్రాలు కూడా సమర్పించారు. మరో పక్క సర్వే చేయాల్సిందేనని ఇందుకు డీసీఎస్ యాప్‌ను ఇన్‌స్టార్ చేసుకోవాలని విస్తరణ అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే సర్వే చేయడం సాధ్యం కాదని చెబుతూ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోకపోవడంతో వారు విధులకు హాజరైనా సెప్టెంబరు 27, 28 తేదీల్లో వ్యవసాయ విస్తరణ అధికారులందరికీ ఆబ్సెంట్ వేశారని మండిపడుతున్నారు.

## వాతావరణ మార్పులతో తెగుళ్ల బారిన పత్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వాతావరణంలో ఏర్పడిన మార్పులు రాష్ట్రంలోని వానాకాలం పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలు, తాజాగా పెరిగిన ఉష్ణోగ్రతల నేపద్యంలో పత్తి చేలకు రసం పీల్చే పురుగులు, పచ్చ, తెల్ల దోమ, నల్లితో ఆకుముడత, పండాకు, ఎండాకు వంటి లపు తెగుళ్లు విజృంభిస్తున్నాయి. పత్తి పూత, పిందె రాలిపోతుం డడటంతో పాటు, కాయలు నల్లబారుతున్నాయి. చేతికొచ్చిన పత్తి వర్షాలు, ఎండలకు నాణ్యత పడిపోవడంతో పాటు, వేరుకుళ్లుతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రధానంగా నల్లమట్టి భూముల్లో వీటి ప్రభావం అధికంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోతోందనని వాపోతున్నారు. ఇప్పటికే ఎకరానికి 30 నుండి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని, వాతావరణంలో మార్పులతో దిగుబడి తగ్గిపోయి, నష్టపోతున్నట్లు పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. కాగా రాష్ట్రంలో పత్తి సాగు పడిపోయింది. వ్యవసాయ శాఖ నిర్దేశించిన లక్ష్యం కాదు కదా, కనీసం సాధారణ విస్తీర్ణం కంటే కూడా భారీగా పడిపోయింది. ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో పత్తి సాధారణ విస్తీర్ణం 50.48 లక్షల ఎకరాలు కాగా, దీని కంటే మించి 60 లక్షల ఎకరాలకు పైగా సాగు చేయాలని నిర్దేశించగా, కేవలం 43.76 లక్షల ఎకరాలకు మాత్రమే పత్తి సాగు పరిమితమైంది.

## హైడ్రాపై రాజకీయ కుట్ర

### కాంగ్రెస్ నేత బండి సుధాకర్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాజకీయ కుట్రలో భాగంగానే హైడ్రాపై బిఆర్ఎస్, బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ పేదల ప్రజల పట్ల వారికే సానుభూతి ఉన్నట్లు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ నటిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత బండి సుధాకర్ యాదవ్ ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. చెరువులు, ఎఫ్ టి ఎల్ ,బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు నాలాలు మూసీ ప్రక్షాళనపై బిఆర్ఎస్ బిజెపి వైఖరేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని గతంలోనే సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పులు చెప్పాయని తెలిపారు. దీనిపై ఎవరు మాట్లాడినా కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో జివో ఎంఎస్ నెంబర్ 168 ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని ఉందని ఆయన వివరించారు. హైదరాబాద్‌ను కాలుష్య కోరల నుంచి విడిపించేందుకు అందరం ముఖ్యమంత్రికి బాసటగా నిలవాలని కోరారు. మూసి రివర్‌లో ఇళ్ళు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళుఇస్తారని తెలిపారు. కొద్దిపాటి వర్షంకు హైదరాబాద్‌లో నడుము లోతు నీళ్ళు వస్తాయని ట్రాఫిక్ జామవతుందని దీనికి గత పాలకులు వైఫల్యమన్నారు.

## ఆయిల్‌పామ్ లక్ష్యంలో వెనుకబడిన కంపెనీలు

### లక్ష ఎకరాల లక్ష్యానికి 13 వేల ఎకరాలకే పరిమితం

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును భారీగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా, కంపెనీలు మాత్రం తగినంత శ్రద్ధ కనపరచడం లేదనే విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఆయిల్ పామ్ సాగును లక్ష ఎకరాలకు పెంచాలని ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగును చేపట్టాలనే లక్ష్యాన్ని నిర్ధారించింది. ఇందుకు పలు పామాయిల్ కంపెనీలు ముందుకు వచ్చి పామాయిల్ నర్సరీలు, మెక్కలు నాటించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. అయితే అవి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో ఘోరంగా వైఫల్యం చెందున్నాయి. లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు చేపట్టాలనే లక్ష్యానికిగాను, కంపెనీలు కేవలం దాదాపు 13 వేల ఎకరాల వరకే పంట వేయించాయి.

ఖమ్మం, కొత్తగూడెం, గద్వాల, జనగామ, మహబూబాబాద్, నారాయణ్‌పేట్, సిద్దిపేట్, భువనగిరి జిల్లాల్లో 36 వేల ఎకరాల్లో పామాయిల్‌ను సాగు చేసేందకు ఇటీవల వరకూ 33,960 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకోగా, ఇందులో 4,674 మంది పామాయిల్ పంటలను కంపెనీలు వేయించాయి. ఒక కంపెనీకి 17,600 ఎకరాల లక్ష్యాన్ని నిర్ధారించగా, 1,995 ఎకరాల్లోను, మరో కంపెనీ 9 వేల ఎకరాలు లక్ష్యానికి 1,095 ఎకరాలు, ఇంకో కంపెనీకి 7,500 ఎకరాలకు గాను 1,471 ఎకరాల్లో నే పాయాయిల్ నాటించాయి, ఈ విధంగా లక్ష్యాలు నిర్ధారిస్తున్నా, కంపెనీలు మాత్రం వాటి సాధనలో వెనుకబడిపోతున్నాయి.

## రైతులకు భరోసా కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు భరోసా కల్పించే బాధ్యత తమదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఇప్పటికే సన్న వడ్డకు 500 రూపాయల బోనస్ ప్రకటించామని, పంటలకు అన్నింటికీ మద్దతు ధరతో కొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గత యాసంగిలో కేంద్రం ముందుకు రాకపోయినా రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం 392 కోట్ల రూపాయలు ఖర్చు చేసి సోయాబీన్, శనగలు, పొద్దుతిరుగుడు, కందులు, జొన్నలను మద్దతు ధరలకు కొనుగోలు చేశామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరువేరుస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో పంటల బీమా పథకంలో రైతుల వాటా కూడా కట్టడానికి సిద్ధపడుతున్నామని, అయితే కేంద్రం అటువంటి ప్రయత్నం చేయకపోవడం శోచనీయమన్నారు. రుణ మాఫీలో అక్కడక్కడా ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ అర్హులైన ప్రతీ రైతు కుటుంబానికి వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియచేశారు. అంతేకాకుండా రుణ మాఫీ కాని వారి కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం సర్వే చేపట్టామన్నారు. వీరిలో 2 లక్షల రూపాయలకులోపు రుణం ఉన్న వాటిని మాఫీచేస్తామని తేల్చిచెప్పారు.

## ఖరీఫ్‌లో రికార్డుస్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదు

### అప్రమత్తంగా ఉండండి

### ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదవుతోందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఈ నేపథ్యంలో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం నండి సోమవారం సూపరిండెండింగ్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఈ సారి అత్యధికంగా వరి పంట సాగైనందున ఈ ఖరీఫ్ సీజనులో అత్యధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడిందన్నారు. సాధారణంగ రబీ సీజనులో విద్యుత్ వినియోగం పంటలకు ఎక్కువగా ఉంటుందని, అయితే అందుకు భిన్నంగా ఖరీఫ్‌లోనూ అదే స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోందని వివరించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో గత ఏడాది ఖరీఫ్ సీజనులో గరిష్ట విద్యుత్ డిమాండ్ 9862 మెగావాట్లు కాగా, ఈసారి 9910 మెగావాట్లకు పైగా చేరిందని వెల్లడించారు. ఈ పంటల సీజన్ ముగిసే నాటికి 10000 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది ఖరీఫ్ సీజనులో అత్యధిక డిమాండ్ 15370 మెగావాట్లు కాగా, ఈ ఏడాది సెప్టెంబరు 20న 15570 మెగావాట్లుగా నమోదైనట్లు పేర్కొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ ఖరీఫ్ సీజను ముగిసే నాటికి డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఫీడర్లు, ట్రాన్స్‌ఫర్మర్లపై ఎలాంటి ఓవర్ లోడ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు లోడ్‌ను చెక్ చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆరోగ్య భద్రత కార్డుపై అడ్మిట్‌కు నిరాకరించిన ఆస్పత్రి సిబ్బంది

### పోలీసు అధికారి మృతి..

### హైదరాబాద్‌లో చాలా ఆసుపత్రుల్లో ఆరోగ్య భద్రతకార్డుపై సేవలు నిలిపివేత

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** యూసుఫ్‌గూడ ఒకటవ బెటాలియన్‌లో పోలీసు అధికారి జనార్దన్ శ్వాససమస్యతో సోమాజీగూడ లోని ఓ ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. ఎమర్జెన్సీ డాక్టర్లు వెంటనే స్పందించి చికిత్స ప్రారంభించారు. 30 నిమిషాల తర్వాత డాక్టర్లు మమ్మల్ని కౌన్సిలింగ్ రూమ్‌లోకి పిలిపించి పేషెంట్‌ను అడ్మిట్‌చేసి ట్రీట్‌మెంట్ చేయవలసి ఉంది మీకేమైనా ఇన్సూరెన్స్ ఉందా అని అడిగారు. వెంటనే అతను ఎఆర్ఎస్‌ఐగా పనిచేస్తున్నారు, ఆరోగ్య భద్రత వర్తిస్తుందని కుటుంబసభ్యులు తెలియజేశారు. అయితే డాక్టర్లు వెంటనే ఒక్కక్షణం కూడా ఆలోచించకుండా ఇక్కడ రూమ్స్ అందుబాటులో లేవు అని చెప్పారు. అయినా పేషెంట్ ఇపుడు స్టేబుల్‌గానే ఉన్నారు అని మాటమార్చిమీరు వెంటనే ఎమర్జెన్సీ నుండి తీసుకెళ్ళమని చెప్పారు. అక్కడ నుండి మరో ఆసుపత్రికి తరలిసునతండగా మార్గమధ్యంలో మరణించారు. హెల్త్ కార్డు ఉన్నా తమకు గుర్తింపు లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఆరోగ్య భద్రత కార్డుపై చాలా ఆసుపత్రులలలో సేవలు నిలిపివేయడం జరిగింది. నెలనెలా ఆరోగ్య భద్రత అమౌంట్ కట్ అవుతున్నా మెజారిటీ ఆసుపత్రులు సేవలు నిలిపివేశాయని పలువురు పోలీసు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముందు హైడ్రా ఆఫీస్‌ను కూల్చండి

### మాజీమంత్రి కెటిఆర్ సంచలన డిమాండ్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు చేశారు. నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీల ఊసేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో 60 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలకు చెరువులకు హద్దులు గుర్తించాలన్న సోయి ఎందుకు రాలేదని మండిపడ్డారు. ఎఫ్‌టిఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగారు. అసలు ఈ ప్రభుత్వానికి ఏమైనా ప్రాధాన్యతలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. కేవలం మూసీపైనే రూ.1.50 లక్షల కోట్లు కేటాయిస్తారా? అని సీరియస్ అయ్యారు. హైడ్రా కార్యాలయం కూడా ఎఫ్‌టిఎల్‌లోనే ఉందని, కూల్చాల్సి వస్తే ముందుగా హైడ్రా కార్యాలయాన్నే కూల్చాలని కీలక డిమాండ్ లేవనెత్తారు. అంతేకాదు, ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన బుద్ధ భవన్‌ను కూడా కూల్చాలని అన్నారు. ఇవే కాదు... జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, రాష్ట్ర సచివాలయం కూడా ఎఫ్‌టిఎల్‌లో పరిధిలోనే ఉన్నాయని అన్నారు. అసలు మూసీ సుందరీకరణతో రాష్ట్రానికి ఎంత ఆదాయం తిరిగి వస్తుందని అడిగారు. ఎవరి కమీషన్ల కోసం మూసీ సుందరీకరణ అంటు న్నారని మండిపడ్డారు. రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తే... ఎన్ని ఎకరాలకు నీరు వస్తుందని అన్నారు. అసలు ఇచ్చిన హామీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రూ.4వేల పింఛను ఎందుకు ఇవ్వడం లేదు, ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. ప్రజలు తిరగబడితే మంత్రులు గ్రామాల్లో తిరగడం సాధ్యం అవుతుందా? అని అన్నారు.

## తెలంగాణను కాపాడండి.. నిరంకుశ పాలనకు బుల్డోజర్ ప్రతీక

### హైకోర్టు చేసిన వ్యాఖ్యలే నిదర్శనం: రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో అధికార దుర్వినియోగంతో దుర్మార్గ, దుష్ట పాలన నడుస్తుందని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వాన్ని, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి అణచివేస్తూ, రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నదని సూచించారు. మూసీ రివర్ ఫ్రంట్, హైడ్రా ప్రాజెక్టుల విషయంలో హైకోర్టు చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుసున్న నిరంకుశ పాలనకు బుల్డోజర్ ప్రతీకగా మారిందని అన్నారు. హైడ్రా, మూసీ రివర్ ఫ్రంటన ప్రాజెక్టుల పేరుతో పేద, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. ఏళ్లుగా అన్ని చట్టపరమైన పత్రాలతో నివసిస్తున్న వారి ఇళ్లను టార్గెట్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ బుల్‌డోజర్ పాలన నడుపుతున్నారని పేర్కొన్నారు. బుల్డోజర్ విధానం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ క్రూరత్వానికి ప్రతిరూపంగా మారిందని, అడుగడుగునా చట్టాలను తుంగలో తొక్కుతూ సహజ న్యాయ సూత్రాలను కాంగ్రెస్ కాలరాస్తోందన్నారు. వంద ఏళ్ల నుంచి బుల్డోజర్లు ఇళ్లను, కార్యాలయాలను, రహదారులను, ఇతర నిర్మాణాలను నిర్మించడానికి ఉపయోగించారని, కానీ ఇప్పుడు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లు నిర్మాణాలను కూల్చేందుకు ఉపయోగించడం దుర్మార్గమన్నారు. యుపీ, ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్, అసోం, మహారాష్ట్ర రాష్ట్రాల్లో పేదలు, మధ్య తరగతిపై బిజెపి బుల్డోజర్లను ఎలా ఉపయోగించిందో, కాంగ్రెస్ కూడా తెలంగాణలో అదే విధంగా ఉపయోగిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంలో బిజెపి దారిలోనే కాంగ్రెస్ నడుస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఖూనీ అవుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడదాలని మిమ్మల్ని ఈ లేఖ ద్వారా కోరుతున్నానని రాహుల్‌గాంధీకి రాసిన లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు.



ధర్నా సందర్భంగా నినాదాలు చేస్తున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

### పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్ పెంచాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** కాలేజీ కోర్సులు చదువు తున్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు 4 వేల ఐదు వందల కోట్లు తక్షణమే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు వద్ద తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజురియింబర్స్‌మెంట్ చెల్లించకపోవటంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటంలేదని, దీనివల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు ఇబ్బందులు పడుతూ విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయి వల్ల ఇటు విద్యార్థులు, అటు కాలేజీ యాజమాన్యాలు కూడా నష్టపోతున్నారని అన్నారు. ప్రజాపాలనలో బలహీన వర్గాల విద్యార్థులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర బిసి ఫ్రంట్ ఛైర్మన్ గోరేగే మల్లేశ్ యాదవ్, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు కూల్చొద్దని హైకోర్టు చెప్పలేదు

### హైడ్రాపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** పేదలను ఇబ్బంది పెట్టడం మా ప్రభుత్వ లక్ష్యం కాదని చెరువులు, నదులు నీటి జలాశయాలు పరిరక్షించడం నీటి కాలుష్యాన్ని నివారించడానికి మాత్రమే పూనుకుంటున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం సిఎల్‌పిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ హైకోర్టు అక్రమ నిర్మాణాలు కూల్చొద్దని ఎక్కడా చెప్పలేదని అన్నారు. అక్రమనిర్మాణాలు కూల్చడానికి నిబంధ నలు పాటించాలని మాత్రమే హైకోర్టు చెప్పిందని ఆయన వివరించారు. మూసి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తున్నామన్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత అనేది ప్రతి ప్రభుత్వం చేసే నిరంతర చర్యగా ఆయన అభివర్ణించారు. బిజెపి రైతుల కోసం దీక్ష చేయడం పట్ల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఒకింత ఆశ్యర్యంవ్యక్తం చేశారు. ఇందిరా పార్కు వద్ద దీక్ష చేస్తే నగరమంతా బిజెపి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జీవన్‌రెడ్డి తప్పు పట్టారు. అసలు బిజెపికి రైతులకు ఏం సంబంధం ఉందని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. పదేళ్ళు కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి రైతు సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయాలన్న ఆలోచన కమలం పార్టీనేలకు ఎప్పుడైనా వచ్చిందా అని అడిగారు. అంబానీ ఆదాని వంటి పెట్టుబడిదారులకు మాత్రమే వేల కోట్ల రుణాలు మాఫిచేశారని వారిది పెద్దకార్పొరేట్ సంస్థల పార్టీ అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తు న్నామని బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడైనా ఇస్తున్నారా అని నిలదీశారు. బిఆర్ఎస్ రెండు సార్లు లక్ష రూపాయల రుణమాఫీ సరిగా చేయకపోవడంతో రైతులపై వడ్డీభారం పడింద న్నారు. మాది రైతు ప్రభుత్వమని బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా రైతుల రుణాలు మాఫీ చేయాలని వారి ప్రధానమంత్రి ఆఫీసు ముందు ఢిల్లీలో ధర్నా చేయాలని సలహా ఇచ్చారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## అక్టోబర్ 3న అంకురార్పణ 4న ధ్వజారోహణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైకుంఠం నుంచి శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలసిన తొలిరోజుల్లోనే బ్రహ్మదేవుడు లోకకల్యాణం కోసం జరిపించిన ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలు అని పేరు వచ్చాయి. ఏడుకొండలదేవుడికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 3వతేదీ గురువారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు మొదలవుతాయి. తొలి రోజురాత్రి తొలి వాహనంగా పెద్దశేష వాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 12వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు



తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లుచేశారు. గురువారం సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతుమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. వైఖానస ఆగమశాస్త్రంగా గరుడకేతన ప్రతిష్ట, కంకణ ధారణ, శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామి సమక్షంలో ఆలయ అర్చకులు, జీయ్యంగార్లు, వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారంరాత్రి తొలివాహనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరిస్తారు.స్వామిని నిత్యం కొలిచి సేవించే వారిలో శేషుడు ఒకడు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమందిరంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం.

# రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ అధికారిణి చందనాఖాన్ కన్నుమూత

## ఆమె భౌతికకాయానికి నివాళి అర్పించిన మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారిణి చందనాఖాన్(70 ఏళ్ళు) కన్నుమూశారు. ఆమె మరణం పట్ల ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సంతాపం తెలిపారు. ఆమె నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఆమె 1979 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, గతంలో తాను మంత్రిగా పనిచేసిన ప్పుడు ఆమె అధికారిగా పనిచేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. రాష్టంలో టూరిజం అభివృద్ధికి ఆమె ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.



# కొండా సురేఖకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా: మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో జరుగుతోన్న ట్రోలింగ్‌పై మాజీ మంత్రి,బిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. కొండా సురేఖకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నానని ట్వీట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా జరిగే ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు. వారి పట్ల అగౌరవంగా ప్రవర్తించడాన్ని ఏ ఒక్కరూ సహించరని తెలిపారు. ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ అయినా.. వ్యక్తిగతంగా తానైనా ఉపేక్షించబోనని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అందరు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# 3 నుంచి 7 దాకా క్షేత్రస్థాయి పరిశీలన

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై 238 ప్రాంతాల్లో కొనసాగనున్న ప్రక్రియ

## కుటుంబ ఫొటో ఆప్షన్ మాత్రమే

## సచివాలయంలో సమీక్ష జరిపిన సిఎం రేవంత్



సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాలలో క్షేత్ర స్థాయిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టనున్న ప్రక్రియను సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతి నియోజక వర్గం పరిధిలో ఒక పట్టణ,ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకోవాలని ఆదేశించారు. ఒకవేళ పూర్తిగా పట్టణ, నగర నియోజకవర్గమైతే రెండు వార్డులు, డివిజన్లు... పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వార్డులు,డివిజన్లలో జనాభా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిశీలన బృందాల సంఖ్యను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు,సేకరించే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 119 నియోజకవర్గాలలో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టనున్న గ్రామాలు,వార్డులు,డివిజన్ల ఎంపిక పూర్తియిందని అధికారులు సిఎంకు వివరించారు. పైలెట్ ప్రాజెక్టును ఎన్ని రోజుల పాటు చేపడతారని సిఎం ప్రశ్నించారు.

అక్టోబరు 3వ తేదీ నుంచి 7 తేదీ వరకు ఐదు రోజుల పాటు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా సమ్మతిస్తే కుటుంబం ఫోటో తీయాలని, అదో అప్షనల్‌గా ఉండాలని, కుటుంబం సమ్మతి లేకుంటే ఆ ఫోటో తీసుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు ఉన్న నోడల్ అధికారులు కలెక్టర్లకు మార్గనిర్దేశం చేయాలని,అప్పుడే పకడ్బందీగా కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వద్ద ఉన్న రేషన్‌కార్డు,ఫించన్-స్వయం సహాయక సంఘాలు, రైతు భరోసా, రుణమాఫీ, భీమా, ఆరోగ్యశ్రీ, కంటి వెలుగు తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాల గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో దానిని నిర్ధారించుకోవడంతో పాటు కొత్త సభ్యులను జత చేయడం, మృతి చెందిన వారిని తొలగించడం చేస్తామని అధికారులు వివరించారు. కుటుంబ సభ్యుల వివరాలు నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని హెచ్చరించారు. పైలెట్ ప్రాజెక్టుతో బయటకు వచ్చిన సానుకూలతలు,ఎదురైన ఇబ్బందులతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఆ నివేదికపై చర్చించి లోపాలను సవరించిన అనంతరం పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడదామని ముఖ్యమంత్రి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, అజిత్‌రెడ్డి,ముఖ్యకార్యదర్శులు సంగీత సత్యనారాయణ,మాణిక్‌రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హర్యానా ఎన్నికల బరిలో 538 మంది కోటీశ్వరులు



**చండీగఢ్, సెప్టెంబరు 30:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలప్రచారం జోరందుకుంది. అక్టోబరు 5వ తేదీ పోలింగ్ సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను సంతోషపెట్టడంలో తీరికలేకుండా ఉన్నారు. 90స్థానాలున్న హర్యానా అసెంబ్లీఎ న్నికల్లో మొత్తం 1031 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సుమారు సగానికిపైగా అభ్యర్థులు కోటీశ్వరులే. ఎన్నికలవేళ నామినేషన్ దాఖలుచేసినవారిలో 1028 మంది అభ్యర్థుల వివరాలనుప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) విడుదలచేసింది. బరిలో ఉన్న అభ్యర్థుల్లో 538 మంది అంటే 52శాతం కోటీశ్వరులు నిలిచారని తెలిపింది. ఈ జాబితాలో 184 మంది స్వతంత్రులు కూడా ఉన్నారు. బిజెపినుంచి 85మంది, కాంగ్రెస్ నుంచి 84, జెజెపినుంచి 46, ఐఎన్ఎల్డీనుంచి 34, ఆప్ 52, బిఎస్పీ 18 మందిచొప్పున పోటీలో ఉన్నట్లు తేలింది. హిస్సార్‌లోని నార్నౌండ్ సెగ్మెంట్‌లో బిజెపి అభనయర్థి కెప్టెన్ అభిమన్యు అందరికంటే సంపన్నుడుగా నిలిచారు. ఆయన ఆస్తులు మొత్తంరూ.491 కోట్లుగా ఉనానయి. సోహ్నా సీటునుంచి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి రోహ్తస్‌సింగ్ ఆస్తుల విలువ రూ.484 కోట్లుకాగా హిసార్‌నుంచి బరిలోనిలిచిన సావిత్రి జిందాల్ ఆస్తి విలువ రూ.270 కోట్లకుపైగానే ఉంది. అలాగే వివిధ పార్టీలనుంచి బరిలో ఉన్న అభ్యర్థుల్లో 133 మందిపై క్రిమినల్‌కేసులున్నాయి. మరో 95 మందిపై తీవ్రస్థాయి క్రిమినల్‌కేసులున్నాయి. విదార్హతలపరంగా అభ్యర్థుల్లో 209 మంది గ్రాడ్యుయేషన్ పూర్తిచేయగా, 152 మందిపిజి, 15 మంది డాక్టరేట్, 201 మంది పదో తరగతి పాస్ అయ్యారు. 15 మంది నిరక్షరాసునయలుసైతం పోటీలోఉ న్నారు. మొత్తం అభ్యర్థుల్లో 928 మంది పురుషులుండగా కేవలం 100 మంది మాత్రమే మహిళలు పోటీచేసారు. రూ.5 కోట్లు పైబడి ఆస్తులు కలిగిన అభ్యర్థులు 277 మంది ఉంటే రూ.2 కోట్లనుంచి ఐదు కోట్లమధ్య ఉన్నవారు 136 మందివరకూ ఉన్నారు. రూ.50 లక్షలనుంచి రూ.2 కోట్ల ఆస్తి ఉన్న అభ్యర్థులు 22శాతం మంది ఉంటే రూ.10 లక్షలనుంచి 50 లక్షలమధ్య ఆస్తి ఉన్నవారు 19శాతం, పదిలక్షలకంటే తక్కువ ఉన్నవారు 19 శాతం మంది ఉన్నట్లు ఎడిఆర్ విశ్లేషించింది. 2019 ఎన్నికల్లో 1138 మంది అభ్యర్థుల్లో 481 మంది అంటే 42శాతం మంది కోటీశ్వరులుంటే ఈసారి ఆసంఖ్య 52 శాతానికి పెరిగింది.

# రైతు రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం

## కాంగ్రెస్ మొండి వైఖరి వీడాలి

## రైతులకు అండగా ఉండేందుకే దీక్ష చేపట్టాం

## రుణమాఫీ అమలు సాధన దీక్షలో బిజెపి నేతలు



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తుతన్న మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రైతు ఋణ మాఫీ చేస్తానని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని రైతుఋణ మాఫీ చేసేదాకా వదిలిపెట్టేది లేదని బీజేపీ నేతలు హెచ్చరించారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బీజేపీ ప్రజాప్రతినిధుల 24 గంటల రైతు హామీల సాధన దీక్షకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కే.అరుణ, ఎం.పీ రఘునందన్‌రావు, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, సూర్యనారాయణగుప్తా, ఎంఎల్‌సీ ఏవిఎన్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు. దీక్షనుద్దేసించి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అధికారం నెత్తికి ఎక్కి ఎవరినీ లెక్కజేయని స్థాయికి ఎదిగిండని, కేసీఆర్‌కి ఆరు ఏళ్ల పడితే రేవంత్‌కు మూడు నెలలే పట్టిందని ఎద్దేవా చేశారు. హైడ్రా బూచి చూపి బిల్డర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి హైకమాండ్‌కు పంపటానికి, మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్లలో వచ్చే కమీషన్ కోసం రేవంత్‌రెడ్డి పేదల జీవితాలు చిన్నాభిన్నం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. హైడ్రాపై హైకోర్టు స్పందించటం శుభపరిణామమని, హైకోర్టు తప్పు పట్టింది అధికారులను కాదని, రేవంత్‌రెడ్డినేనని అన్నారు. మూసీ హైడ్రా బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీల మీద రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఎంత రుణమాఫీ అయ్యిందో పబ్లిక్ పోర్టల్లో పెట్టాలని, ఋణమాఫీ చేయకుంటే నీ భరతం పట్టుడు ఖాయమని హెచ్చరించారు. ప్రధాని మోదీ మాట ఇస్తే తప్పరని, ఎరువుల కోసం లైన్లు కట్టే దౌర్భాగ్య స్థితి లేకుండా, కాంగ్రెస్ మూసివేసిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 6,300 కోట్లతో ప్రారంభించి, తెలంగాణలో ఎరువుల కొరత లేకుండా చేసిన మహనీయుడు మోదీ అన్నారు. దమ్ముంటే రుణమాఫీ చెయ్యి, రైతు బంధు ఇవ్వు, ఆరు గ్యారంటీలు అమలు చేయి, లేదంటే పేదల కన్నీళ్లల్లో కాంగ్రెస్ కొట్టుకుపోతుందని హెచ్చరించారు. ఎంపీ అరవింద్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అబద్ధాల హామీలు ఇస్తే నమ్మి ప్రజలు ఓట్లు వేశారని, రుణ మాఫీ చేస్తానంటే రైతులు ఓట్లు వేశారని, కేసీఆర్‌ను ఓడించాలని ప్రజలు, విద్యార్థులు కాంగ్రెస్‌కు ఓటు వేశారని అన్నారు. రైతులకు రుణమాఫీ పేరుతో 20శాతం ఇచ్చి 80 శాతం పంగనామాలు పెట్టిండని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి జోకుగా మార్చేశాడని విమర్శించారు. నష్టపోయిన రైతులకు గ్రాస్ ఇన్సూరెన్స్ ఇప్పటివరకు ఊసేలేదని, ఇప్పటికైనా రైతుల గోసలను పట్టించుకుని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ టెక్నాలజీ రంగం అభివృద్ధి పథంలో పయనం

## ఎఎంసిహెచ్‌ఎఎం ఇండియా హైదరాబాద్ చాప్టర్ సిగ్నేచర్ ఈవెంట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:**తెలంగాణ టెక్నాలజీ రంగం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఆవిష్కరణలతో పాటు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల్లో తెలంగాణ ముందు వరుసలో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆమ్‌చామ్ (ఎఎంసిహెచ్‌ఎఎం) ఇండియా హైదరాబాద్ చాప్టర్ సిగ్నేచర్ ఈవెంట్‌లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ సర్కార్ తీసుకున్న వ్యూహాత్మక చర్యలు,వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం, ఆవిష్కరణలపై దృష్టి పెట్టడం వంటి అంశాలు పెట్టుబడులను ఆకర్షించాయని శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇది రాష్టంలో స్టార్టప్‌లను పెంచి, ప్రపంచ వ్యాప్తంగా టెక్ కంపెనీలకు తెలంగాణను ప్రాధాన్యగల గమ్యస్థానంగా నిలిపాయని తెలిపారు. 2024లో తెలంగాణ ఐటీ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా కొత్త సాంకేతికతలపై బలమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ,సైబర్ సెక్యూరిటీ పురోగతుల దృష్ట్యా ఈ అభివృద్ధి జరిగిందన్నారు. కృతిమ మేధస్సు(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్),ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఒటీ),బ్లాక్ చెయిన్ సాఫ్ట్‌వేర్లు రాష్ట్రంలో విస్తృతంగా ఉపయోగించబడ్డాయన్నారు. టి-హబ్ వంటి ఆవిష్కరణ కేంద్రంగా కృతిమ మేధస్సును బలపరచగా, ఐఒటి వ్యవసాయం, స్మార్ట్ సిటీస్,తయారీ రంగాలలో విస్తృతంగా విస్తరించిందన్నారు. బ్లాక్‌చెయిన్ కార్యక్రమాలు సరఫరా చెయిన్,ఆరోగ్యరంగం వంటి రంగాలకు మద్దతుగా పనిచేశాయన్నారు. స్టార్టప్ రంగం కూడా అభివృద్ధి చెందిందని, ఫిన్‌టెక్,ఆరోగ్యం,విద్య రంగాలలో కొత్త స్టార్టప్‌లు ఆవిష్కరణలు చేయడంతో పాటు,యాంజెల్ ఇన్వెస్టర్లు,వెంచర్ క్యాపిటల్ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపాయన్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ ఆధారిత స్టార్టప్‌లు రాష్ట్ర గ్లోబల్ అవకాశాలను దక్కించుకున్నాయన్నారు. సైబర్ సెక్యూరిటీ ప్రాధాన్యత కూడా పెరిగిందని, కొత్త స్టార్టప్‌లకు తలెత్తుతున్న సైబర్ ప్రమాదాలను ఎదుర్కొనే చర్యలు తీసుకోగా, ప్రభుత్వంతో కలిసి డేటా రక్షణను మెరుగుపర్చడానికి,సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంపొందించడానికి చర్యలు చేపట్టామన్నారు. అలాటే వ్యవసాయం,ఆరోగ్య రంగాలలో టెక్నాలజీ వినియోగం పెరిగిందన్నారు. ఇది ఉత్పాదకతను,ప్రజా ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో కీలకంగా నిలిచిందన్నారు.

# ఉగ్రవాదానికి తావులేదు

## నెతన్యాహుకు ఫోన్ చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సోమవారంప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఇటీవలిపరిణామాలతో నెలకొన్న ఉద్రిక్త వాతావరణంపై నెతన్యాహుతో చర్చించారు. ఇటీవలిపరిణామాలపై ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహుతోమాట్లాడాను. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదు. స్థానికంగా ఉద్రిక్తతలు తీవ్రతరం కాకుండాచ ర్యలు తీసుకోవడంతోపాటు బందలీందరినీ సురక్షితంగా విడుదలచేయడం చాలా ముఖ్యం. వీలైనంత త్వరగా శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి భారత్‌కట్టుబడి ఉందని మోడీ ట్వీట్‌చేసారు.

# ఉద్యోగాల భర్తీ ఇక నిరంతర ప్రక్రియ

>> కేవలం ఒకసారి డీఎస్సీ నిర్వహించి 7857 పోస్టులు భర్తీ చేస్తే, తమ ప్రజా ప్రభుత్వం 10 నెలల్లోనే 11,062 ఉపాధ్యాయ పోస్టులకి డీఎస్సీ నిర్వహించిందని సీఎం తెలిపారు. ప్రతి పోస్టుకి 1:3 నిష్పత్తిలో ధృవపత్రాల పరిశీలన చేపడతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకి ఈ నెల 9వ తేదిన ఎల్‌బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామని.. ఆయా అభ్యర్థుల కుటుంబాల్లో దసరా పండుగకు ముందే పండుగ వాతావరణం నెలకొనేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన తరువాత టెట్ నిర్వహించాలని నిరుద్యోగుల నుంచి విజ్ఞపిన వస్తే మరోసారి టెట్ నిర్వహించిగా డీఎస్సీ రాసేందుకు అదనంగా 1,09,168 మంది అభ్యర్థులు అర్హత సాధించారని ముఖ్యమంత్రి తెలిపారు. డీఎస్సీ రాత పరీక్షలను జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు 26 సెషన్‌లలో కంప్యూటర్ అధారిత పరీక్ష(సీబీటీ) నిర్వహించినట్టు తెలిపారు. డీఎస్సీ, టెట్ నిర్వహణలో సమర్థంగా వ్యవహరించారని, బాగా కష్టపడ్డారని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

పేద విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు వేర్వేరుగా ఉండటంతో పిల్లల్లో ఆత్మన్యూనతాభావం ఏర్పడేదన్నారు. దానిని తొలగించి వారి సమగ్ర వికాసానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. ఇప్పటికే కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకి ధీటుగా ఈ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆలోచన గత కేసీఆర్ ప్రభుత్వానికి లేదని, అందుకనే పదేళ్లల్లో కేవలం ఒక్క డీఎస్సీ మాత్రమే వేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే డీఎస్సీ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నామని.. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, బడ్జెట్ కేటాయింపులు తక్కువగా చేసేదని, తాము అధికారంలోకి వచ్చాక విద్యా శాఖకు నిధుల కేటాయింపు పెంచామని.. భవిష్యత్తులో నిధులు మరింతగా కేటాయిస్తామని సీఎం తెలిపారు.

గత ప్రభుత్వం కోళ్లషెడ్లు, అద్దెగృహాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేసిందని.. కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ప్రస్తుతం ఆయా వసతి గృహాల్లో ఎదురవుతున్న సమస్యలపై కొన్ని పార్టీలకి చెందిన మీడియాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, పదేళ్ల ప్రభుత్వంలో ఉన్నవాళ్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతోనే ఆ సమస్యలు వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఏళ్లతరబడి టీచర్లకి పదోన్నతులు, బదలీలు చేపట్టలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.

తాము అధికారంలోకి వచ్చాక ఎటువంటి వివాదాలకు తావులేకుండా బదలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టామన్నారు. విద్యపై పెట్టేది ఖర్చు కాదని.. పెట్టుబడి అని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

విద్యార్థుల సంఖ్యతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. నిరుద్యోగులకి అండగా నిలవడం, ఉద్యోగ నియామకాలే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గ్రూప్-1, 2, 3 పోస్టులను అంగడి సరుకుల్లా మార్చిన టీజీపీఎస్‌సీని ప్రక్షాళన చేశామన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు.

మొత్తంగా మొదటి ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలను భర్తీ చేసే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నామని సీఎం చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనరసింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, రాష్ట్రన ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నరసింహారెడ్డి, అదనపు డైరక్టర్ కె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి 1:3 సర్టిఫికెట్ వెరిఫికేషన్..

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని 11,062 ఉపాధ్యాయ పోస్టులకి డీఎస్‌సీ-2024 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29, 2024న జారీ చేశారు. డీఎస్‌సీ పరీక్షలను జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించారు.

డీఎస్‌సీ పరీక్షకి 2,79,838 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,46,584 (88.11శాతం) మంది రాతపరీక్షలకి హాజరయ్యారు. ప్రాథమిక కీ అనంతరం ఫైనల్ కీని సెప్టెంబర్ 30న విడుదల చేసి వెంటనే ఫలితాలను విడుదల చేశారు. దాంతోపాటు జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేశారు. జీఆర్ఎల్‌లో 1:3 ప్రకారం నేటి నుంచి ఈ నెల 5 వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. 1:3 అభ్యర్థుల లిస్టుకి ఎంపికైన వారికి ఎస్ఎంఎస్ ద్వారా మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు.

డీఈవోల ద్వారా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం 1:1 జాబితా రూపొందించబడుతుంది. అదే డీఎస్‌సీ-2024లో ఆ జిల్లాకి ఎంపికైన అభ్యర్థుల ఫైనల్ లిస్టు అవుతుంది. సంబంధిత జిల్లా కలెక్టర్ ఎంపికైన తుది జాబితా అభ్యర్థుల నుంచి వెబ్ ఆప్షన్లను తీసుకొన్న అనంతరం వారికి ప్రభుత్వం ఈ నెల 9న నియామకపత్రాలను హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ప్రజారోగ్య డివిజన్, కరీంనగర్
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన -1వ పిలుపు

1) నిట్ నం.2007/T4/NIT/EEPHKNR/JAGITIAL/TUFIDC/1వ పిలుపు/2024-25 తేది: 30.09.2024. 2. పనుల పేరు: వార్డు నం.36లో ఎ) టవర్ సర్కిల్ వైపు మోచి సంఘ భవనం నుండి BT రోడ్ వేయుట. ఫేజ్-III TUFIDC క్రింద, జగిత్యాల మునిసిపాలిటీలో వార్డ్ నం.38లో (బి) వందన మెడికల్ షాప్ వైపు చాముండేశ్వరి కిరాణం షాప్. 3) పనుల సంఖ్య: (1) పని. 4) మొత్తం అంచనా ధర: రూ.36,06,826-00. 5) బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది: 01.10.2024 ఉ.10.30గం. వరకు. 6) బిడ్స్ స్వీకరణకు చివరి తేది: 09.10.2024 సా.4.00గం. వరకు. 7) ప్రైస్ బిడ్ తెరచు తేది: 09.10.2024 సా.4.01గం. ఆపై. 8) టెండర్ ఆహ్వానిస్తున్న అధికారి పేరు & చిరునామా : ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PH డివిజన్, కరీంనగర్, తదుపరి వివరాలు www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (FAC), ప్రజారోగ్య డివిజన్, కరీంనగర్.

DIPR.NO. 4753-PP/CL/ADVT/1/2024-25 తేది: 30.09.2024



FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.10.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Augmont Goldtech Private Ltd., H. No. 5-6-382, Ground Floor, Beside Bombay Nursing Home, Yellammagutta X Road, Nizamabad, Pin - 503001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

NIZAMABAD ARVOG BRANCH : NIZA-70984, NIZA-49927.

For More Details, Contact : Samuel Raj karne, Mobile : 9000931546

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

# 80% రికవరీ సాధించిన 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్



అయింది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథా నాయికగా నటించిన ఈ చిత్రంలో బాలీవుడ్ వెర్సటైల్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. భారీ అంచనాలతో విడుదలైన దేవర చిత్రం బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్‌చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భారీఎత్తున విడుదలైన ఈచిత్రం తొలి రోజున రూ.172 కోట్ల వసూళ్లను సాధించింది. అదే స్పీడుని కొనసాగిస్తోంది. ఈ వారాంతం ముగిసే వరకు అంటే ముడు రోజుల్లోనే రూ.304 కోట్లు గ్రాస్‌కలెక్షన్స్‌ను సాధించడం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన కలెక్షన్స్ చూస్తుంటే 80శాతం రికవరీఅయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో దేవర మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో రూ.87.69 షేర్ కలెక్షన్స్ సాధించింది. అలాగే హిందీలోనూ చక్కటి వసూళ్లు వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో దేవర సినిమా కలెక్షన్స్ నెమ్మదిగా పెరుగుతూ వస్తున్నాయి. హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో ప్రారంభమైన ఈ సినిమా అదే జోరుని కొనసాగిస్తోంది. నాలుగో రోజు కూడా థియేటర్స్ అన్నీ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో కొన సాగుతుండడం విశేషం. దేవర సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో సినిమాను అద్భుతమని ప్రశంసిస్తూ రివ్యూస్ పోస్ట్ చేస్తున్నారు ఆడియన్స్. సముద్ర తీర నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో మేజర్ అంశాలతో పాటు భయం లేని వారియర్స్ చుట్టూ చెప్పిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, సైఫ్ అలీఖాన్‌లతో పాటు ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజయ్, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిరుద్ సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. దేవర సినిమా తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ రిలీజ్ అయ్యింది.

# ప్రేక్షకుల్ని ఆకట్టుకునే మూవీ 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈచిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు శివ శేషు. చిన్నప్పటి నుంచి సాహిత్య చదవడం, రచనలు చేయడం అలవాటు. స్క్రిప్ట్ బాగా రాస్తాను. దర్శకుడు కావాలన్నది నా కోరిక. కొంతకాలం బిజినెస్ చేశాను. కానీ తిరిగి నేను ఇష్టపడే చిత్ర పరిశ్రమకే వచ్చాను అన్నారు. లాక్ డౌన్ టైమ్‌లో కలి పేరుతో స్క్రిప్ట్ రెడీ చేశాను. ప్రిన్స్‌కు చెబితే చాలా బాగుంది చేద్దామని అన్నారు. రుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై గౌతమ్ వర్మ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలా మా కలి మూవీ మొదలైంది. అయితే ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జగపతి బాబుని ఓ క్యారెక్టర్‌కు అనుకున్నాం. అయితే మూవీ ప్రొడక్షన్‌కు జగపతి బాబు కాస్టింగ్ సెట్ కాలేదు. దాంతో నరేష్ అగస్త్యకు ఈ కాన్సెప్ట్ చెప్పాను ఆయనకు బాగా నచ్చి మూవీలో నటించారు. కలి కథ సిద్ధమయ్యాక యేడాదిన్నర ప్రీ ప్రొడక్షన్, కాస్టింగ్‌కు టైమ్ పట్టింది. ఈ



సినిమా ఒక లొకేషన్‌లో జరుగుతుంది. ఫిలింసిటీలో సెట్ వేశాం. మా సినిమా పనిచేసిన కాస్ట్ అండ్ క్రూ టీమ్ అంతా యంగ్ బ్యాచ్. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు అనే అంశాన్ని మా మూవీలో చెబుతున్నాం. ఓ సర్వే ప్రకారం ప్రపంచం లో 70శాతం మంది ఏదో ఒక సందర్భంలో ఆత్మహత్య ఆలోచన చేస్తున్నారు. కలి చిత్రంలో ప్రిన్స్ చేసిన శివరామ్ క్యారెక్టర్ చాలా మంచి వ్యక్తం. అతని మంచితనం వల్ల ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటాడు. మెత్తగా ఉండే వాడిని సొసైటీ ఆడుకుంటుంది. అలా అతి మంచితనంతో ఉన్న శివరామ్ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ క్యారెక్టర్ నరేష్ అగస్త్య చేశాడు. అతను వచ్చాక శివరామ్ లైఫ్‌లో జరిగిన ఘటన ఈనేపథ్యంలో చిత్ర విశేషాలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం.

# సాయి దుర్గ తేజ్ రూ.5లక్షల విరాళం

మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. చిన్నారి గుండెలకు తన వంతు భరోసా కల్పించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సాయి దుర్గ తేజ్. చిన్నారుల్లో హృదయ సంబంధ సమస్యలకు చికిత్స అందించేందుకు ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నాన్ని సాయి దుర్గ తేజ్ అభినందించారు. ఈ సంస్థకు తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మనమంతా కలిసి పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టిద్దామంటూ పిలుపునిచ్చారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. ఆయన మంచి మనసును రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు, ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశంసించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సాయి దుర్గతేజ్, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందిపడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. అలాగే విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి 2 లక్ష రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయలు విరాళం అందచేశారు. తనకు వీలైనంత సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడుతూ రియల్ హీరో అనిపించుకున్నారు సాయి దుర్గ తేజ్.



# 'తండేల్' వెయ్యి మంది ఆర్టిస్టులతో సాంగ్ షూట్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. నిజమైన సంఘటనలే అయినప్పటికీ, ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో జరిగిన ఎమోషన్స్, ఇన్సిడెన్స్ చాలా గ్రిప్పింగ్‌గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరు గాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీని స్ఫూర్తితో, టీమ్ సినిమా కోసం అద్భుతమైన, మునుపెన్నడూ చూడని శివరాత్రి పాటను చిత్రీకరించింది. మ్యాసీవ్ సెట్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌లో అద్భుతమైన శివరాత్రిని గ్రాండ్‌గా స్కేల్‌లో షూట్ చేశారు. దేవి శ్రీ ప్రసద్ ఒక టైమ్‌లెస్ క్లాసిక్ సాంగ్‌ని కంపోజ్ చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్‌లో నాగ చైతన్య,సాయి పల్లవి, వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి అద్భుతంగా అలరించారు. ఈ



శివరాత్రి పాట ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌లతో నాగ చైతన్య కెరీర్‌లో స్పెషల్ సాంగ్స్‌లో ఒకటిగా ఉండబోతోంది. ఈ అద్భుతమైన శివరాత్రి పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి రెండు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ డ్యాన్సర్లతో పాటు డ్యాన్స్ చేస్తూ సంప్రదాయ దుస్తులలో కనిపించారు. పోస్టర్లు హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేశాయి. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. షామ్‌దత్ సినిమాటోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తున్నారు. తండేల్ మూవీ పాన్ ఇండియాలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.





# 'మా' సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్..

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా ఫ్రీ మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను నిర్వహించారు. మా ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి ఈ హెల్త్ క్యాంప్‌ను జివికె హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ ఫ్రీ హెల్త్ చెకప్‌లో 'మా' సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మీడియాతో విష్ణు మంచు మాట్లాడుతూ, డా.శాస్త్రికి, జివికె హెల్త్ హబ్‌కు థాంక్స్. మా సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి హెల్త్ క్యాంప్ ప్రారంభమైంది. వేల ఖర్చుతో కూడుకున్న ఈ హెల్త్ చెకప్‌ను ఫ్రీగా అందిస్తున్నందుకు థాంక్స్. ఇది ఇకపై ఇలా కొనసాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మాదాల రవి మాట్లాడుతూ జివికె హెల్త్ హబ్‌తో కలిసి మాస్టర్ చెకప్‌ను గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం. మా అధ్యక్షుడు విష్ణు మంచు మాసభ్యుల ఆరోగ్యానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇది మాఆధ్వర్యంలో నాలుగో హెల్త్ క్యాంప్. మా సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం కోసం హెల్త్ కార్డులను జారీ చేశాం. వాటిని అందరూ వినియోగించుకోవాలి.





దేశంలో అత్యవసర సేవల విషయంలో జివికె సంస్థ చేస్తున్న కృషి అందరికీ తెలిసిందే. మా సభ్యుల కోసం ఇలా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం చేసిన జివికెకి థాంక్స్ అని అన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ, మా ఆధ్వర్యంలో ఇది నాలుగో ఫ్రీ హెల్త్ క్యాంప్. జివికె హెల్త్ హబ్ ద్వారా ఇది చాలా సక్సెస్ ఫుల్‌గా జరిగింది. అందరికీ థాంక్స్ అని అన్నారు. డా.శాస్త్రి మాట్లాడుతూ, వరల్డ్ హార్ట్ డే. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నిరోధించాలి. డైట్, హెల్త్ పట్ల అందరూ అవగాహనతో ఉండాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఆర్టిస్టులకి ఎక్కువగా స్ట్రెస్ ఉంటుంది. అందుకే వీరి కోసం స్పెషల్‌గా మాస్టర్ చెకప్ చేస్తున్నాం. తగినంత నిద్ర, స్పిరిట్యువల్ హెల్త్ కూడా చూసుకోవాలని అన్నారు.

# 'శ్వాగ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ కింగ్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి రాజ రాజ చోర' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యూనిక్ ఎంటర్‌టైనర్ శ్వాగ్‌తో అలరించడానికి రెడీ అయ్యారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరో 4 రోజుల్లో సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 1551 నుంచి మగవాడి ప్రయాణం అంటూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. స్వాగనిక రాజవంశంలో ప్రతి రాజు మగ వారసుడిని కలిగి ఉండాలని కోరుకుంటాడు. అయితే 1970ల నుంచి ఈ వంశానికి చెందిన యయాతి సాదాసీదా జీవితాన్ని గడుపుతాడు. అతనికి కుమార్తెలు మాత్రమే ఉంటారు. మరొక యుగానికి చెందిన భవభూతి, సింగ తన వారసుడిని తెలుసుకుంటాడు. రాజవంశం నిధిని అప్పగించడం అతని బాధ్యత. అయితే వింజమర రాణి దీన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విభిన్న టైమ్‌లైన్‌లలో సెట్ చేయబడిన కథ, జెండర్ గేమ్స్‌ని ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. దర్శకుడు హసిత్ గోలి ఈ ట్రైలర్ ద్వారా ప్లాట్‌ను క్లారిటీ, ఇన్‌సైట్‌తో అందించారు. శ్రీ విష్ణు 4 డిఫరెంట్ గెటప్‌లలో అద్భుతమైన నటన కనబరిచారు. భిన్నమైన బాడీ లాంగ్వేజ్, డిక్షన్, గెటప్‌లతో అరించారు. భవభూతి పాత్ర ఎక్స్ ట్రార్డినరీగా ఉంది. రీతూ వర్మకు ఇంపార్టెంట్ క్యారెక్టర్లో న అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. మీరా జాస్మిన్ తన రీఎంట్రీలో చేస్తున్న చిత్రంలో చాలా కీలక పాత్రను పోషించింది. దక్ష నగర్కర్, శరణ్య ప్రదీప్, సునీల్ తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, ఫన్ అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా ఉన్నాయి. వేదరామన్, శంకరన్ బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ, వివేక్ సాగర్ ఎక్స్‌లెంట్ స్కోర్‌తో ట్రైలర్‌ని మరింతగా ఎలివేట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నంతగా ఉన్నాయి. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగా, నందు మాస్టర్ స్టంట్ డైరెక్టర్. అక్టోబర్ 4న విడుదల కాన్ను ఈ సినిమా, ఎంటర్‌టైన్‌మెంట్ అల్టిమేట్ డోస్ ట్రైలర్‌తో అంచనాలని మరింతగా పెంచింది. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, రక్ష నాగర్కర్, శరణ్య ప్రదీప్,సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ.



# 'రహస్యం ఇదం జగత్' టీజర్!

కొత్తదనంతో కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇక వాళ్లతో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైతాలాజికల్ థ్రిల్లర్స్ అంటే, అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. నవంబరు 8న చిత్రం విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం టీజర్‌ను అమెరికాలోని డల్లాస్‌లో విడుదల చేశారు మేకర్స్ తొలి సారిగా ఓ తెలుగు చిత్రం అమెరికాలో టీజర్ విడుదల చేయడం ఇదే తొలిసారి. డల్లాస్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో జరిగింది. అక్కడ ఉన్న క్యాంపస్ మూవీ థియేటర్‌లో టీజర్ ఆవిష్కరణ జరిగింది. ఈ వేడుకలో యూనివర్శిటీ స్టూడెంట్స్‌తో పాటు అమెరికాలోని సినీ ప్రేమికులు, తానా నాటా అసోసియేషన్ ప్రతినిధులతో పాటు ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యులు కూడా హాజరయ్యారు. ఇప్పటి వరకు యుఎస్‌లో ఇలాంటి ఫంక్షన్ జరగడం ఇదే తొలిసారి కావడంతో భారీ ఎత్తున ఆడియన్స్ హాజరయ్యారు.త



# 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్ లాంచ్

మాస్ మహరాజ్ రవితేజతమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈచిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజె ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. హైదరాబాద్‌లో మిస్టర్‌ఇడియట్ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ విప్లవ్ నైషధం మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ కంటెంట్ ఉన్న మంచి కమర్షియల్ మూవీ. ఈ చిత్రంతో మాధవ్, సిమ్రాన్ పరిచయం అవుతున్నా, వాళ్ల నటన ఎక్కడా కొత్తవాళ్లు చేసినట్లు అనిపించదు. ఈ చిత్రానికి వర్క్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కి, ప్రొడ్యూసర్ రవిచంద్‌కి థాంక్స్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. నిర్మాత రవిచంద్ నా మిత్రుడు. గతంలో హ్యాష్ ట్యాగ్ బ్రో అనే సినిమా చేశాడు. అది ఒటిటిలో రిలీజైంది. మరో సినిమా చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతోనే సినిమా నిర్మించాలని ప్లాన్ చేశాడు. పెళ్లి సందడి సినిమా వంటి చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేసిన గౌరి దగ్గర ఉన్న స్క్రిప్ట్ నచ్చి మిస్టర్‌ఇడియట్ ప్రారంభించాడు. ఈ సినిమాలో మాధవ్, సిమ్రాన్ పోటా పోటీగా మూవీచివరి దాకా నటించారు. వాళ్లు ఎక్కడా కొత్త యాక్టర్స్ అనిపించదు. మంచి టెక్నీషియన్స్ ఈ సినిమాకు వర్క్ చేశారు. సినిమా డెఫనెట్‌గా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాకు వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. గౌరీ వండర్ ఫుల్ డైరెక్టర్. మాధవ్, సిమ్రాన్ ఈ చిత్రంతో తెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా వారితో పాటు మా టీమ్ అందరికీ బిగ్ హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ గౌరి రోణంకి మాట్లాడుతూ మిస్టర్ ఇడియట్ సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్‌కి సినిమా ప్రారంభంలోనే చెప్పాను. మీ మ్యూజిక్‌తో సినిమా హిట్టైపోవాలని, ఆయన మా కథను అర్థం చేసుకుని మంచి మ్యూజిక్ ఇచ్చారు అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ఫస్ట్ టైమ్ మీడియా ముందు మాట్లాడుతున్నా. మిస్టర్ ఇడియట్ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ శర్మకి థాంక్స్. అలాగే నిర్మాత బెక్కెం. వేణుగోపాల్‌కి థాంక్స్. మా సినిమాను మీ ముందుకు తీసుకురావడంలో కొద్దిగా లేట్ అయ్యింది. మేము శాటిస్ఫై అయ్యే వరకు సినిమాను రిలీజ్ చేయొద్దని భావించాం అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ ట్రైలర్ రిలీజ్‌లో బాగా మాట్లాడేందుకు ప్రిపేర్ అయ్యా. కానీ మీ అందరి ఎనర్జీ చూశాక మాటలన్నీ మర్చిపోయా. ట్రైలర్ రిలీజ్‌కు వచ్చినదాని కంటే వెయ్యింతల ప్రేక్షకులు థియేటర్స్‌కు వచ్చి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, రవితేజ ఇండస్ట్రీలో ఎంతో మందిని ఎంకరేజ్ చేశారు. నన్ను కూడా ఆయన ఎంకరేజ్ చేశారు. ఈ ఫంక్షన్‌కు పిలిచినప్పుడు మాధవ్‌ను సపోర్ట్ చేయడం నా బాధ్యతగా భావించి వచ్చాను. నేను కాదు ఇండస్ట్రీలో చాలా మంది మాధవ్‌ను సపోర్ట్ చేస్తారు. సిసిఎల్‌కు వెళ్లినప్పుడు రఘు ఒక సాంగ్ చూపించారు. అది మిస్టర్ ఇడియట్‌లో మాధవ్ చేసిన సాంగ్. చాలా బాగుంది ఎవరు హీరో అని అడిగితే మా అబ్బాయి అని చెప్పారు అన్నారు.



# క్షేత్రస్థాయి అవసరాలు తీర్చాలనే..



బుడమేరు ఆకస్మిక వరదలు బెజవాడ వాసుల ఇళ్లన్నీ ముంచేశాయి. దాంతో కనీవినీ ఎరుగని కష్టాలు వారి కళ్లకు కట్టాయి. కన్నీళ్లు పెట్టేలా చేశాయి. ఈ పరిస్థితి సాటి తెలుగువారందరినీ కదిలించింది. అదుకునేందుకు ఎందరో ముందుకు వచ్చారు. వారిలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్‌కు చెందిన తేజస్విని పొడపాటి ఒకరు. అమర్ దర్శిత్, రాజు.. తదితరులతో కలిసి వరద బాధితుల ఇక్కట్లు తీర్చాలనుకున్నారు. దాతలు ఇవ్వాలనుకున్న నిత్యావసరాలు, దుస్తులు, ఆమారం..వంటివి బాధితులకు చేరేలా చేస్తున్నారు. ఏ ప్రాంతవాసులకు ఏమేమి అందాయి? ఇంకా వారికి అవసరమైనవి ఏమిటి? వంటి వివరాలతో ఓ అప్లికేషన్ తయారు చేశారు. దాన్ని చూసిన సిఎం దీనికి మరిన్ని వివరాలు చేర్చి ప్రభుత్వానికి సాయపడమని కోరడంతో ఆ దిశగానూ అడుగులు వేశారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిసోన్న సదుపాయాలు. సౌకర్యాలు క్షేత్రస్థాయిలో ఏ మేరకు అందాయి? బాధితులు ఏం కష్టాలు పడుతున్నారు? ఇప్పటికీ వారిని వేధిస్తోన్న సమస్యలేంటి? వంటి వివరాలు తెలుసుకుని ప్రభుత్వానికి చేరవేసున్నారు. వీరి ఆలోచనలకు పిబి అంతా కలిసి వరద ప్రభావం ఎక్కువగా ఉన్న 32 వార్డుల్లో తిరుగుతూ రియల్‌టైమ్ డేటాను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ రియల్‌టైమ్ డేటాను సేకరించి యాప్‌లోనమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ అర్హులకు డేటాను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ అర్హులకు అందించేలా చేయగలుగుతున్నారు. కష్టమొచ్చినప్పుడు స్పందించడంలోనే మానవత్వం పరిమళిస్తుంది. ఇదే ప్రజల మధ్య సత్సంబంధాలకూ, మంచరి పౌర సమాజ నిర్మాణానికీ పునాది వేస్తుంది. ఆ నమ్మకమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది అంటారు తేజస్విని. ◻

# ప్రజల కోసం లక్ష్యాన్ని ఛేదించారు..

వారి ఆలోచనలు ఎప్పుడూ ప్రజల సంక్షేమం చుట్టూ తిరుగుతాయి. ఆలోచనలతో సరిపెట్టుకోకుండా వాటిని ఆచరణలో పెట్టడానికి ఏళ్లపాటు అలుపెరగకుండా శ్రమించారు. ఫలితమే ఐపిఎస్‌లయ్యారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో ఈ మహిళా ఐపిఎస్‌ల స్ఫూర్తిదాయక ప్రయాణం వారి మాటల్లోనే..

## సామాన్యుల కష్టాల్ని పరిష్కరించాలని!...

**వి.మనీషారెడ్డి..** మా సొంతూరు నంద్యాల జిల్లా మహానంది.



టెన్త్ వరకు నంద్యాలలో చదువుకున్నా. నాన్న వంగల సర్వేశ్వరరెడ్డి రైతు.అమ్మ మల్లేశ్వరి గృహిణి. వ్యవసాయ, గ్రామీణ నేపథ్యం కావడంతో పల్లెల్లోని నిరక్షరాస్యత, బాల్య వివాహాలు.. మొదలైన సమస్యల్ని నేరుగా చూసేదాన్ని. 'అరె, నేనేమీ చేయలేకపోతున్నానే' అనిపించేది. ఆ టైమ్‌లోనే 'ఆఫీసర్ అయితే సమాజానికి ఏదైనా చేయొచ్చ'ని నాన్న చెబుతుండేవారు. అలా నాకు సివిల్స్ లక్ష్యం ఏర్పడింది. మొదట్నుంచీ హ్యుమానిటీస్ ఇష్టం. అందుకే ఆర్ట్స్ గ్రూప్ ఎంచుకున్నా. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లోని నారాయణ ఐఎఎస్ అకాడమీలో చదివాను 2020లో డిగ్రీ పూర్తయింది. ఆ సంవత్సరమే సివిల్స్ రాసినా..రాలేదు. రెండో ప్రయత్నంలో 2021లో ఐపిఎస్‌కి ఎంపికయ్యా. నిజానికి శిక్షణ చాలా కఠినంగా ఉంటుంది. కాకపోతే ఓ పద్ధతిలో, క్రమంగా స్థాయిని పెంచుకుంటూ వెళ్లడంవల్ల ఇబ్బంది అనిపించలేదు. చిన్న వయసులోనే రావడం వల్ల శిక్షణకు రాకముందు.. ఇది పూర్తిచేయగలనా, తోటివారితో పోటీ పడగలనా' లాంటి సందేహాలెన్నో. కానీ కొద్ది రోజులకే వాటిని మర్చిపోయా. విద్యార్థిగా సరైన వ్యాయామం ఉండదు. అకాడమీలో 16 కి.మీ. పరుగు, 450 కి.మీ. రూట్ మార్చింగ్ చాలా కష్టమైనవి. మొదటిసారి అవి పూర్తిచేశాక చెప్పలేనంత ఆనందం వేసింది. భారతీయ చట్టాలపైన అవగాహన కలిగింది. సైంటిఫిక్ విధానంలో దర్యాప్తు చేయడం తెలుసుకున్నా. సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి వెళ్లే అదృష్టం వచ్చింది. కచ్చితంగా కష్టపడి పనిచేస్తా. ఆర్ట్స్ గ్రూప్ తీసుకుంటే భవిష్యత్తు గురించి అనుమానాలు వ్యక్తంచేశారు. నన్ను నేను నమ్మాను. అమ్మానాన్న నాపై నమ్మకం పెట్టారు. నా శాయశక్తులా కృషిచేశా. సివిల్స్ సన్నద్ధతలో ఎన్నో సందేహాలు. మెంటార్ సాయంతో వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్నా.

## స్కూల్ రోజుల్లోనే లక్ష్యం పెట్టుకున్నా!

**- సోనాలీ మిశ్రా...** మాది ఉత్తర్‌ప్రదేశ్. నేను ఎంపికైంది కూడా సొంత రాష్ట్ర క్యాడర్‌కే. బిటెక్ చేశాక సివిల్స్‌కు సిద్ధమయ్యాను. 2019లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌కు ఎంపికయ్యా. కానీ నా లక్ష్యం ఐపిఎస్. ఆరో ప్రయత్నంలో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. మా కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ. ప్రజలకి సాయం చేసినప్పుడు కలిగే సంతృప్తి ఎలా ఉంటుందో వాళ్లని చూస్తే తెలిసేది. స్కూల్లో ఉన్నప్పుడు ఐపిఎస్ ఆఫీసర్ ఒకరు వచ్చారు. ప్రజలకు సేవ చేయడంలో ఐఎఎస్, ఐపిఎస్‌గా మంచి అవకాశం ఉంటుందని చెప్పారు. సివిల్స్ రాయడానికి ఆవిడ మాటలే పేరణ ప్రజలకు సత్వర న్యాయం అందించాలంటే చట్టాలు బాగా తెలిసుండాలి. అందుకే ఈ సబ్జెక్టుని మరింత లోతుగా చదివాను. దాంతో ప్రతిష్ఠాత్మక 'ద మణిపూర్ కప్



ఫర్ లా' దక్కింది. నాది మొదట్నుంచీ సవాళ్లను స్వీకరించే మనస్తత్వం.కానీ నేనీ శిక్షణను పూర్తిచేయగలనా లేదా అని ఇంట్లోవాళ్లు కొద్దిగా భయపడ్డారు. సానుకూల దృక్పథంతో కష్టించి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఈ శిక్షణతో అనుభవమైంది. అకాడమీలో మమ్మల్ని ప్లటూన్లుగా విభజిస్తారు. ప్రతి ప్లటూన్లో 25 మంది వరకూ ఉంటారు. వాళ్లలో మహిళలూ, ఉత్తర-దక్షిణ రాష్ట్రాల వారూ.. ఇలా భిన్నత్వం ఉండేలా చేస్తారు. మేమంతా ప్రతి టాస్క్‌ని కలిసి పూర్తిచేయాలి. ఆ అనుభవం ఎన్నో విషయాలు నేర్పింది. శిక్షణలో భాగంగా త్వరలో జిల్లాలకు వెళ్తున్నాం. ఇక్కడ నేర్చుకున్న అంశాల్ని ప్రాక్టికల్‌గా ఉపయోగించేందుకు ప్రయత్నిస్తా. సెన్సిటైజ్ పోలీసింగ్ విధానాన్ని తెస్తా. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రయత్నిస్తా.

## అమ్మ కోసం... - సుస్మితా రామనాథన్....



మాది తమిళనాడులోని కడలూరు జిల్లా. నాన్న రైతు. అమ్మ విద్యా శాఖలో ఉద్యోగి. మేం సివిల్స్ రాయాలనేది అమ్మ కోరిక. నిజానికి ఇది ఆమె లక్ష్యం కానీ నెరవేరలేదు. దాంతో మమ్మల్ని ఐఎఎస్, ఐపిఎస్‌లుగా చూడాలనుకుంది. బిఇ పూర్తి చేసి సివిల్స్ ప్రిపరేషన్ మొదలుపెట్టా. చెల్లి 2020లో రెండో ప్రయత్నంలో ఐఎఎస్‌గా ఎంపికైంది. తనకంటే ఒక ఏడాది ముందు ప్రిపరేషన్ మొదలు పెట్టా. చెల్లి విజయాన్ని ఒత్తిడిగా కాకుండా స్ఫూర్తిగా తీసుకుని చదివా. నా ఆరో ప్రయత్నంలో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. 'ఆఫీసర్‌గా ఇంతకంటే పెద్ద సవాళ్ల ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోసారి చదవడం పెద్ద ఇబ్బంది కాదు అనుకుంటూ ప్రయత్నించేదాన్ని. స్కూల్ రోజులనుంచే పత్రికలు చదవడం, టివిలో వార్తలు చూడటం అలవాటైంది. మా లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తుచేసుకుంటూ ముందుకు వెళ్లేవాళ్లం. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి ఎంపికయ్యా. అకాడమీకి 2023 నవంబరులో వచ్చాం. ఈ శిక్షణని పూర్తిచేయగలరా అని ఆరోజు అడిగితే కచ్చితంగా అవునని చెప్పలేకపోయేదాన్ని. కానీ ఇక్కడ శిక్షణ మమ్మల్ని పూర్తిగా మార్చేసింది. 15 కిలోల బరువుతో 40కి.మీ. నడవడమంటే మాటలా? ఎన్ఐఎ, ఇంటెలిజెన్స్ బ్యూరో, వెపన్ ట్రైనింగ్, డిఫెన్స్, గ్రేహౌండ్స్.. ఇలా అనేక విభాగాల గురించి లోతుగా తెలియజేసి సాధారణ వ్యక్తి నుంచి సమర్థనీయ అధికారిగా మమ్మల్ని తీర్చిదిద్దింది అకాడమీ. ఒక మహిళగా పెద్ద లక్ష్యాల్ని పెట్టుకోవడం, వాటి కోసం ప్రయత్నించడం అంత సులభం కాదు. ఈ విషయంలో తల్లిదండ్రులు, కుటుంబం, టీచర్లు.. వీరందరి మద్దతు కావాలి. నా విషయంలో అది దొరికింది. ◻

# మొదటి మూడు నెలల్లోనే..

**ప్రస్తుత కాలంలో చాలామందికి 'అమ్మ' అనే పిలుపు అంత తేలిగ్గా ఏమీ దక్కడం లేదు.** గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్, ప్రీఎక్లాంప్సియా(గుర్రపువాతం) లాంటి సమస్యలు తల్లీబిడ్డల ప్రాణాలకే ముప్పు తెస్తున్నాయి. చికిత్స కంటే నివారణే మేలు అన్నట్లుగా, వీటి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే గర్భిణులకు శ్రీరామరక్ష అంటున్నారు పరిశోధకులు. అందుకే, మొదటి మూడు నెలల్లో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కీలకమనీ, అప్పుడే హైపర్‌టెన్సివ్ డిజార్డర్లు వచ్చే ముప్పు తగ్గుతుందనీ అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందు కోసం, వాళ్లు మొదటిసారి గర్భం దాల్చిన 5వేల మంది మహిళలపై పరిశోధన చేశారు. ఆహారం, శారీరక శ్రమ, నిద్ర, దయాబెటిస్, బిపి, ఎత్తుకు తగ్గ బరువు.. లాంటి కీలక మైన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. అందుకే, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకోవడా నికంటే ముందు, గర్భం ధరించగానే మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలంటున్నారు. పోషకా హారం తీసుకుంటూ, బరువును అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ దశల్లోనే జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో తల్లికీ, బిడ్డకీ ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. ◻



# శ్రమించే పని తేలిగ్గా

శ్రమించే పని.. తేలిగ్గా చేసుకోగలిగే పని..రెండింట్లో ఏది ఎంచుకుంటారు? కచ్చితంగా ఈజీగా చేసుకోగలిగిందే కదా! అయితే, మన వంటింటి పని కూడా అలా అవ్వాలంటే ఈ వస్తువు మీ ఇంట్లో ఉండాల్సిందే.





**రెండు వైపులా..** సాధారణంగా మనం రోటీ, బ్రెడ్, పాన్‌కేక్స్.. లాంటివి కాల్చేందుకు గరిటె ఉపయోగిస్తాం. కానీ, దాంతో రోటీ తిరగేసేటప్పుడు అంత సౌకర్యంగా అనిపించదు. అందుకే ఈ 'డబుల్‌సైడెడ్ స్పాచులా'నుతీసుకురండి. ఇది ఒక కాడకు రెండు గరిటెలు అమర్చినట్లుగా ఉంటుంది. దీంతో చికెన్, చేప.. లాంటివి కూడా చక్కగా ఫ్రై చేయొచ్చు. దీని అంచులు కూడా మృదువుగా ఉండడంతో పట్టుకోవడానికి తేలికగా ఉండడంతోపాటు పాత్రలకు ఎలాంటి నష్టాన్నీ కలిగించవు. కుకింగ్, ఫ్లిప్పర్, స్క్రేపర్.. ఇలా త్రీ ఇన్ వన్ పరికరంలానూ

# క్యాబేజీ.. నొప్పి తగ్గించేనా ?

**'కాళ్లు వాచాయా? మోకాళ్ల నొప్పా.. అయితే క్యాబేజీ చుట్టేయండి..'** సోషల్ మీడియాలో ఈ వీడియో తెగ వైరలవుతోంది. ఈ జపనీస్ చిట్కాతో మేం నొప్పి తగ్గించుకున్నామని కొందరంటే.. క్యాబేజీకి కాస్త మయనైజ్, ఉప్పు కారం కూడా చల్లండని జోక్ చేస్తున్నవారు మరికొందరు. మరి నిపుణులేమంటున్నారు? గంటలకొద్దీ నిల్చున్నప్పుడు పాదాలు వాయడం,కాల్షియం తగ్గాక కీళ్ల వద్ద నొప్పులు సహజమే కదూ! చిన్న చిట్కాతో వాటి నుంచి ఉపశమనం పొందొచ్చు అంటేఎవరైనా ప్రయత్నించకుండా ఉంటారా? అందుకే ఈ 'క్యాబేజీ' చిట్కా వైరల్ అవుతోంది. దీనిలో క్యాబేజీ పొరను సమస్య ఉన్నచోట ఉంచి, వస్త్రం లేదా బ్యాండేజీతో పడిపోకుండా కడతారు. ఈ ఆకుల్లో విటమిన్లు ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఆకుల్ని మృదువుగా చపాతీ కర్రతో రుద్ది, కడితే ఇవన్నీ చర్మం ద్వారా శరీరంలోకి ఇంకి వాపు, నొప్పి తగ్గుతాయట. నిపుణులూ దీన్ని అంగీకరిస్తున్నారు. అయితే కట్టే ముందు వాటిని శుభ్రపరచడం మాత్రం తప్పని సరట. దీన్ని రోజులో నాలుగైదు సార్లు ప్రయత్నించొచ్చు అనీ చెబుతున్నారు. ఎప్సమ్ సాల్ట్‌ను వేడినీటిలో వేసి వాటిలో పాదాలను ఉంచినా, సమస్య ఉన్నచోట యూకలిప్టస్, పెప్పర్‌మింట్, లావెండర్ వంటి నూనెలతో మర్దన చేసినా నొప్పి, ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతాయి. చల్లని లేదా వేడి నీటితో కాపడం పెట్టినా ఉపశమనం కలుగుతుంది అంటున్నారు నిపుణులు. అయితే చిట్కాలపైనే ఆధారపడక నిపుణులనీ కలవమంటున్నారు. పెద్ద సమస్య అయితే వెంటనే చికిత్స ప్రారంభించడంతోపాటు పాటించాల్సిన ఆహార నియమాలూ వ్యాయామాలనూ సూచిస్తారు అని సలహానిస్తున్నారు. అదండీ సంగతీ.. మరి మీరేం చేయాలనుకుంటున్నారు? ◻



# పిండి కలిపే సంచి

పూరీల, చపాతీల కోసం పిండి కలుపుతుంటే చుట్టూ పిండి పడుతుంది. చేతులకు అంటుకుని.. ఒకపట్టాన వదలదు. ఇలాంటి ఇబ్బందులను తొలగించే సాధనం అట్టా మేకర్ బ్యాగ్. ఈ సంచిలో పిండి, తగినన్ని నీళ్లు ఉంచి జిప్ పెట్టేసి రోల్ చేస్తే చపాతీ పిండి తయారై పోతుంది. గట్టు మీద పిండి పడదు, చేతులకు అంటదు. పని కూడా సులువవుతుంది. బ్యాగ్ నాణ్యమైన మెటీరియల్‌తో తయారైనందున చిరుగుతుందనే భయం ఉండదు. ◻



# పార్టీకి రంగుల హంగామా ..

**పుట్టినరోజులు, ఫ్రెండ్స్‌తో గెట్‌టూగెదర్..సందర్భం ఏదైనా ఆ పార్టీలో మనం అందరిలోనూ మెరిసిపోవాలని అనుకోవడం సహజమే.కానీ, అయితే, ఫ్యాషన్ నిపుణులు చెప్పే ఈ సూత్రాలు మీ కోసమే..**



**నలుపు-తెలుపుల సొగసు:** సందర్భం ఏదైనా, ఎన్ని సార్లు ధరించినా కొత్తదనం కనిపించేలా చేయడంలో బ్లాక్ అండవైట్ రంగులకు మించినవేం ఉంటాయి. అందుకే పార్టీవేర్‌గా.. మీవార్డ్‌రోబ్‌లో వీటిని తప్పక ఉంచుకోవాలి. కాలేజీ అమ్మాయిలకు లిటిల్ బ్లాక్ డ్రెస్, వైట్ జంప్‌సూట్‌లు బాగుంటాయి. వీటిమీదకు స్టేట్‌మెంట్ జ్యూయెలరీ అదిరిపోతుంది. మరీ ఆధునికంగా వేసుకోలేం అనుకుంటే బ్లాక్ అనార్కలీనో, లాంగ్ గౌన్‌నో ఎంచుకుంటే సరి. ఈ సందర్భాలకు నలుపు రంగు చీరకు నప్పుతుంది.



**సీక్విన్-గ్లిట్టర్ హంగులు :** ఏ తరహా రంగు దుస్తులు ఎంచుకున్నా, వాటిమీదకు చమక్కుమనే ఎంబ్రాయిడరీ, సీక్విన్ల డిజైన్ ఉంటే చాలు. ఎంతమందిలో ఉన్నా ప్రత్యేకంగా కనిపించొచ్చు.

**యాక్సెసరీలు:** మీ అవుట్‌ఫిట్‌ని గోల్డ్, సిల్వర్ మెటాలిక్ వెయిస్ట్ బెల్ట్, స్లింగ్ బ్యాగ్, క్లచ్‌లు మరింత అందంగా కనిపించేలా చేస్తాయి. ఇక, చెప్పుల విషయానికి వస్తే.. నలుపు, తెలుపు మాత్రమే కాదు, గ్లిట్టర్, మెటాలిక్ ఫినిషింగ్ ఉన్న ఎరుపు, గోల్డ్, న్యూడ్ కలర్ స్నీకర్స్, స్టిలెటోస్, వెడ్ రకాలు బాగుంటాయి. హైప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌ఫ్లాప్స్, బాలేరియన్స్ కూడా మంచి ఎంపికే.






# సద్గురువును ఆశ్రయిస్తేనే..

**సన్యాసి అయినా, గృహస్థు అయినా** సద్గురువు మార్గదర్శకత్వంలోనే ఆధ్యాత్మిక పురోగతిని సాధించగలరు. అర్హత లేని గురువును ఆశ్రయిస్తే.. ఆశ్రయం పొందిన ఆరు, ఇచ్చనారూ కూడా భ్రష్టులవుతారు. దీనికి గురుదేవులు రామకృష్ణ పరమహంస చక్కని దృష్టాంతం చెప్పారు. వారు ఓ రోజు తాము పూజారిగా ఉన్న కోల్‌కతా దక్షిణేశ్వరంలో పంచవటి దిశగా వెళ్తుండగా.. సమీపంలోని సరుగుడు తోపు నుంచి ఓ కప్ప దీనారావం వినిపించింది. ఆయన కుటీరంలో చాలా సేపు ధ్యానం చేసుకొని తిరిగి వస్తున్నప్పుడు కూడా కప్ప అలాగే అరుస్తోంది. అది ఎందుకలా దీనంగా శబ్దం చేస్తోందని పరమహంస అటుగా వెళ్లారు. చిన్న పాము కప్పును నోట చిక్కించుకుంది. పాము సన్నగా ఉండటంతో కప్పను మింగలేకపోతోంది. అలాగని వదలడంలేదు. అందుకే కప్ప అరుస్తోంది. సద్గురువు కాని వ్యక్తి చేతిలో పడిన శిష్యుల పరిస్థితి. బతకలేక, మోక్షం పొందలేక అన్నట్లు ఇలాగే ఉంటుందంటూ చెప్పారు పరమహంస, సద్గురువు లభిస్తే.. శిష్యుడి సంశయాలన్నీ తీరి, బంధాలన్నీ తొలగి ప్రశాంతత పొందుతాడు. అదే శిష్యుడు అర్హత లేని గురువును ఆశ్రయిస్తే.. శిష్యుడికి ఉన్న కష్టాలకు తోడు మరిన్ని కష్టాలు వచ్చిపడతాయి. సంశయాలు తీరకపోగా, కొత్త సందేహాలు జత చేరతాయి. అవస్థ తప్పదు. సద్గురువులు బోధ గురువులు, అర్హత లేని గురువులు బాధ గురువులు అంటూ వివరించారు పరమహంస. ◻



ఆధ్యాత్మికం

# పండగ ప్రత్యేకం గేవర్ !



కలమ్, గేవర్



వినడానికి మనుషుల పేర్లలా ఉన్నా.. నిజానికి ఇవి స్వీట్ల పేర్లు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. కొన్ని దశాబ్దాల కిందట రాజస్థాన్ నుంచి వలస ఒక అతను చిక్కని పాలను మరిగించి కలమ్ తయారుచేసేవాడు. దీనికి ఎంత గిరాకీ ఉన్నా నాణ్యత విషయంలో అతను ఎప్పుడూ రాజీపడలేదు. తొంభై ఏళ్లు వచ్చినా స్వయంగా తయారుచేసేవాడు. ఆయన కొడుకు ఇప్పుడు ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇక గేవర్ విషయానికి వస్తే.. పండగ వచ్చిందంటే చాలు ఈ ప్రాంతంలో అందరికీ ఇదే గుర్తుకొస్తుంది. మైదా, పాలు, నెయ్యి, వనస్పతి, మిఠాయి రంగును ఉపయోగించి చిక్కని పాకంలా తయారుచేస్తారు. కాగేనూనెలో దీన్ని కొద్దికొద్దిగా పోయడంతో రంధ్రాలతో తెట్టులా తయారవుతుంది. దీని మీద చక్కెర పాకం పోసి తినడానికి సిద్ధం చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే వాళ్లు కొన్న తర్వాత దీని మీద పాకం వేసుకుని తింటారు. భైంసా వాసులు ఇతర ప్రాంతాల్లోని తమ బంధువులు, స్నేహితుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఈ స్వీటును తప్పకుండా తీసుకెళతారు. ◻



## మహిళల టి20 ప్రపంచకప్ వార్మప్‌లో
# భారత్ ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 ప్రపంచకప్ తొలి వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు 20పరుగుల తేడాతో వెస్టిండీస్ మహిళల జట్టుపై గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 141 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 40 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లుతో అర్ధశతకంతో ఆకట్టుకోగా,యస్తిక భాటియా 24 పరుగులు, ఒకఫోర్, ఒకసిక్సర్‌తో ఫర్వాలేదనిపించింది. ఇక వెస్టిండీస్ బౌలర్లలో హేలీ మాథ్యూస్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. ఇక ఈ నెల 3 నుండి మహిళల ప్రపంచ కప్ ప్రధాన టోర్నీ ప్రారంభం కానుంది.

## దక్షిణాఫ్రికాపై ఐర్లాండ్ సంచలన విజయం

**ఢిల్లీ:** క్రికెట్ పసికూన ఐర్లాండ్ చేతుల్లోనూ దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా అబుదాబీ వేదికగా జరిగిన రెండో టీ20లో దక్షిణాఫ్రికా ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఐర్లాండ్ రెండు మ్యాచ్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. టీ20ల్లో ఐర్లాండ్‌కు దక్షిణాఫ్రికాపై ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో గెలుపొందింది. అడైర్ బ్రదర్స్ బ్యాట్‌తో, బంతితో చెలరేగి ఐర్లాండ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ రాస్ అడైర్ మెరుపు శతకంతో 58 బంతుల్లో 100 పరుగులు, 5 ఫోర్లు, 9 సిక్సర్లు కొట్టి విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పురుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ 31 బంతుల్లో 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో రాణించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్ 2 వికెట్లు, ఎంగిడి, విలియమ్సన, క్రుగెర్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్ మార్క్ అడైర్ (4-0-31-4), గ్రహం హ్యూమ్ (4-0-23-3) ధాటికి నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 185 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఇటీవల కాలంలో ఘోర ప్రదర్శనలు చేస్తుంది.

## జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్..
## స్వర్ణాలతో మెరిసిన భారత్ షూటర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జూనియర్‌వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు, ముఖ్యంగా అమ్మాయిలు అదరగొట్టారు. ఈవరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణాలతో మెరిశారు. లిమా వేదికగా జరుగుతున్న జూ.వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్స్‌లో స్వర్ణపతకాలను గెలుచుకున్నారు. మహిళలవిభాగంలో కనిష్క, లక్షిత, అంజలి 1,708 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసరం చేసుకున్నారు. అజర్‌బైజాన్, ఉక్రెయిన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. అలాగే మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో కనిష్క కాంస్యం సాధించింది. ఇక పురుషుల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్ చేరిన ఉమేశ్, ప్రధ్యుమ్న 6,8 స్థానాల్లో నిలిచారు. కాగా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో ఉమేశ్, ప్రధ్యుమ్న సింగ్, ముఖేశ్‌తో కూడిన భారత్ త్రయం 1,726 పాయింట్లు సాధించి స్వర్ణాన్ని ముద్దాడింది. ఇటలీకి రజతం దక్కగా, రొమానియా షూటర్లుకు కాంస్యం లభించింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో..
# అత్యధిక సిక్సర్లు బాదిన హీరోలు

### టాప్ 3లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ అంటేనే క్రికెట్ అభిమానులకు అదో పెద్ద పండగా. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి ఎడిఇషన్ 1998లో బంగ్లాదేశ్‌లో జరిగింది. అప్పటినుండి ఛాంపియన్స్ ట్రోఫీ 8 ఎడిషన్లు జరిగాయి. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 రాబోయే 9వ ఎడిషన్‌కు ఈ సారి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఛాంపియన్స్ టోర్నీలో వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విధ్వంసం సృష్టించి బౌలర్లను బెంబేలెత్తించారు.
పలువురు బ్యాటర్లు సిక్సుల మీద సిక్కులు కొట్టి రాణించి ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టి చిత్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్లు టాప్-3లో టీమిండియాకు చెందిన ఒక స్టార్ ప్లేయర్‌కు కూడా చోటు దక్కింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్స్ టాప్-3లో అగ్ర స్థానంలో టీమిండియాకు చెందిన స్టార్ ప్లేయర్, భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో ఈ మాజీ కెప్టెన్ 17 సిక్సర్లు కొట్టాడు. గంగూలీ తొలిసారిగా 1998లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడగా, మళ్లీ చివరి సారిగా 2004లో పాల్గొన్నాడు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 13 మ్యాచ్‌లు ఆడాడు. 73.88 సగటుతో 655 పరుగులు చేశాడు. ఈ సమయంలో సౌరవ్ మూడు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశాడు. టోర్నమెంట్‌లో అతడి అత్యధిక స్కోరు 141 పరుగులు. ఛాంపయన్స ట్రోఫీలో శిఖర్ ధావన్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్ గంగూలీ కావడం విశేషం. ఇక యూనివర్స్ బాస్ అంటే క్రిస్ గేల్ నిలబడి సిక్సర్లు కొట్టడంలో నిపుణుడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతని మ్యాజిక్ కనిపించింది. 2002 నుండి 2013 మధ్య గేల్ ఈ టోర్నమెంట్‌లో 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 52.73 సగటుతో 791 పరుగులు చేశాడు. ఇందులో 15 సిక్సర్లు ఉన్నాయి. ఈ సీనియర్ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో 3 సెంచరీలు, ఒకక అర్ధ సెంచరీని సాధించాడు. అతని అత్యధిక స్కోరు 133 పరుగులు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన వారిలో గేల్ టాప్-3లో 2వ స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో 3వ స్థానంలో ఇయోన్ మోర్గాన్ ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ ప్రపంచ విజేత ఇయాన్ మోర్గాన్ 2009 నుండి 2017 మధ్య కాలంలో జరిగిన ఛాంపియన్స్‌ట్రోఫీలో 13 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 43.90 సగటుతో 439 పరుగులు చేశాడు. అందులో అతని బ్యాటన నుండి 14 సిక్సర్లు వచ్చాయి. ఈ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మన్ టోర్నీలో 4 అర్ధ సెంచరీలు ఆడాడు.




# 147 యేళ్ల ప్రపంచ టెస్ట్‌లో.. టీమిండియా అరుదైన వరల్డ్ రికార్డ్

### ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు
### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 233 పరుగులు

**ఢిల్లీ:** కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌టాపార్డర్ బ్యాటర్లు చరిత్ర సృష్టించారు.ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు చేసి పలు రికార్డులు నెలకొల్పారు. ఈ రెండో టెస్టులో బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు రోజుల విరామం తర్వాత సోమవారం ప్రారంభమైన నాలుగో రోజు ఆటలో భారత్ బౌలర్లు చెలరేగారు. 107/3 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన బంగ్లాదేశ్ అదనంగా 126 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. భారత్ బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 3 వికెట్లు పడగొట్టగా, సిరాజ్ 2 వికెట్లు, అశ్విన్ 2 వికెట్లు, ఆకాష్ దీప్ 2 వికెట్లు సాధించారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, గిల్ అద్భుతం చేశారు. 147 ఏళ్ల ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అరుదైన రికార్డును క్రియేట్‌చేశారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే భారత్ ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీరిద్దరి దూకుడు ధాటికి భారత్ స్కోర్ కేవలం 3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది. తద్వారా వరల్డ్ రికార్డును టీమిండియా తమ ఖాతాలో వేసుకుంది. టెస్టు క్రికెట్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ చేసిన జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేరిట ఉండేది. ఈ ఏడాది జూలైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు చేసి ఈ రికార్డు సాధించింది. తాజా మ్యాచ్‌తో ఇంగ్లండ్ ఆల్‌టైమ్ రికార్డును రోహిత్ సేన బ్రేక్ చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 2 వికెట్లు నష్టానికి 138 పరుగులు చేసింది. అయితే జట్టు స్కోరు 50 పరుగులు దాటిన తర్వాత ఓపెనర్ రోహిత్23పరుగులతో ఔటయ్యాడు. అయినప్పటికీ జైస్వాల్ జోరు తగ్గించ లేదు వన్ డౌన్‌లో దిగిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే జైస్వాల్, గిల్ జోడీ 10.1 ఓవర్లలోనే జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. టెస్టుల్లో వేగవంతమైన 100 పరుగులు కూడా ఇదే కావడం విశేషం. క్రీజులో శుభ్‌మన్ గిల్ 37 పరుగులు, రిషబ్ పంత్ 4 పరుగులతో ఉన్నారు. అదేవిధంగా యశస్వీ జైస్వాల్ 51 బంతుల్లో 72 పరుగులు, 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో అద్భుతమైన హాఫ్ సెంచరీ చేసి చెలరేగగా, రోహిత్ శర్మ 23 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో మెరుపు ఓపెనింగ్‌ను మిడిలార్డర్ బ్యాటర్లు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. వేగవంతమైన 50, 100, 150 తర్వాత టెస్టుల్లో ఫాస్టెస్ట్ 200 మార్క్ అందుకున్న ఘనత కూడా టీమిండియా తన పేరిట లిచంచుకుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 24.5 ఓవర్లలో 200 మార్క్‌ను అందుకుంది. దీంతో టెస్టుల్లో అతి తక్కువ ఓవర్లలో ఈ మైలు రాయి అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ రికార్డును బ్రేక్ చేసింది.

## 66% పెరిగిన క్రెడ్ ఆదాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ యాప్ క్రెడ్ ఆదాయం భారీగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,473 కోట్ల ఆదాయం నమోదు చేసింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 66శాతం వృద్ధి నమోదైంది. మానటైజ్డ్ సభ్యులు పెరగడం, యూజర్‌ను చేర్చుకునే ఖర్చు తగ్గడం ఇందుకు కారణం. అంతేకాదు నిర్వహణ నష్టాలు కూడా రూ.1024 కోట్లతో పోలిస్తే రూ.609 కోట్లకు తగ్గినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాదితో పోలిస్తే మానటైజ్డ్ మెంబర్ల సంఖ్య 58 శాతం మేర పెరిగిందని సంస్థ వ్యవస్థాపకుఉ కునాల్ షా పేర్కొన్నారు. యూజర్‌ను చేర్చుకునే ఖర్చు సైతం 40శాతం మేర తగ్గిందని తెలిపారు. తమ ప్లాట్‌ఫామ్ వినియోగించే చేసే పేమెంట్ల విలువ కూడా 55శాతం మేర పెరిగిందని, ఒక్క యేడాది రూ.6.87 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని చెప్పారు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులో పాటు యుపిఐ చెల్లింపులు, క్రెడ్ పే ద్వారా చేసే ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయం



వల్ల మొత్తం చెల్లింపుల సంఖ్య 254 శాతం పెరిగిందని కునాల్ చెప్పారు. వెహికల్ మేనేజ్ మెంట్ ఫీచర్‌తో గతేడాది తీసుకొచ్చిన క్రెడ్ గ్యారేజ్‌ను 6.5 మిలియన్ వాహనదారులు వినియోగిస్తున్నారని తెలిపారు. క్రెడ్ నుంచి త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు కూడా రాబోతున్నాయని పేర్కొన్నారు.

# మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం, విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 26వేల మార్కును కోల్పోయి 25,800 స్థాయికి చేరింది. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరైంది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.474.4 లక్షల కోట్లకు




చేరింది. చివరికి సెన్సెక్స్ 1272 పాయింట్ల నష్టంతో 84,299.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 368 పాయింట్లు నష్టపోయి 25,810.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 10 పైసలు పడిపోయి రూ.83.80కి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.64 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగింది. వృద్ధికి ఊతం ఇచ్చేలా చైనా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొన్నిచర్యలు విదేశీ ఇన్వెస్టర్లు అటుగా దృష్టిసారించినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఇది మన మార్కెట్లకు నెగిటివ్‌గా మారింది. పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా ఇన్వెస్టర్లను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండడం ఇందుకు కారణం. ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రకటన తర్వాత దూసుకెళ్లిన మార్కెట్లకు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు.




## 'చిన్న మొత్తాలపై' వడ్డీరేట్లు యథాతథం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్రం మరోసారి యథాతథంగా ఉంచింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి పాత వడ్డీరేట్లే కొనసాగనున్నాయి. పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీరేట్లను సవరించక పోవడం వరుసగా ఇది మూడోసారి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీరేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రకారం, సుకన్య సమృద్ధియోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ పథకానికి 7.1శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

## ఎల్ అండ్ టి చేతికి కీలక ఆర్డర్

**ముంబై, సెప్టెంబర్ 30:** లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టి) సోమవారం దేశంలోని దక్షిణ ప్రాంతంలో ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను అభివృద్ధి, అమలు చేయడానికి ఆర్డర్ పొందినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఆర్డర్ ఎల్‌అండ్‌టికి పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ వర్టికల్‌కు సంబంధించిన అనుబంధ సంస్థ డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌లో ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణాలలో ప్రాంతీయ/రాష్ట్ర లోడ్ డిస్పాచ్ కేంద్రాల కోసం వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్ మెరుగుపడుతుంది. డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ అనేది పవర్ సిస్టం నిపుణుల ప్రత్యేక సెటప్. ఇది భారత్, మధ్యప్రాచ్యం, యుఎస్‌లో ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడానికి అధునాతన గ్రిడ్ సేవలు, పవర్ కన్సల్టింగ్ సర్వీసెస్, సిస్టం ఇంటిగ్రేషన్ పరిష్కారాలను అందిస్తోంది.

## యుఎస్‌కు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** భారత్ నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. గత మూడు త్రైమాసికాలలో విలువపరంగా నాన్ ఇండస్ట్రియల్ డైమండ్ల ఎగుమతులను ఇవి అధిగమించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో డైమండ్ల ఎగుమతులు 1.44 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 1.42 బిలియన్ డాలర్లకు చేరుకోగా, అప్పుడు డైమండ్ల ఎగుమతులు 1.3 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. ఆ తర్వాత త్రైమాసికంలో ఎగుమతులు పెరిగి 2.02 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో స్మార్ట్‌ఫోన్లు నాలుగో స్థానాన్ని ఆక్రమించాయి. మొబైల్ డివైజ్‌ల కోసం భారత్ తీసుకొచ్చిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం విజయాన్ని స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సూచిస్తున్నాయని నిపుణులు అంటున్నారు. పిఎల్ఐ ప్రవేశపెట్టడానికి ముందు వీటి



ఎగుమతుల విలువ 1.6 బిలియన్ డాలర్ల వద్ద ఉండేది. ఇక భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లదే అధిక వాటా. 2023 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 5 బిలియన్ డాలర్ల విలువైన ఆపిల్ ఐఫోన్లు ఎగుమతయ్యాయి. మన దేశం నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 11.1 బిలియన్ డాలర్లకు చేరడంలో ఇవి గణనీయ పాత్ర పోషించాయి. ఇక 2024 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్ ఎగుమతుల విలువ 10 బిలియన్ డాలర్లకు చేరుకోగా, భారత్ నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 66శాతానికి చేరాయి.

# వాణిజ్యం

## 2.17 కోట్ల సిమ్‌కార్డుల రద్దు దిశగా కేంద్రం!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్రం మరిన్ని చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నకిలీ పత్రాలు సమర్పించి పొందిన, సైబర్ క్రైమ్‌లలో ప్రమేయం ఉన్న సిమ్ కార్డుల రద్దు దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈచర్యలో అమల్లోకి వస్తే 2.17కోట్ల సిమ్‌కార్డులు రద్దు కానున్నాయి. అలాగే 2.26 లక్షల మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఈ కనెక్షన్ల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని టెలికం శాఖ సమర్పించినట్లు తెలిసింది. ఆ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఆర్‌బిఐ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ), ఐటి శాఖ,



సిబిఐకు చెందిన అధికారులు, ఇతర భద్రతా ఏజెన్సీలకు చెందిన నిపుణులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సిమ్ కార్డులు జారీ చేసేప్పుడు నో యువర్ కస్టమర్‌ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి కొన్ని నెలల క్రితం మీడియాలో కథనాలు వెలువడిన విషయం విదితమే. దాదాపు 5వేల మంది భారతీయులు ఆ దేశంలో చిక్కుకుపోయారని, వారి ఇష్టానికి వ్యతిరేకంగా, వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారని వాటి సారాంశం. డేటా ఎంట్రీ పోస్టులకు భారీ వేతనాల ఆశజూపి, సైబర్ మోసాలు చేయించేవారు. టెలీకాలర్లుగా ఫోన్లుచేసి క్రిప్టోకరెన్సీలో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలొస్తాయంటూ మోసగించడమే వీరి పని. ఈ విషయం వెలుగులోకి రావడంతో కేంద్రం మంత్రిత్వశాఖలతో కలిపి ఒక కమిటీని వేసింది.బ్యాంకింగ్, ఇమిగ్రేషన్, టెలికం సెక్టార్లలో ఉన్న లోపాలను ఆ కమిటీ గుర్తించింది. ఈ నేపథ్యంలో భారతీయ నంబర్ల మాదిరిగా కనిపించే ఇంటర్నేషనల్ కాల్స్‌ను బ్లాక్ చేయాలని కొన్నినెలల క్రితం టెలికం ఆపరేటర్లకు టెలికం శాఖ ఆదేశాలు జారీ చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.